Published from Eluru PRGI NO:APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



లోపలి పేజీలో


అధికారులు గడ్డి మందు దుర్వినియోగం కాకుండా చర్యలు చేపట్టాలి

ఏలూరు ELURU | సంపుటి:01 | సంచిక:238 | శుక్రవారం | సెప్టెంబరు 12, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vol.No.01 | Issue No.238 | Friday | 12,September 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# సమర్ధ నీటి నిర్వహణతోనే నీటి భద్రత



❖ఈ ఏడాది వర్షాలు తగ్గినా నీటి సమస్య రానివ్వలేదు ❖2 ఏళ్లలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి కావాలి ❖ప్రాధాన్యం తో శ్రీశైలం డ్యామ్ రక్షణ పనులు ❖భూగర్భ జలాల నమోదుకు 3 నెలల్లో కొత్త సెన్సార్లు ❖జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ నీటి ఎద్దడి అనేది తలెత్తకూడదని... అన్ని కాలాల్లోనూ జల వనరులు సమృద్ధిగా లభించేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఒక ఏడాది వర్షాలు సరిగ్గా లేకపోయినా, ఎగువ రాష్ట్రాల నుంచి వరద జలాలు రాకున్నా ఎలాంటి ఇబ్బంది రాకుండా నీటి నిర్వహణ చేపట్టాలని స్పష్టం చేశారు. గతేడాది ఇదే సమయంతో పోల్చుకుంటే ఈ ఏడాది వర్షపాతం తక్కువుగా నమోదైందని, అయినప్పటికీ ఎక్కడా నీటి సమ్యస్య ఉత్పన్నం కానివ్వలేదని సీఎం అన్నారు. ఇది కేవలం సమర్ధ నీటి నిర్వహణతోనే సాధ్యమైందని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుత జలాశయాల నిల్వలు, నీటి నిర్వహణ, ప్రాజెక్టుల పురోగతి, భూగర్భజలాలు...తదితర అంశాలపై గురువారం ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**ప్రస్తుతం 1,031 టీఎంసీల నీటి నిల్వలు :**

రాష్ట్రంలో మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్టుల్లో మొత్తం 1,313 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు వీలుండగా ఇప్పటి వరకు 1,031 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలోని భారీ, మధ్య, చిన్న తరహా ప్రాజెక్టుల్లో 79 శాతం నీరు నిల్వ ఉందని అన్నారు. సెప్టెంబర్ మొదటివారానికే ఈ స్థాయికి నిండాయని వివరించారు. ఇందులో శ్రీశైలం సహా మేజర్ ప్రాజెక్టుల్లో 89 శాతం మేర, మీడియం జలాశయాలు 57 శాతం, మైనర్ ప్రాజెక్టుల్లో 39 శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయని వెల్లడించారు.

మిగతా 2లో



# లోకేష్ చొరవ.. సురక్షితంగా నేపాల్ తెలుగు వారు

❖ఖాట్మాండూ విమానాశ్రయం నుంచి రాష్ట్రానికి బయలుదేరిన 144 మంది ❖బీహార్ సరిహద్దు ద్వారా భారత్ లోకి ప్రవేశించిన 22 మంది ❖సిమికోట్ నుంచి ప్రత్యేక విమానం ద్వారా భారత సరిహద్దులోని నేపాల్ గంజ్ కు చేరుకున్న 12 మంది ❖నేపాల్ లో చిక్కుకున్న ప్రతి తెలుగువారిని రక్షించేవరకు కొనసాగనున్న హెల్ప్ లైన్ సెంటర్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

నేపాల్ దేశంలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న రాష్ట్రానికి చెందిన వారిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు విద్య,ఐటీ,ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ చూపిన ప్రత్యేక చొరవ ఫలించింది. గత రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్

మిగతా 2లో

## నేడు ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారం... ఢిల్లీ వెళ్లిన సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రేపు నూతన ఉప రాష్ట్రపతి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన హస్తినకు బయలుదేరారు. గురువారం సాయంత్రం 6:30 గంటల కు గన్నవరం విమానాశ్రయం నుంచి ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి పయనమయ్యారు. శుక్రవారం ఢిల్లీలో భారత నూతన ఉప రాష్ట్రప తిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్ష నేత హోదాలో ముఖ్య మంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. కేంద్ర ప్రభుత్వ వర్గాల నుంచి అందిన ఆహ్వా నం మేరకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసిన అనం త రం ఆయన తిరిగి అమరావతికి బయలుదేరతారని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్... కీలక నేత సహా 10 మంది మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్:ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గరియాబంద్ జిల్లాలో గురువారం భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య జరిగిన భీకర ఎన్‌కౌంటర్‌లో ఒక కీలక నేతతో సహా పది మంది మావోయిస్టులు మరణించారు. మృతుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్ అలియాస్ మోడెం బాలకృష్ణ ఉన్నట్లు గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రాఖేచా ధృవీకరించారు. మృతుల్లో ఒడిశా రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రమోద్ కూడా ఉన్నాడు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా సిబ్బంది గరియాబంద్ జిల్లా అటవీ ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తుండగా మావోయి స్టులు తారసపడ్డారు. ఈ క్రమంలో ఇరువ ర్గాల మధ్య ఎదురుకాల్పులు జరిగా యి. స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్), సీఆర్పీ ఎఫ్ ఆధ్వర్యం లోని కోబ్రా (కమాండో బెటాలియన్ ఫర్ రెజల్యూట్ యాక్షన్) కమాండోలు, ఇతర రాష్ట్ర పోలీస్ విభాగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి.నక్సల్స్ ఏరివేత ఆపరేషన్ సందర్భంగా మావోయిస్టులు భద్రతా బలగాలపై కాల్పులు జరపడంతో ఎదురుకాల్పులు జరిగాయని రాయ్‌పూర్ రేంజ్ ఐజీపీ అమ్రేష్ మిశ్రా తెలిపారు. క్షేత్రస్థా యి నుంచి అందిన సమాచారం ప్రకారం కనీసం ఎనిమిది మంది నక్సలైట్లు హతమయ్యారని ఆయన మొదట వెల్లడించారు.ఆపరేషన్ కొనసాగే కొద్దీ మృతుల సంఖ్య పదికి చేరిందని ఎస్పీ నిఖిల్ రాఖేచా స్పష్టం చేశారు.

# డయేరియా కేసులపై అప్రమత్తంగా ఉన్నాం



❖బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం ❖డయేరియా వల్ల ప్రాణ నష్టం జరగలేదు ❖ప్రజలు వదంతులు నమ్మవద్దు ❖ముందుజాగ్రత్తగా ట్యాంకర్ల ద్వారా ఆర్ఆర్‌పేటలో తాగునీటి సరఫరా ❖ ఆర్ఆర్ పేటలో ఇంటింటి మెడికల్ సర్వే నిర్వహించాం ❖ప్రత్యేక వైద్య శిబిరం ద్వారా, ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నాం ❖ మంత్రి పొంగూరు నారాయణ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

విజయవాడలోని న్యూ రాజరాజేశ్వరిపేటలో డయేరియా కేసులపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని, డయేరియా కారణంగా ప్రాణ నష్టం జరగలేదని, వదంతులు నమ్మవద్దని రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.గురువారం మంత్రివర్యులు పొంగూరు నారాయణ న్యూ రాజరాజేశ్వరిపేటలో పర్యటించి, డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ)లో మంత్రి నారాయణ..



మిగతా 2లో

# ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లే కీలకం



❖నా ఆలోచనలు, అంచనాలు అందుకోండి... బెస్ట్ పెర్ఫామెన్స్ ఇవ్వండి ❖సిఎం అంటే కామన్ మ్యాన్ అని చెపుతున్నా... మీరూ అదే పాటించండి ❖అన్నింటికీ రూల్స్ కాదు... మానవీయ కోణంలో పనిచేయండి ❖ఫేక్ ప్రచారాలు పెనుసవాల్... రియల్ టైంలో మీరు స్పందించాలి ❖జిల్లాల కొత్త కలెక్టర్లతో సిఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లే కీలకం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎం మాట్లాడారు. సమర్థవంతమైన పాలన అందించే విషయంలో వారికి దిశా నిర్ధేశం చేశారు. 360 డిగ్రీల్లో పనితీరు పరిశీలించి మీకు కలెక్టర్లుగా అవకాశం ఇచ్చాను...నా ఆలోచనలు, అంచనాలు అందుకోండి...బెస్ట్ పెర్ఫామెన్స్ ఇవ్వండి అని సిఎం సూచించారు. సిఎం అంటే కామన్ మ్యాన్ అని నేను చెపుతున్నా... మీరూ అదే పాటించండి... ప్రజలకు అందుబాటులో ఉండండి...

మిగతా 2లో



జిల్లాలో ఇంతవరకు 78 వేల 145 మెట్రిక్ టన్నుల ఎరువులు పంపిణీ:కలెక్టర్ కె. వెట్రిసెల్వి

లోపలి పేజీలో

# రాహుల్ గాంధీ గీత దాటుతున్నారు!

## -ఖర్గేకు లేఖ రాసిన సీఆర్పీఎఫ్

న్యూఢిల్లీ:కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తన విదేశీ పర్యటనల సందర్భంగా భద్రతా నిబంధనలను తరచూ ఉల్లంఘిస్తున్నారని, ఇది ఆయన భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) తీవ్ర ఆందో ళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు గురు వారం ఒక లేఖ రాసింది. రాహుల్ గాంధీ భద్రత విషయంలో అనుసరించాల్సిన పద్ధతులపై ఇందులో స్పష్టమైన సూచనలు చేసింది.రాహుల్ గాంధీకి జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను సీఆర్పీఎఫ్ కల్పిస్తోంది. అత్యంత కట్టుదిట్టమైన ఈ భద్రతా వలయంలో ఉన్నప్పటికీ, ఆయన తన విదేశీ ప్రయాణాల వివరాలను భద్రతా సంస్థలకు ముందుగా తెలియజేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికార వర్గాలు ఆరోపించాయి. ఇటీవల ఆయన ఇటలీ, వియత్నాం, దుబాయ్, ఖతార్, యూకే, మలేషియా వంటి దేశాల్లో వ్యక్తిగత, రాజకీయ పర్యటనలు చేశారు. ఈ పర్యటనలకు వెళ్లే ముందు ఆయన భద్రతా సిబ్బందికి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. సీఆర్పీఎఫ్‌తో పాటు, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్) కూడా ఈ విషయంపై రాహుల్ గాంధీకి నేరుగా ఒక లేఖ రాసి, దీనిని 'తీవ్రమైన అంశం'గా పరిగణించాలని సూచించింది.'యెల్లో బుక్' ప్రోటోకాల్ ప్రకారం, ఉన్నత స్థాయి భద్రత పొందే వ్యక్తులు తమ ప్రయాణ వివరాలను, ముఖ్యంగా విదేశీ పర్యటనల షెడ్యూల్‌ను అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) బృందానికి తప్పనిసరిగా అందించాలి. దీనివల్ల ఆయా దేశాల్లో అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయడానికి వీలుంటుంది.

మిగతా 2లో

# ఓట్ చోరీపై త్వరలో 'అణుబాంబు' లాంటి ఆధారాలు వెల్లడిస్తా



లక్నో : ఓట్ చోరీ గురించి త్వరలో 'అణుబాంబు లాంటి ఆధారాలు' వెల్లడిస్తానని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బిజెపి ఓట్ చోరీకి పాల్పడుతుందని పునరుద్ఘాటించారు. ఓట్ చోరీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సాక్ష్యాధారాలను వెల్లడించానని, భవిష్యత్తులో 'హైడ్రోజన్ బాంబ్ వంటి ఆధారాలు (ఎక్స్ప్లోజివ్ ప్రూఫ్)' బయటపెడతానని అన్నారు.తన నియోజకవర్గం రాయబరేలీలో రెండు రోజుల పర్యటన కోసం రాహుల్‌గాంధీ ఉత్తరప్రదేశ్ చేరుకున్న సంగతి తెలిసిందే. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిషా) సమావేశానికి అధ్యక్షత వహించారు. కలెక్టరేట ్‌లోని బచత్ భవన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) గురించి మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటక మరియు హర్యానాలో ఎన్నికలు దోచుకోబడ్డాయి.

అధికారికంగా మరియు వ్రాతపూర్వకంగా నమోదు చేయబడిన సాక్ష్యాలను సమర్పించానని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంచలన, ఎక్స్ప్లోజివ్ ప్రూఫ్ వెల్లడించనున్నామని అన్నారు. ఓట్ చోర్, గడ్డిచోర్ అనే నినాదం దేశవ్యాప్తంగా వినిపిస్తోందని అన్నారు. రాష్ట్రాల్లో ఓట్లు దొంగిలించబడి ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయన్నది వాస్తవమని, వాటికి మీకు రుజువు ఇస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. హైడ్రోజన్ బాంబు పేలినపుడు, మొత్తం తుడిచిపెట్టుకుపోతుందని, ఇప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని బిజెపి నేతలను ద్దేశించి ఎద్దేవా చేశారు.

# సూపర్ సిక్స్ .. సూపర్ హిట్

❖అనంతపురంలో నిర్వహించిన "సూపర్ సిక్స్ – సూపర్ హిట్" సభ విజయవంతం ❖ప్రతి పక్ష పార్టీ అక్కస్సుతో నే విమర్శలు, వ్రాస్తున్న కథనాల్లో ఏమాత్రం నిజం లేదు ❖మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అన్నింటినీ అధికారంలోకి వచ్చిన 16 మాసాల కాల వ్యవధిలోనే సూపర్ హిట్ గా కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థ సా రధి పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలో నిర్వహించిన "సూపర్ సిక్స్ – సూపర్ హిట్" సభ విజయవంతం అవ్వడమే కాకుండా సభా ప్రాంగణాన్ని దాటిపోయి దాదాపు 12 కి.మి. వరకు ప్రజలు బారులు తీరి నిల్చుండిపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. అత్యల్ప కావలవ్యవధిలోనే తమ కూటమి ప్రభుత్వం మోగించే విజయదుందుభిని తట్టుకోలేక ప్రధాన ప్రతిపక్ష నాయకులు అక్కస్సుతో చేసే విమర్శలలో ఏమాత్రం నిజం లేదని ఆయన తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ



రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉన్న వయస్సును, అనుభవాన్ని గౌరవించకపోగా, వారిపై శాపనార్థాలు పెట్టే విధంగా ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడటం వారి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు పర్చక పోగా, అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేయడమే కాకుండా రాష్ట్రం అప్పుల ఊబిలో దింపడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దడంలోనే నాలుగైదు మాసాలు గడిచిపోయాయని, మిగిలిన ఏడాది కాలంలోనే తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్నింటినీ విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ఏ ఒక్క పింఛన్ ను తొలగించలేదని, గతంలో ఉన్న పింఛన్లనే కొనసాగించిందన్నారు.

మిగతా 2లో

# ప్రజాభూమి

శుక్రవారం ,సెప్టెంబరు 12, 2025




## సమర్ధ నీటి నిర్వహణతోనే నీటి భద్రత

మొదటిపేజీ తరువాయి

సోమశిల, కండలేరు, బ్రహ్మంసాగర్ నింపే విషయంలో సమస్యలను పరిష్కరించాలని సీఎం అన్నారు. 38,457 చెరువులు నింపేలా చర్యలురాష్ట్రంలో 38,457 చెరువులకు గాను...32,642 చెరువులను ఇంకా పూర్తిగా నింపాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. హెచ్ఎన్ఎస్ఎస్ పరిధిలోని 497 చెరువులకు గాను 51 చెరువులు పూర్తిగా నిండాయని అధికారులు తెలిపారు. అన్ని చెరువులు వీలైనంత త్వరగా నింపగలిగితే హెచ్ఎన్ఎస్ఎస్ పరిధిలోని 89,117 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే రూ.6,518 కోట్ల వ్యయమయ్యే ప్రాధాన్య ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. దీనిద్వారా 2,81,139 ఎకరాలకు కొత్తగా సాగునీరు ఇవ్వడంతో పాటు, 3,38,326 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం సాధ్యపడుతుందన్నారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, బొడ్డేపల్లి రాజగోపాల రావు వంశంధార ప్రాజెక్ట్, సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్, తారకరామ తీర్థ సాగరం రిజర్వాయర్ ప్రాజెక్ట్, గాలేరు నగరి సుజల స్రవంతి పనుల పురోగతిపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. గాలేరు నగరి సుజల స్రవంతి 108 కి.మీ. మేర పూర్తి చేసి కడప వరకు నీటిని తీసుకువెళ్లేలా, పనులు నిలిచిన చోట్ల మళ్లీ టెండర్లు పిలిచి యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. రూ.1,686 కోట్లతో చేపట్టిన శ్రీశైలం డ్యామ్ రక్షణ పనులు, ఎస్కేప్ చానల్ పనులు శరవేగంగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలనీ సూచించారు.

**ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి రూ. 2 వేల కోట్లు :**

ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయండి. ఇందుకోసం ఈ ఏడాది వెయ్యి కోట్లు, వచ్చే ఏడాది మరో వెయ్యి కోట్లు ఇస్తాం. అటు పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్... ఇటు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి.. ఇలా రెండు వైపులా పంపులతో విశాఖ నగరానికి ఈ ప్రాజెక్టులు విస్తరించాలి. వంశధార, నాగావళి, చంపావతి అనుసంధానం చేస్తూ ఈ ప్రాంతంలోని అన్ని రిజర్వాయర్లు నింపడం ద్వారా ఉత్తరాంధ్రలో వాటర్ నెట్వర్క్ ఏర్పాటు చేయాలి. ఇది ఉత్తరాంధ్ర నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తుంది. ఏలేరు పూర్తిగా నింపాలి. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నుంచి ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నీటిని తరలించడానికి ఏలేరు ఎంతో కీలకం.' అని అన్నారు.

**ముందుగా వరికపూడిసెల ఫేజ్ 1 పనులు :**

హెడ్ వర్క్స్ మినహా వరికపూడిసెల ఫేజ్ 1లో మిగిలిన అన్ని పనులు పూర్తి చేసి 24,900 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరిచ్చేందుకు సిద్ధం చేయాలని సీఎం అధికారులకు చెప్పారు. అలాగే ఫేజ్ 2 పనులకు సంబంధించి అటవీ, పర్యావరణ అనుమతులు వచ్చే ఏడాది జనవరి నాటికల్లా సాధించాలని ఆదేశించారు. రెండు దశలు పూర్తి చేయడానికి రూ.1,925 కోట్లు వ్యయం కానుండగా, 84,281 ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. గతేడాదికన్నా ఈ ఏడాది రాష్ట్రంలో 1.25 మీటర్ల మేర భూగర్భజలాలు పెరిగాయి. సెప్టెంబర్ 1వ తేదీ నాటికి సగటు భూగర్భజలాలు 8.43 మీటర్లుగా ఉన్నాయి. భూగర్భజలాలు 8 మీటర్ల కంటే దిగవకు ఉన్న 7,762 గ్రామాల్లో వాటి పెంపునకు ఫామ్ పాండ్స్, చెక్ డ్యామ్‌ల నిర్మాణం వంటి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అలాగే భూగర్భ జలాల సమాచారం రియల్ టైమ్‌లో స్పష్టంగా తెలుసుకునేందుకు వచ్చే 3 నెలల్లో కొత్త సెన్సర్ల ఏర్పాటు పూర్తి చేయాలని నిర్దేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## నేపాల్ లో ఉద్యమించిన 'జెన్ Z' అంటే ఏంటి?



నేపాల్ లో సోషల్ మీడియా నిషేధాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగిన విషయం తెలిసిందే. యువత భారీ సంఖ్యలో వీధుల్లోకి వచ్చి నిరసనలు వ్యక్తం చేయడంతోపాటు హింసాత్మక చర్యలకు దిగడంతో ఆ దేశంలో అత్యావసర పరిస్థితిని విధించారు. ప్రధాని కేపీ శర్మ ఓలి తన పదవికి రాజీనామా చేసి దేశం విడిచిపెట్టి వెళ్లిపో యారు. ప్రజాగ్రహానికి ఏకంగా దేశాధినేత తోకముడవడం వెనుక ఎవరు ఉన్నారు? అనేది ప్రధాన చర్చకు దారితీయగా, ఈ ఆందోళనకు జెనరేషన్ జెడ్ గ్రూపుగా చెబుతున్న యువత సారథ్యం వహించడం విశేషం. నేపాల్‌లో 'జెన్ జెడ్' అనే పేరుతో ఒక నిర్దిష్ట ఉద్యమం జరగడం, ప్రభుత్వం దిగిపోవడం సంచలనమైంది.

అయితే ఈ జెన్ జెడ్ గ్రూపు అనేది సాధారణ సామాజిక శాస్త్రానికి సంబంధించిన పదం కావడం విశేషం. ఒక తరం కోసం మాట్లాడే సందర్భంలో సామాజిక శాస్త్రంలో జెన్ పదాన్ని వాడుతుంటారు. జెన్ జెడ్ తరహాలోనే కొన్ని గ్రూపులులేదా సమూహాల కోసం ఆధునిక సామాజిక శాస్త్రంలో ప్రస్తావిం చారు. ముఖ్యంగా ఈ శతాబ్దంలో పుట్టిన తొలి తరం వారి నుంచి ఇప్పటి తరం వరకు వయసుల వారీగా ఈ జెన్ గ్రూపులకు పేర్లు పెట్టారు. ఆధునిక సమాజంలో తరాలను విభజించడానికి 'జెనరేషనల్ కోహోర్ట్స్' అనే భావనను తీసుకువచ్చారు.ఒకే కాలంలో పుట్టిన వ్యక్తులు, తమ జీవితంలోని కీలక దశలలో ఒకే విధమైన చారిత్రక, సాంస్కృతిక, ఆర్థిక సంఘటనలను చూస్తారు కాబట్టి, వారి ఆలోచనలు, విలువలు, నమ్మకాలలో సారూప్యత ఉంటుం దని జర్మన్ సామాజిక శాస్త్రవేత్త కార్ల్ మ్యాన్హైమ్ 1923లో రచిం చిన "ది ప్రాబ్లెమ్ ఆఫ్ జెనరేషన్స్" లో ప్రస్తావించారు. ఆ తర్వాత ఆధునిక తరాలైన జెనరేషన్ గ్రూపులకు పేర్లు పెట్టి, వాటి లక్షణాలను విశ్లేషించినవారు విలియం స్ట్రాస్, నీల్ హోవ్. వీరు 1991లో రాసిన జనరేషన్స్ హిస్టరీ ఆఫ్ ఆమెరికా ఫ్యూచర్ 1584 టు 2069 అనే పుస్తకంలో ఈ భావనపై విస్తృతంగా చర్చించారు.

ఇక జెన్ Z" అనేది సామాన్యంగా 1997 నుంచి 2012 సంవత్సరాల మధ్య జన్మించిన వారిని సూచించడానికి ఉపయోగిస్తున్నారు. వీళ్ళని డిజిటల్ నేటివ్స్ అని కూడా అంటారు, ఎందుకంటే వీరు చిన్నప్పటి నుంచీ ఇంటర్నెట్, సోషల్ మీడియా, స్మార్ట్‌ఫోన్‌లతో పెరగడం వల్ల ఈ పేరు పెట్టారు. ఇప్పుడు నేపాల్ లో ఉద్యమం చెలరేగడానికి ప్రధాన కారణం కూడా ఈ డిజిటల్ సౌలభ్యాన్ని వారికి దూరం చేయడమే అంటున్నారు. అవినీతి, ఆర్థిక అసమానతలు, యువతలో నిరుద్యోగం. ఈ సమస్యలపై ప్రజల ఆగ్రహం చాలా కాలంగా పేరుకుపోయింది. ఈ ఆగ్రహానికి, ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన సోషల్ మీడియా నిషేధం అగ్నికి ఆజ్యం పోసింది.ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్), యూట్యూబ్ వంటి ప్రధాన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను నేపాల్ ప్రభుత్వం నిషేధించింది. దీనికి కారణం, ఆయా సంస్థలు నేపాల్ చట్టాలకు అనుగుణంగా నమోదు చేసుకోలేదని పేర్కొంది. అయితే నేపాల్ యువత మాత్రం ఈ చర్యను జీర్ణించుకోలేకపోయింది. ప్రధానంగా జెన్ జెడ్ గ్రూపు ఈ నిషేధాన్ని తీవ్రంగా పరిగణించింది. తాము పుట్టుకతో చూస్తున్న ప్రపంచం దూరమైనట్లు భావించి ప్రభుత్వంపై తిరుగుబాటుకు కారణమైంది. అయితే ఇలాంటి ఉద్యమం ఒక్క నేపాల్ లోనే కాకుండా గతంలో అమెరికా, స్వీడాన్, హాంకాంగ్‌లో కూడా జెన్ జెడ్ గ్రూపులు కొన్ని ఆందోళన నిర్వహించినట్లు చెబుతున్నారు. ఇక జెన్ జెడ్ తరహాలో మరికొన్ని గ్రూపులు ప్రచారంలో ఉన్నాయి. వాటిలో ప్రధానమైదని ది గ్రేటెస్ట్ జనరేషన్ . 1901 నుంచి 1927 మధ్య జన్మించిన వారిని ఈ పేరుతో పిలుస్తారు. వీరు ప్రపంచ యుద్ధాలు చూసిన వారు కనుక గొప్ప జనరేషన్ గా అభివర్ణిస్తున్నారు. వీరి తర్వాత తరాన్ని సైలెంట్ జనరేషన్ అంటున్నారు. వీరు సుమారుగా 1928 నుంచి 1945 మధ్య జన్మించిన వారు అన్న మాట.

ఈ కాలంలో పుట్టిన వారు ఎక్కువగా సైనికులుగా లేదా యుద్ధానంతర సమాజంలో భాగమయ్యారని అంటున్నారు. ఇక 1945 తర్వాత జన్మించిన వారిని బేబీ బూమర్స్ గా పిలుస్తున్నారు. వీరు 1946- 1964 మధ్య జన్మించిన వారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఎక్కువగా జన్మించినవారిని బేబీ బూమర్స్ గా పిలుస్తారు. ఆ తర్వాత కాలంలో వారు అంటే 1965 నుంచి 1980 మధ్య జన్మించిన వారిని జనరేషన్ X అంటున్నారు. ఈ మధ్య కాలంలో జన్మించిన వారు సాధారణంగా స్వతంత్రంగా ఉంటుంటారని సామాజిక శాస్త్రం చెబుతోంది. ఇక ప్రస్తుత తరంలో అధిక సంఖ్యలో ఉన్నవారే మిలీనియల్స్ లేదా జనరేషన్ 1981 నుంచి 1996 మధ్య జన్మించిన వారు. వీరు కంప్యూటర్లు, ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చిన సమయంలో పెరిగారు. 1997 నుంచి 2012 మధ్య జన్మించిన వారు. వీరు పూర్తిగా డిజిటల్ ప్రపంచంలో పెరిగారు. సామాజిక శాస్త్రం ప్రకారం ఈ గ్రూపులు అనేక సమస్యలు, అంశాలపై ఆన్ లైన్ వేదికగా స్పందిస్తున్నారు. తక్కువ సమయంలో ఏకమవుతున్నట్లు విశ్లేషిస్తున్నారు.

## లోకేష్ చొరవ సురక్షితంగా నేపాల్ తెలుగు వారు

మొదటిపేజీ తరువాయి

నుంచి ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు, కేంద్ర ప్రభుత్వం, నేపాల్ రాయబార కార్యాలయం, రాష్ట్రానికి చెందిన మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఖాట్మండూ, హేటౌడా, పోఖరా, సిమికోట్ తదితర ప్రాంతాల్లో తెలుగువారు తలదాచుకున్నారు. వీరందరినీ ప్రత్యేక విమానాలు, రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రానికి తీసుకువస్తున్నారు. మంత్రి లోకేష్ కృషి కారణంగా నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారు సురక్షితంగా బయటపడ్డారు.ఖాట్మండూ విమానాశ్రయం నుంచి రాష్ట్రానికి బయలుదేరిన 144 మంది ఏపీ వాసులుఇప్పటికే ఖాట్మండూ విమానాశ్రయం నుంచి ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక విమానంలో 144 మంది బయలుదేరారు. వీరిలో 104 మంది విశాఖ విమానాశ్రయానికి చేరుకోనుండగా.. మరో 40 మంది తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. విశాఖ, తిరుపతి విమానాశ్రయాల్లో తెలుగువారికి స్వాగతం పలకాలని మంత్రి లోకేష్ కూటమి ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా విమానాశ్రయాల నుంచి వారిని స్వస్థలాలకు చేర్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. మరోవైపు నేపాల్ లోని హేటౌడా నుంచి బస్సులో బయలుదేరిన 22 మంది తెలుగువారు బీహార్ సరిహద్దు ద్వారా భారతదేశంలోకి ప్రవేశించారు. అటు నేపాల్ సిమికోట్ నుంచి ప్రత్యేక విమానం ద్వారా 12 మందిని భారత సరిహద్దులోని నేపాల్ గంజ్ కు తరలించారు. అక్కడి నుంచి వీరిని వాహనాల ద్వారా లక్నోకు తరలించారు. లక్నో నుంచి ప్రత్యేక విమానంలో వీరు రాష్ట్రానికి చేరుకోనున్నారు. నేపాల్ లో చిక్కుకున్న ప్రతి తెలుగువ్యక్తిని సురక్షితంగా స్వస్థలాలకు చేర్చే బాధ్యత తీసుకున్న మంత్రి లోకేష్ కు ఈ సందర్భంగా ఏపీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.చివరి తెలుగు వ్యక్తిని రాష్ట్రానికి తీసుకువచ్చే వరకు కొనసాగనున్న హెల్ప్ లైన్ సెంటర్నేపాల్ లో చిక్కుకున్న చివరి తెలుగు వ్యక్తిని రాష్ట్రానికి సురక్షితంగా తీసుకువచ్చేంత వరకు ఏపీ భవన్, ఆర్టీజీఎస్ కేంద్రంలో ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ సెంటర్ కొనసాగనుంది. వారిని తీసుకువచ్చే బాధ్యత కూడా కూటమి ప్రభుత్వం తీసుకోనుంది. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగింది.

## ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లే కీలకం

మొదటిపేజీ తరువాయి

. నిత్యం వారితో మమేకం అవ్వండి... అన్నింటికీ రూల్స్ కాదు... మానవీయ కోణంలో పనిచేయండి. అప్పుడే మీకు, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది అని సిఎం అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలికలెక్టర్లుగా పోస్టింగులు ఇస్తున్న సందర్భంగా సిఎం మాట్లాడుతూ" నేను 1995లో మొదటి సారి సిఎం అయ్యాను. 30 ఏళ్లలో 15 ఏళ్లు సిఎంగా ఉన్నాను. ఎంతో మంది అధికారులను నియమించాను. చాలా మందితో పనిచేయించుకున్నాను. అయితే ఈ సారి కలెక్టర్లకు పోస్టింగ్ ల విషయంలో మరింత గట్టి కసరత్తు నిర్వహించాను. గతంలో ఎప్పుడూ ఇంత కసరత్తు చేయలేదు. దీనికి కారణం ఉంది. అనేక సమస్యల మధ్య ఏడాది క్రితం మనం పాలన ప్రారంభించాం. ప్రజలు మాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వాటిని తీర్చాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో ఇప్పటికే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. వీటిని మరింత వేగంగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉంది. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే కలెక్టర్లే కీలకం. మీ పనితీరే ప్రభుత్వానికి విజయాలను తెచ్చి పెడుతుంది. 1995లో తొలి సారి సిఎంగా ఉన్నప్పుడు చాలా ధృడంగా, కఠినంగా ఉండేవాడిని. ఫైల్స్ క్లియరెన్స్ వంటి కార్యక్రమాలతో అధికారులను పరుగులు పెట్టించే వాడిని. పని విషయంలో ఎక్కడా రాజీ ఉండేది కాదు. ఆ పనితీరు అధికారులకు, ఉద్యోగు లకు కొంత కష్టంగా అనిపించినా ప్రగతిలో మార్పు కనిపించింది. అభివృద్ధి వేగవంతం అయ్యింది. అదొక్కటే కాదు... ఎప్పుడు విపత్తు ఉన్నా అధికారులకంటే ముందు నేను వెళ్లే వాడిని... తుఫాన్లు, వరదలు, విపత్తులు వచ్చినప్పుడు ముందు నేనే వెళ్లే వాడిని. విశాఖలో హుద్ హుద్ సమయంలో ఫ్లైట్ కూడా వెళ్లని పరిస్థితుల్లో ముందుగా వెళ్లి 10 రోజులు అక్కడే ఉన్నాను. ఇలాంటి చర్యల వల్ల ప్రజలకు ఆందోళన పోతుంది. ప్రభుత్వం సాయం చేస్తుంది అనే నమ్మకం కలుగుతుంది. స్పందించే ప్రభుత్వంగా అంతా గుర్తిస్తారు. అధికారంలో రిస్క్ ఉంటుంది. లీడర్స్ అనే వాళ్లు రిస్క్ తీసుకోవాలి అప్పుడే ఫలితాలు వస్తాయి. ఫ్యాక్షన్, నక్సలిజం, మత ఘర్షణల విషయంలో సమర్థులైన అధికారులకు స్వేచ్ఛనిచ్చి పనిచేయించాను. దీంతో ఫలితాలు వచ్చాయి. అధికారుల సహకారం, సమన్వయం, మంచి టీంతోనే నేను ఫలితాలు సాధించాను" అని చంద్రబాబు నాయుడు అన్నారుమీరే నాం టీమ్"కలెక్టర్ గా పనిచేయడం అంటే మీకు మంచి గుర్తింపు వస్తుంది. ప్రజల జీవితాల్లో మార్పులు తేవడానికి మంచి అవకాశం కలెక్టర్ ఉద్యోగం. మీరు క్షేత్ర స్థాయిలో పనిచేస్తే ప్రతిదానిలో మార్పు చూపించవచ్చు. సాంఘీక సంక్షేమ హాస్టల్ కు వెళ్లి వసతులు చూడండి. ప్రభుత్వ ఆస్తులు రక్షించడంలో మీరే కీలకం. నాడు హైదరాబాద్ లో ఒక అధికారి ఉండే వారు... ఆయనకు పూర్తి అధికారాలు ఇచ్చాను. దీంతో ల్యాండ్ మాఫియాకు చెక్ పెట్టారు. కబ్జాదారులపై ఉక్కుపాదం మోపారు.

ఒక తాహసీల్దారు బదిలీ అయితే కొత్తగా వచ్చే వాళ్లు.... ల్యాండ్ రికార్డులు అప్పగించడమే కాదు....క్షేత్ర స్థాయికి వెళ్లి ప్రభుత్వ ఆస్తులు చూపించి వాటి రక్షణ అంశాలు వివరించి బాధ్యతలు అప్పగించే వారు. ఆ స్థాయిలో పనిచేశాం కాబట్టే నాడు ఫలితాలు చూపించాం. కలెక్టర్లుగా మీరు బాధ్యతగా, పారదర్శకంగా ఉంటే... మీ కింది అధికారులు కూడా వాటిని పాటిస్తారు. మీరు వారిలో స్ఫూర్తి నింపాలి. జిల్లా కలెక్టర్ల ఎంపికలో నాకున్న అవకాశాల్లో మీరే బెస్ట్ ఆప్షన్స్ అని సెలక్ట్ చేశాను, మీరు బెస్ట్ ఫెర్మామెన్స్ చూపాలి. నాలుగో సారి ముఖ్యమంత్రిగా ఉన్న నా టీం మీరే. పనిచేస్తే ప్రోత్సహిస్తా.....ఆశించిన ఫలితాలు రాకపోతే మాత్రం క్యారీ చెయ్యను. ఇదే సమయంలో నేను పొలిటికల్ గవర్నెన్స్ అని చెపుతున్నా. ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పిన దాంట్లో మంచి చెడు చూడండి...ప్రజలకు ఉపయోగపడేది అయితే మానవీయ కోణంలో పనిచేయండి. నేను తప్పు చేయమని చెప్పను. పొలిటికల్ గవర్నెన్స్ అంటే తప్పు చేయమని కాదు. కలిసి పనిచేయమని. ప్రజా ప్రతినిధులకు ఇచ్చే గౌరవం వారికి ఇవ్వండి. పొలిటికల్ గవర్నెన్స్ చేసిన సమయంలో నేను ఓడిపోలేదు... ఎక్కువ బ్యూరో క్రటిక్ గవర్నెన్స్ చేసినప్పుడే రాజకీయంగా నష్టపోయాను" అని ముఖ్యమంత్రి అన్నారు.ఇతర జిల్లాలతో పోటీ పడండి"మీ నిర్ణయాలు క్రియేటివ్ గా, ఇన్నోవేటివ్ గా ఉండాలి... కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి... ప్రతి దానికీ డబ్బులు లేవు అని కూర్చుంటే పని అవ్వదు. నేను అన్ని రాష్ట్రాల కంటే ఏపీ నెంబర్ 1 గా ఉండాలి అని అందరితో పోటీ పడుతుంటా.... మీరు కూడా అన్ని జిల్లాల కంటే ముందు ఉండాలని ఇతర జిల్లాలతో పోటీ పడాలి. ముందుండాలి అనే కసి, పట్టుదల మీకు కనిపించాలి. అసత్యాలు ప్రచారం చేసే మీడియా, సోషల్ మీడియా విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఫస్ట్ అవర్ లోనే మీరు రెస్పాండ్ అవ్వాలి. మనం చేసేది ప్రజల్లోకి వెళ్లాలి.... లేకపోతే అసత్యాలే నిజం అని ప్రజలు నమ్మే అవకాశం ఉంది. కలెక్టర్ అనేది అధికారం కాదు. అహంకారం, ఈగోలు వద్దు.... కామన్ మ్యాన్ గా ఉండాలి" అని సిఎం అన్నారు.

## డయేరియా కేసులపై అప్రమత్తంగా ఉన్నాం

మొదటిపేజీ తరువాయి

జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, పురపాలక శాఖ సంచాలకులు పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. డయేరియా ప్రబలకుండా ఇప్పటికే తీసుకున్న చర్యలపై చర్చించారు. క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాజరాజేశ్వరిపేటలో ముందుజాగ్రత్తగా కుళాయి నీటి సరఫరా ఆపేసి ట్యాంకర్ల ద్వారా, వివిధ మార్గాల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగిందని.. కాచి వడపోసిన నీటిని తాగడం వంటి జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు వెల్లడించారు. ప్రత్యేక వైద్య శిబిరం, న్యూ జీజీహెచ్‌లో బాధితులకు వైద్యం అందిస్తున్నామన్నారు. ఇప్పటికే ఒకసారి నీటి నమూనాలను పరీక్షించడం జరిగిందని.. లోపాలు కనిపించలేదని, మరిన్ని పరీక్షలు నిర్వహించడం ద్వారా సమస్యకు అసలు కారణాలను విశ్లేషించే పనిలో ఉన్నట్లు పేర్కొన్నారు. 91549 70454తో కంట్రోల్ రూమ్: కలెక్టర్ జి.లక్ష్మీశడయేరియా కేసుల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. పరిస్థితి చక్కదిద్దేందుకు, సమన్వయానికి రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. బాధితుల ఆరోగ్యం నిలకడగా ఉందని.. డయేరియా మరణాలు సంభవించినట్లు వస్తున్న వార్తల్లో నిజంలేదని స్పష్టం చేశారు. ప్రత్యేక బృందాలతో తాగునీటి సరఫరా పైపులైన్ల వ్యవస్థలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. కేర్ అండ్ షేర్ స్కూల్లోని మెడికల్ క్యాంపు అత్యంత సమర్థవంతంగా సేవలందించేలా ఏర్పాట్లు చేశామన్నారు. ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య చర్యలను కూడా విస్తృతం చేశామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ .. సూపర్ హిట్

మొదటిపేజీ తరువాయి

పింఛన్ల రూపేణా గత ప్రభుత్వం మాసానికి రూ.1400 కోట్లు వెచ్చిస్తే తమ ప్రభుత్వం రూ.2,746 కోట్లను వెచ్చిస్తున్నట్లు తెలిపారు. పింఛన్లు పొందుతూ భర్తను కోల్పోయిన వితంతువులకు వితంతు పింఛన్లు తమ ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతు భరోసా పథకం క్రింద ప్రతి రైతుకు రూ.13 వేలు ఇస్తామన్న గత ప్రభుత్వం కేవలం రూ.7 వేలు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం అన్నధాతా సుఖీభవ పథకం క్రింద ఏడాదికి మూడు విడతల్లో రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పి తొలి విడత సొమ్మును దాదాపు 47 లక్షల మంది రైతుల ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు. ఈ రూ.20 వేలులో రూ.14 వేలు రాష్ట్ర వాటాగా ఇస్తుందని, మిగిలిన రూ.6 వేలను కేంద్ర వాటాగా అందజేయడం జరుగుతుందని స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. అమ్మఒడి పథకం క్రింద గత ప్రభుత్వం కుటుంబంలో ఒక్క విద్యార్థికి మాత్రమే ఆర్థిక సహాయాన్ని అందజేస్తే తమ ప్రభుత్వం తల్లికి వందనం పథకం క్రింద కుటుంబంలోని విద్యార్థులు అందరికీ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుచున్నదన్నారు. ఈ పథకం క్రింద తమ ప్రభుత్వం దాదాపు 67 లక్షల మంది విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందన్నారు. హామీ ఇచ్చిన విధంగా దీపం-2 పథకం క్రింద దాదాపు కోటి మందికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. స్త్రీ శక్తి పథకం క్రింద దాదాపు 2.6 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద ప్రతి రోజూ దాదాపు 25 లక్షల మంది మహిళలు ఉచితంగా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం చేయడం జరుగుచున్నదన్నారు. ఇందుకై దాదాపు రూ.2 వేల కోట్లను ప్రభుత్వం భరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికే దాదాపు ఆరేడు లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కలిగే పరిస్థితులను కల్పించడం జరిగిందన్నారు. మెగా డిఎస్సీ ద్వారా 16,672 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి ఇప్పటికే దాదాపు 5.50 కోట్లు మంది కి ఆకలి తీర్చడం జరిగిందన్నారు. 2022 లో 17 వైద్య కళాశాలల నిర్మాణాలను రూ.8, 480 కోట్లతో ప్రారంభించామని చెప్పుకున్న గత ప్రభుత్వం కేవలం 7 వైద్య కళాశాలల నిర్మాణాలకు సంబందించి మాత్రమే కాంట్రాక్టను కుదుర్చుకోవడం జరిగిందన్నారు. రెండు సంవత్సరాల కాలవ్యవదిలో కేవలం రూ.1282 కోట్లను మాత్రమే ఖర్చు చేయడం జరిగిందని, అందులో కూడా రూ.689 కోట్లను బకాయిలు పెట్టడం జరిగిందన్నారు. ఈ సొమ్మును కూడా నాబార్డు నుండి అప్పుగా పొంది ప్రభుత్వం పై వడ్డీబారాన్ని మోపడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం 1990 నాటి ఆర్థిక సరళీ కరణ విధానాన్ని అనుసరిస్తూ ప్రభుత్వంపై, ప్రజలపై, విద్యార్థులపై ఎటు వంటి వడ్డీ బారం లేకుండా పిపిపి విధానంలో ఈ వైద్య కళాశాలల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం క్రింద కేవలం 4.50 కోట్లకు మాత్రమే ఆరోగ్య సేవలు అందజేస్తే తమ ప్రభుత్వం ఎన్.టి.ఆర్.వైద్య సేవ పథకం క్రింద దాదాపు 5.10 కోట్లుకు పైబడి ఉచితంగా వైద్య సేవలను అందజేయడం జరుగుచున్నదన్నారు. అదే విధంగా వేట నిషేదిత సమయంలో మత్స్యకారులకు గత ప్రభుత్వం రూ.10 వేలు ఇస్తే తమ ప్రభుత్వం రూ.20 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం నాయీ బ్రహ్మణులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తే తమ ప్రభుత్వం రూ.25 వేలుతో పాటు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అందజేయడం జరుగుచున్నదన్నారు. నేతన్న నేస్తం క్రింద చేనేత కార్మికులకు గత ప్రభుత్వం రూ.20 వేలు ఇస్తే తమ ప్రభుత్వం రూ.24 వేలు ఇవ్వడమే కాకుండా చేతి మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ లకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందజేయడం జరుగుచున్నదన్నారు. గౌడ కులస్తులకు బార్స్, వైన్ షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని మంత్రి తెలిపారు.

## రాహుల్ గాంధీ గీత దాటుతున్నారు!

మొదటిపేజీ తరువాయి

అయితే రాహుల్ గాంధీ ఈ నిబంధనను పదేపదే ఉల్లంఘిస్తున్నారని, ఇది ఆయన భద్రతా వ్యవస్థను బలహీనపరుస్తుందని సీఆర్పీఎఫ్ తన లేఖలో పేర్కొంది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని, భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకత్వాన్ని కోరింది.ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దేశంలోని కీలక నేతల్లో ఒకరైన రాహుల్ గాంధీ భద్రత విషయంలో కేంద్ర బలగాలు నేరుగా పార్టీ అధ్యక్షుడికి లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ లేఖలపై కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

## నేషనల్ హైవేపై ప్రమాదాలను నివారించేందుకు రేడియం స్టిక్కరింగ్స్ చేసాం

### అన్నవరం ఎస్ఐ శ్రీహరిబాబు వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం

కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ సూచనల మేరకు పెద్దాపురం డి.ఎస్.పి డి శ్రీహరి రాజు ఆదేశాలతో ప్రత్తిపాడు సిఐ బి. సూర్య అప్పారావు ఆధ్వర్యంలో అన్నవరం పోలీసులు 16వ నెంబర్ జాతీయ రహదారి కి ఇరువైపులా రేడియం స్టిక్కర్లను అన్నవరం పోలీసులు అంటించారు. ఈ జాతీయ రహదారిపై నిత్యం జరుగుతున్న ప్రమాదాల నివారించేందుకు ఈ రేడియం స్టిక్కరింగ్స్ అతికించడం జరిగిందని అన్నవరం ఎస్సై శ్రీహరి బాబు ఈ సందర్భంగా తెలిపారు. రాత్రి సమయం లో రేడియం స్టిక్కర్ల వల్ల వాహనాల నుండి వచ్చే క్రాంతి వాటిపై పడి రిఫ్లెక్షన్ రావడంతో ఈ జాతీయ రహదారిపై వెళ్లే వాహన చోదకులకు సూచనగా కనిపిస్తుందన్నారు. తద్వారా మలుపులలో వచ్చే వాహనాల క్రాంతి వాటిపై పడడంతో వాహన శోధకులు ఎంతో ప్రయోజనం చేకూరు తుందని వాహన ప్రమాదాల జరక్కుండా అప్రమత్తమై డ్రైవర్లు డ్రైవింగ్ చేస్తారన్నారు. జిల్లా ఎస్పీ బిందు మాధవన్ ఆదేశాలతో పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు నేతృత్వంలో ప్రత్తిపాడు సిఐ బి.సూర్య అప్పారావు ఆధ్వర్యంలో తాము తమ పరిధిలోని ఉన్న 16వ జాతీయ రహదారి వరకు అక్కడక్కడ రేడియం స్టిక్కర్లను అంటించి ప్రమాదాలు బారి నుండి వాహనాలు పడకుండా తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎస్సై శ్రీహరి బాబు తెలిపారు.

## కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడమే ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం - ముదునూరి కృష్ణంరాజు



ప్రజా భూమి శంఖవరం

శంఖవరం మండలంఅన్నవరం గ్రామానికి చెందిన గంపల కుమారి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు వారిని పరామర్శించి,యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మురళీ రాజు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసమే ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి దడాల సతీష్,వైసిపీ సీనియర్ నాయకుడు కొండపల్లి అప్పారావు,వైస్ ప్రెసిడెంట్ బొబ్బిలి వెంకన్న బాబు,మాజీ వార్డు మెంబెర్ గంపల సత్తిబాబు,నాయకులు పలివెల కొండలరావు,తాటిపాక కృష్ణ,పెద్దింటి లక్ష్మణ్,బలువు బాబీ,గంపల జయ గంగరాజు,గుల్లా ఆనంద్,పలివెల ఈశ్వరరావు,ప్రోత ప్రగఢ నాగార్జున,గంపల శివ, జువ్వల దొరబాబు,తాడి పుత్రరావు, పోకనాటి వెంకటేశ్వరరావు,కేశినేడి సురేష్,నల్లా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 52వ జాతీయ మేనేజ్మెంట్ సదస్సులో సతీష్ రెడ్డి



ప్రజా భూమి.గండేపల్లి

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రో-చాన్సలర్ డాక్టర్ సతీష్ రెడ్డి ప్రతిష్టాత్మకమైన అఖిల భారత మేనేజ్మెంట్ అసోసియేషన్ ఏఐఎంఏ 52వ జాతీయ మేనేజ్మెంట్ కన్వెన్షన్ లో నిర్వహించిన ప్లీనరీ సెషన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ లో జరిగింది.ఈ ప్లీనరీ సెషన్ లో పారిశ్రామిక రంగం మరియు విద్యా రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొని, మేనేజ్మెంట్ మరియు వ్యాపార రంగాల్లో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. ఈ వేదికపై డాక్టర్ సతీష్ రెడ్డి నితిన్ అట్రోలే (చీఫ్ స్ట్రాటజీ, కేపీఎంజి), సంజయ్ కుమార్ సింగ్ (డైరెక్టర్, స్ట్రాటజీ,ఎక్స్టర్నల్ రిలేషన్స్, జిందాల్ స్టీల్ లిమిటెడ్),మరియు సంజయ్ నారాయణ్ (చీఫ్ జనరల్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) వంటి ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ రెడ్డి నేతృత్వం, ఆవిష్కరణ, మరియు భవిష్యత్ సిద్ధమైన నిపుణులను తీర్చిదిద్దడంలో ఉన్నత విద్యాసంస్థల పాత్ర పై ఆలోచింపజేసే అభిప్రాయాలను పంచుకున్నారు.ఆయన ప్రసంగం పాలసీ మేకర్స్,కార్పొరేట్ నాయకులు మరియు విద్యావేత్తలతో కూడిన సభలో విశేష ఆదరణ పొందింది.జాతీయ స్థాయి వేదికల్లో ఆదిత్య విశ్వవిద్యాలయం పాల్గొనడం ఆ విశ్వవిద్యాలయం యొక్క విద్యా విశిష్టత, పారిశ్రామిక సహకారం మరియు జ్ఞాన ఆధారిత భారత నిర్మాణం పట్ల కట్టుబాటు ను ప్రతిబింబిస్తుంది.



## మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం తగదు

### జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ,జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాజి ఎమ్మెల్యే అన్నా.



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ఏర్పాటును పి.పి.టి పేరుతో ప్రైవేట్ వారికి అప్పగించి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం బాధ్యతారాహిత్యమని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం వైఎస్సార్ సీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు అన్నారు.ఒంగోలు నగరంలో వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు,దర్శిఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద రెడ్డి ,ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ ల తో కలిసి మాట్లాడారు.కూటమి ప్రభుత్వ అనాలోచిత,అసమంజస నిర్ణయాన్ని రాంబాబు తీవ్రంగా ఖండించారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంవల్లపేదరికం,కరువుతో,తీవ్ర దుర్భిక్షంతో సతమవుతున్న మార్కాపురం పరిసర ప్రాంతాలకు,ప్రజానీకానికి తీవ్రవిఘాతమవుతుందన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదప్రజల ఆరోగ్యం,వైద్య విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వమే బాధ్యతగా తీసుకొని మెడికల్ కాలేజీల ఏర్పాటు,నిర్మాణం చేపట్టగా ఈ కూటమి ప్రభుత్వం సామాన్య ప్రజల శ్రేయస్సును తుంగలో తొక్కి వ్యాపార ధోరణిలో ఆలోచిస్తుందని విమర్శించారు.ఒక్కో మెడికల్ కళాశాల నిర్మాణం 500కోట్లతో చేపట్టవచ్చని,ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరిట,పుష్కరాల పేరిట చేసే ఖర్చుతో పోలిస్తే ప్రభుత్వానికి భారం ఏమీ కాదన్నారు.1970లో అప్పటి మూడు జిల్లాల పరిధి వెనుకబడ్డ ప్రాంతాలతో ఏర్పాటైన ప్రకాశం జిల్లా స్వాతంత్ర్యం సాధించి ఎనిమిది దశాబ్దాలైనా అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం పట్ల ప్రేమతో డాక్టర్ వైఎస్సార్ ప్రారంభించిన వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి,మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిచ్చి నిధులు విడుదల చేసిందని రాంబాబు గుర్తు చేశారు.

## శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా 86 మంది ఉద్యోగాల కు ఎంపిక



ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి

శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో ఎస్వీ కళాశాల విద్యార్థులు 86 మంది విద్యార్థులు ఎంపికయ్యారు మొత్తంగా 150 మంది విద్యార్థులు ఎంపికైనట్లు 500 మంది ఈ జాబ్ మా జాబ్ మేళాలో పాల్గొనగా 150 మంది విద్యార్థులు ఎంపికైనట్లు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.వి.ఆర్.ఎన్ నరసింహారావు తెలిపారు ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లిపూడి విజయలక్ష్మి , ప్రిన్సిపల్ కె.మనోహర్, కరాటం ప్రవీణ్, చోడే జాన్ పాల్, యాలంగి వరప్రసాద్, బి శ్రీనివాస్, కె .శ్రావణ్ దిలీప్, డాక్టర్ కె హేమా విజిత ఎంపికైన విద్యార్థులను అభినందించారు. జాబ్ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్, ఎంఆర్ఎఫ్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, హైటెక్ సాఫ్ట్వేర్ సొల్యూషన్, ఎస్ఎస్ ఇన్స్ట్రుమెంట్ స్, కోల్గేట్, హిటోరో ల్యాబ్స్ లిమిటెడ్, కిమ్స్ హాస్పిటల్, పాక్స్ కాన్, శంషాకోర్ ఫార్మా కంపెనీ, ఐ టి సి ఫుడ్ డైవిషన్, ఎమ్మెస్సీ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ, బిగ్ సాంగ్, ఇసుజి మోటార్స్ కంపెనీ లిమిటెడ్, భరత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ మొదలగు కంపెనీలలో విద్యార్థులు ఎంపికైనట్లు వికాస అండ్ మైగ్రేషన్ మేనేజర్ రమేష్ టీం తెలిపారు.

## ప్రగతి లో మూడు రోజుల ఎమ్ఎల్ఓటి వర్క్ షాప్ నిర్వహణ



ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఇ (ఎఐఎమ్ఎల్) విభాగం వారి ఆధ్వర్యంలో తమ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు స్పై ప్రో సెక్యూరిటీ సోల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ వారి సహకారంతో ఐఓటి ఇంటిగ్రేటేడ్ విత్ ఎమ్ ఎల్ అను అంశము పై మూడు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహిచామని కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియచేసారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ తమ ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఇటువంటి నూతన టెక్నాలజీల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా వారిని భవిష్యత్తు అవసరాల ఉపయోగపడే మంచి ఇంజనీర్లుగా తయారుచేస్తోందని పేర్కొన్నారు.అనంతరం రిసోర్స్ పర్సన్స్ ఎన్ చైతన్య రాణీ, ఎమ్ మహేష్ మరియు జీ పవన్, స్పై ప్రో సెక్యూరిటీ వారు మాట్లాడుతూ, ఐఓటి ఇంటిగ్రేటేడ్ విత్ ఎమ్ ఎల్ ఆధునికంగా, సమర్ధవంతంగా నూతనంగా ఎఐ ప్రాజెక్టులను డెవలప్ చేయడానికి ఉపయోగపడతాయని పేర్కొంటూ, వాటి ఉపయోగాలను వివరించారు.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎంవి హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్ట్ అడపా వెంకట్రావుకు అస్వస్థత



ప్రజా భూమి గండేపల్లి .

జగ్గంపేట ఆంధ్రప్రభ సీనియర్ విలేఖరి, ఏపీయూడబ్ల్యూజే జగ్గంపేట నియోజకవర్గ అధ్యక్షులు అడపా వెంకట్రావు కొద్దికాలంగా అస్వస్థతకు గురై ఇంటి వద్ద వైద్యం పొందుతున్నారు.టిడిపి సీనియర్ నాయకులు, జగ్గంపేట తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు గురువారం ఆయనను పరామర్శించారు. వెంకట్రావు కాలికి ఇన్ఫెక్షన్ వచ్చి మోకాలి వరకు వాచిపోయింది. స్థానిక ఆదిత్య హాస్పిటల్ డాక్టర్ ఎంఎస్ బాలగంగాధర్ ఎమ్మెస్ జూలై 26వ తేదీ నుండి వైద్యం అందించారు. సుమారు 45 రోజులుగా ఇంటి వద్ద ఉండి వైద్యం పొందుతున్నారు. విషయం తెలిసిన మణి బాబు స్థానిక నాయకులతో కలిసి వెంకటరావును పరామర్శించారు. త్వరగా కోలుకుని మంచి ఆరోగ్యం పొందాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి, జగ్గంపేట మాజీ ఉప సర్పంచ్ చెలికాని హరిగోపాల్, మంతెన రవిరాజు, ఆర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి ధర.. ఆల్ టైం రికార్డ్1000కి రూ.28000: దిగుబడి తగ్గడమే కారణం



ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు:

కొబ్బరికాయలు ధర ఆల్ టైం రికార్డు చేరుకుంది. వెయ్యి కాయలు పెద్ద సైజు రూ. 28000, చిన్న సైజు రూ. 20000 ధర పలుకుతున్నాయి. చెట్టు పై నుంచి దింపు తీసిన కార్మికునికి ఒక్కో కాయికి రూ. రెండు రూపాయలు తీసుకుంటున్నారు. ఒకవైపు తమిళనాడులో దిగుబడి తగ్గిపోవడం, మరోవైపు ఏపీలో కూడా అంత అంత మాత్రమే కావడంతో మరియు దసరా పండుగ, సీజన్ కావడంతో ధర పెరుగుదలకు కారణమని వ్యాపారి కాపీ శెట్టి నాగరాజు తెలిపారు. అయితే రాబోయే కాలంలో తగ్గే అవకాశం కూడా లేకపోలేదని ఆయన చెప్పారు. కాగా అత్యధిక ధర పలకడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎగుమతులు జోరుగా సాగుతున్నాయి.

## స్టేట్ గేమ్స్ కు సెలెక్ట్ అయిన దీపిక

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీ విద్యాధరి పాఠశాల లో ఆరో తరగతి చదువుతున్న దీపిక కరాటే గేమ్స్ కు సెలెక్ట్ అయిందని సీఈవో భాను ప్రకాష్ ,కర స్పాండెంట్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల10వ తేదీ (ఎస్ జి ఎఫ్) స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన,వైయస్సార్ ఉమ్మడి కడప జిల్లాలో జరిగిన అండర్ 14 ఫస్ట్ విన్నర్ గా నిలిచి స్టేట్ గేమ్స్ కు దీపిక సెలెక్ట్ అయిందన్నారు. ఈ సందర్భంగా స్కూలు హెడ్మాస్టర్ జాకీర్ హుస్సేన్ ,కరాటే కోచ్ బి. శ్రీనివాసరావు, స్కూలు స్టాఫ్స్ మొత్తం ప్రోత్సహించి ఈ అమ్మాయికి వెన్నుదన్నుగా నిలిచారు అన్నారు. దీపిక అమ్మ లింగాల మండలంలోని వెలిదండ్ల స్కూల్ నందు హిందీ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారని తెలిపారు. తండ్రి విశాఖపట్నంలోని గ్రేహౌండ్స్ పోలీస్ సంస్థ నందు పనిచేయుచున్నారుతెలిపారు. దీపికా సెలెక్ట్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

### ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్

ప్రజాభూమి ప్రతినిధి, మంగళగిరి:

సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యల్లో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ హెచ్చరించారు. కనీసం గత మూడేళ్ల నుంచి నమోదవుతున్న కేసులకనుగుణంగా ప్రస్తుత సీజనల్ వ్యాధుల రాకను గమనించి అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. మంగళగిరి ఎపిఐఐసి టవర్స్‌లోని తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

" గుంటూరు నగర శివారులోని తురకపాలెంలో సకాలంలో మరణాల నమోదులో క్షేత్ర స్థాయి సిబ్బంది నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు అలక్ష్యం జరిగింది. జిల్లా నుంచి రాష్ట్ర పర్యవేక్షణ అధికారులకు సమాచారం అందలేదు. శాఖాపరమైన విచారణ నివేదిక అందిన వెంటనే బాధ్యులపై చర్యలు ఉంటాయి. పారిశుద్ధ్యం లోపం, నీరు, ఆహారం కలుషిత ఘటనలతోనే సీజనల్ వ్యాధుల కేసులు ఎక్కువగా వస్తున్నాయి. సాధారణ స్థాయిలో కంటే కేసుల నమోదు ఎక్కువగా ఉంటే వెంటనే క్షేత్ర స్థాయి సిబ్బంది ఎందుకు గమనించలేకపోతున్నారు. . కాలానుగుణ వ్యాధుల రాకకు దారితీసే కారణాలు, సమస్యాత్మక ప్రాంతాల గురించి సిబ్బంది, అధికారులుకు తెలుసు. అయినా నిర్లక్ష్యంగా ఎందుకు ఉంటారు. సంబంధిత శాఖల వారికి ఎందుకు వెంటనే తెలియజేయడంలేదు. ఉన్నతాధికారుల దృష్టికి ఎందుకు తీసుకురావడంలేదు. ఇకపై అలా జరగడానికి వేల్లేదు. విజయవాడలో డయేరియా కేసులు నమోదయినప్పుడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంటనే సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. ఇదే స్ఫూర్తితో జిల్లా అధికారులు వ్యవహరించాలి . కాలానుగుణ కేసుల గురించి సకాలంలో క్షేత్ర స్థాయి సిబ్బంది, పీహెచ్సీ వైద్యులు, జిల్లా అధికారులకు తెలియడంలేదంటే అక్కడ నిర్లక్ష్యం తీవ్రంగా ఉన్నట్లే " అని వీరపాండియన్ జిల్లా వైద్య అధికారులకు స్పష్టంచేశారు.

## పురుగుల మందుల దుకాణాలను తనిఖీ చేసిన ఏ డి ఏ. బాలాజీ నాయక్



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం మండలంలోని సుధా ఏజెన్సీ షాపును తనిఖీలు నిర్వహించిన ఏడిఏ బాలాజీ నాయక్ ఈ తనిఖీలు పురుగు మందు షాపులను పరిశీలించి అక్కడున్న రిజిస్టర్లు, బిల్లు బుక్కులు పరిశీలించారు. మూడు పురుగుమందులను తీసుకొని ల్యాబ్ కి పంపించడం జరిగింది. ఏమైనా నకిలీ మందులు గాని అమ్మితే తక్షణమే కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ తనిఖీలు ఏ డి ఏ బాలాజీ నాయక్ తో పాటు టెక్నికల్ ఏవో ప్రసన్న రంగా లక్ష్మి గమార్కాపురం మండల వ్యవసాయ అధికారిని కె బుజ్జి బాయి తర్లుపాడు మండల వ్యవసాయ అధికారిని జోష్ణ దేవి పాల్గొనడం జరిగింది.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న గౌతమి డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలి



ప్రజాభూమి,మార్కాపురం,

మార్కాపురం గౌతమి డిగ్రీ కళాశాల లో యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థులు సబ్ కలెక్టర్ కార్యాలయం లోని ఏవో ను కలిసి కాలేజి పై చర్యలు తీసుకోవాలని గురువారం న వినతి పత్రం అందజేసారు.. విద్యార్థుల దగ్గర అధికంగా పరీక్ష ఫీజులు వసూలు చేస్తున్నారని పరీక్షా ఫీజులు యూనివర్సిటీలో పద్ధతిలో ఒకలా ఉంటే కళాశాల పద్ధతిలో మాత్రంఇంకోలాఉన్నాయన్నారు..అదే కాకుండా గవర్నమెంట్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోతే మాకు సంబంధం లేదని మాకు3,5 సెమిస్టర్ పరీక్ష ఫీజుతో పాటు కళాశాల ఫీజు కూడా కట్టాల్సిందే అని ఒత్తిడి చేస్తున్నారన్నారు..గవర్నమెంట్ నుంచి మూడవ సెమిస్టర్ కు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పడ్డా గాని కళాశాల ఫీజులు వసూలు చేశారని విద్యార్థులు దగ్గర చేస్తున్నారని కలెక్టర్ కు వాపోయారు. కళాశాల విద్యార్థులు పి నాగరాజు, ఎస్ కే సిద్దిఎస్ ,మాధవ్ ,ఎస్కే కాసింవలి ,బి రాఘవేంద్ర పాల్గొన్నారు....

## బాల విద్యార్థి గణపతి కమిటీ నాగ సుధా కొండ కు సత్కారం



ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి

అమలాపురం లో జరిగిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగం గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గణేష్ ఉత్సవ కమీటీ అమలాపురం దుడ్డువారి అగ్రహారం బాల విద్యార్థి గణపతి కమీటీ కి పురస్కారం అందచెయ్యడం జరిగింది. మట్టి విగ్రహం తో పాటు హిందూ ధర్మ స్థాపన కి కృషి చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ మరియు బాల గంగాధర్ తిలక్ చిత్రాలు నెలకొల్పి సంప్రదాయ బద్ధం గా ఉత్సవాలు నిర్వహించినందుకు గాను అమలాపురం పట్టణం లో దుడ్డువారి అగ్రహారం పురస్కారానికి ఎంపిక చెసినట్లు గా ఉత్సవసమితి అధ్యక్షులు తెలిపారు. అమలాపురం బ్యాంకు వీధిలో గల గ్రాండ్ పార్క్ హొటల్ లో బాల విద్యార్థి గణపతి సంఘం ప్రతినిధి ఆజాద్ నాగ సుధ కొండ ని సత్కారం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో కమీటి సభ్యులు ఆజాద్ నాగ సుధా కొండ, అడబాల బుజ్జి, వీరిన చినబాబు,కొత్తపల్లి రాంబాబు, జయంతి శ్రీకాంత్, కొత్తపల్లి వంశి, కొమ్మన బాలు, నిట్టాల పార్ధసారధి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## విద్యార్థులు క్షేత్ర పర్యటనలు చేయాలి ప్రిన్సిపల్



ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర విభాగం విద్యార్థులు 28 మంది కోళ్ల ఫారం సందర్శించారు కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ పుస్తకాలలో ఉన్న జ్ఞానంతో పాటు ఆచరణాత్మక జ్ఞానం అభివృద్ధి చేసుకోవడానికి క్షేత్ర పర్యటనలు ఉపయోగపడతా యన్నారు ఇలా చేసుకోవడం వల్ల నైపుణ్యం అభివృద్ధి చెందుతుందని కోడికి అందించే ఆహారం నుంచి పెంపకం గుడ్లు సేకరణ వరకు అన్ని దశల వివరాలు వివరించారు ఈ సందర్భంగా తెలిపారు

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

**శుక్రవారం , 12 సెప్టెంబర్, 2025**


## 14 జరిగే స్త్రీ శక్తి సభను జయప్రదం చేయాలి

### జనసేన అధికార ప్రతినిధి- రవికుమార్



**ప్రజాభూమి, జీలుగుమిల్లి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం విజయవంతం పై జరిగే సమావేశాన్ని అధికారులు, రాజకీయ నాయకులు సమన్వయంతో విజయ పదం వైపు తీసుకెళ్లాలని జనసేన అధికార ప్రతినిధి గద్దమనుగుల రవికుమార్ అన్నారు. ఈనెల 14న కొయ్యలగూడెంలో జరగబోయే స్త్రీ శక్తి పథకం బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించేందుకు ఈ రోజు జీలుగుమిల్లి ఎంపీడీవో కార్యాలయంలో మండల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్వో, ఏపీఎం (వెలుగు ), ఎనర్జీ ఎస్ ), పంచాయతీ కార్యదర్శులు, ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక నాయకులు, ప్రతినిధులు కూడా హాజరై తమ సూచనలు తెలియజేశారు. సభలో మహిళల విస్తృత స్థాయి పాల్గొనిక కోసం గ్రామాల వారీగా మొబిలైజేషన్ ప్లాన్, వాహనాల ఏర్పాటు, ప్రచార కార్యక్రమాలు వంటి అంశాలపై చర్చించి, సమన్వయంతో పనిచేసి జీలుగుమిల్లి మండలం నుండి గరిష్టంగా మహిళలు పాల్గొనేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

## ఉపాధి హామీ చట్టాన్ని పట్టిష్టం గా అమలు చేయించు కోవాలి



**నర్సాపురం ప్రజాభూమి ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నరసాపురం మండల రెండవ మహాసభ లక్ష్మనేశ్వరం గోపురం వద్ద జరిగింది. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా తిరు మాని సత్యనారాయణ గుత్తుల లక్ష్మి అధ్యక్ష వ్యవహరించారు. ముందుగా మహాసభ ప్రారంభ సూచక సంఘ పతాకాన్ని దొంగ భాస్కరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభలో సత్యనారాయణ, పెద్దిరాజు మాట్లాడుతూ ప్రస్తుతం ఎటువంటి వ్యవసాయ పనులు లేక కూలీలు తినడానికి తిండి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ తరుణంలో ప్రభుత్వం ఉపాధి పనులు చూపించడం సరైనది అన్నారు. మరీ ముఖ్యంగా పనిచేసి వంద రోజులు దాటినా వేతనాలు ఇవ్వకపోతే ఉపాధి హామీ పనికి వెళ్లి పని చేసిన కూలీలు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. పని దినాలు 200 రోజులకు పెంచాలని వేతనం 600 ఇవ్వాలని పేర్కొన్నారు. పని కావాలని దరఖాస్తు చేసిన ప్రతివారికి పని కల్పించాలని వారు డిమాండ్ చేసారు. ఈ మహాసభలో మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జల్లి రామ్మోహన్ రావు. సిఐటియు జిల్లా నాయకులు ఎం త్రిమూర్తులు. మహిళా సంఘం నాయకులు కౌరు లక్ష్మి .కౌలు రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు. పి కామేశ్వరరావు .కౌరు శ్రీనివాస్. సౌహార్ధ సందేశాన్ని ప్రసంగించారు. అనంతరం నూతన మండల అధ్యక్ష కార్యదర్శులు గా పోతా బత్తుల మణి కుమారి, గుబ్బల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కట్టా లక్ష్మి. సహాయ కార్యదర్శి కట్టా మహాలక్ష్మి మరో 11 మందితో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఏలూరులో ఈనెల 26 నుండి 29 వరకు అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్

### జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ దేవరపల్లి ప్రసాద్

**ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి**

రాష్ట్ర స్థాయిలో అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలను ఈనెల 26వ తేదీ నుండి 29 వరకు ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని ఏలూరు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ దేవరపల్లి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 2500 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటారన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు మన ఏలూరు లో జరగడం మన జిల్లాకు గర్వకారణమన్నారు. ఛాంపియన్‌షిప్ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు పూర్తిగా సహకరించాలని ప్రసాద్ విజ్ఞప్తి చేశారు

## అధ్వానంగా తయారైన రహదారులను నిర్మించండి

**ప్రజాభూమి జంగారెడ్డిగూడెం**




పట్టణంలో పాడైన రహదారులను నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో కార్యాలయం ఎదుట సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్న నిర్వహించారు జంగారెడ్డిగూడెం నుండి ఏలూరు వెళ్లే రహదారి పూర్తిగా గోతుల మయంగా మారింది జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రహదారి అద్వాన్నంగా తయారైంది జంగారెడ్డిగూడెం నుండి బుట్టాయగూడె వెళ్ళే రహదారి ని సైతం మధ్యలో నిలిపివేశారు రోడ్లలో నిర్మాణంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పణ

## జిల్లాలో ఇంతవరకు 78 వేల 145 మెట్రిక్ టన్నుల ఎరువులు పంపిణీ

### జిల్లాలో ఎక్కడా ఎరువులకు కొరత లేదు

### వ్యవసాయాధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జూమ్ కాన్ఫరెన్స్

**ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి**



జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు ఇప్పటివరకు 78వేల 145 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. సెప్టెంబర్, 11 నుండి 13 వ తేదీల మధ్య జిల్లాకు మరో 1614 మెట్రిక్ టన్నుల అదనపు యూరియా జిల్లాకు రానున్నదన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1873 మెట్రిక్ టన్నుల యూరియా, 2 వేల 952 మెట్రిక్ టన్నుల డిఏపి , 4 వేల 437 మెట్రిక్ టన్నుల ఎంఓ పి , 12 వేల 903 మెట్రిక్ టన్నుల ఎన్ పి కె, 665 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.టి., మొత్తం కలిపి 27 వేల 737 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలోని రైతులకు ఎటువంటి ఎరువులు కొరత లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎప్పటికప్పుడు మార్క్ఫెడ్, వ్యవసాయ, సహకార శాఖాధికారులను అప్రమత్తం చేయడంతో జిల్లాలో ఎరువులు పంపిణీలో ఎటువంటి సమస్యలు లేకుండా రైతులకు సజావుగా ఎరువులు అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎరువుల పంపిణీలో సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, ఉద్యానవనాలు, మార్క్ ఫెడ్, మండల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

## పూలపల్లిలో అత్యధిక మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ సౌకర్యం

### 16న ప్రారంభోత్సవానికి సిద్ధం-చైర్మన్ కె వివి సత్యనారాయణ రాజు వెల్లడి

**ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు:**



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామంలో ఈనెల 16వ తేదీన మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ పేరుతో 100 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించను నట్లు ఆ హాస్పిటల్స్ ఫౌండర్ చైర్మన్ కే వి వి సత్యనారాయణ రాజు వెల్లడించారు. పూలపల్లిలో ఆ హాస్పిటల్ల ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ హాస్పిటల్ లో కార్డియాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ తదితర వైద్య సౌకర్యాలు పాలకొల్లులో లేనివి అందుబాటులోకి వస్తాయని తెలిపారు. యాంజియోగ్రామిక్స్ సౌకర్యం కూడా ఉంటుందని తెలిపారు 15 పైగా ఐసియు పడకలు, 22 పైగా వైద్య విభాగాలు, 24/7 అత్యవసర వైద్య సౌకర్యం, ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. ప్రారంభోత్సవానికి కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, మంత్రులు గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్ యాదవ్, డాక్టర్ నిమ్మల, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణం రాజు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎండి కె రవి వర్మ, సీఈఓ పి ఎస్కే వర్మ, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ విజయ్, సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్ ఉల్లిపాయ కూరల రుచి, సువాసన అదరహో

### రైతుల పక్షాన కలెక్టర్ నాగరాణి భరోసా

### రైతుల నుంచే కొనుగోళ్లు పెంచాలని వ్యాపారులకు ఆదేశాలు

**ప్రజాభూమి పశ్చిమగోదావరి బ్యూరో**



తాడేపల్లిగూడెం ఉల్లిపాయ మార్కెట్‌లో ఈ రోజు కర్నూల్ ఉల్లిపాయలతో చేసిన కూర రుచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా రైతులు, హమాలీలు, వ్యాపారులు, అధికారులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొని విభిన్న ఉల్లిపాయ వంటకాలను ఆస్వాదించారు. "ఈ ఉల్లిపాయలు వినియోగించిన అన్ని వంటకాలు రుచికరంగా ఉన్నాయి" అని ప్రశంసిస్తూ, కర్నూల్ ఉల్లిపాయలకు మార్కెట్‌లో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. తొలుత కలెక్టర్ నాగరాణి మార్కెట్ యార్డులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వ్యాపారులు%ఽ%కమిషన్ ఏజెంట్లు రైతుల వద్ద నుంచే నేరుగా కొనుగోళ్లు పెంచాలని, వారికి తగిన ధర అందేలా చర్యలు తీసుకోవాలని గట్టి ఆదేశాలు జారీ చేశారు. రైతు సంక్షేమంపై జిల్లా పరిపాలన నిఘా ఉంచుతుందని ఆమె స్పష్టం చేశారు. కలెక్టర్ నాగరాణి ఈ కార్యక్రమం ద్వారా ఒకవైపు రైతులకు ధైర్యం కలిగించగా, మరోవైపు కర్నూల్ ఉల్లిపాయలకు ప్రోత్సాహక వాతావరణం సృష్టించారు.

## తాటి ఆకుల గూడెం సర్వేనెంబర్ 7 పై కాలవ ఆక్రమణపైన నిత్యం ఘర్షణలే

- ఇరు రాష్ట్ర ప్రజలు ఆక్రమణ లు చేస్తున్నారు
- 3 65 జీబ్ రోడ్డు రావడంతో మరింత పెరిగిన ఆక్రమణలు






**ప్రజాభూమి, జీలుగుమిల్లి**

ఖమ్మం నుండి పోలవరం వరకు 365 రోడ్డు పెరగడంతో పోరంబోకు భూముల ఆక్రమణంలో మరింత జోష్ నింపాయ్. అదే స్థాయిలో ఇరు రాష్ట్ర ప్రజలు మరింత రెచ్చిపోతున్నారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం %ఽ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల మధ్య సరిహద్దు ప్రాంతాల్లో భూములపై కబ్జాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా తాటియాకుల గూడెం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 7లో ఉన్న కాల్వ భూములు స్థానికంగా ఉద్రిక్తతకు దారితీస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రానికి చెందిన కొందరు వ్యక్తులు ఈ భూములు తమవేనని చెబుతూ అక్రమ కట్టడాలు వేస్తున్నారని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ ఎక్కడున్నావు నుండి వచ్చి ఆక్రమణ చేస్తూ ఉంటే స్థానికులు ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. రాష్ట్రాల విభజన తరువాత స్పష్టమైన సరిహద్దు గీతలు వేయకపోవడంతో, వేసిన ప్రజలకు తెలియకపోవడంతో ఇలాంటి సమస్యలు తరచూ వస్తూనే ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. సరిహద్దు ప్రాంతంలో ఇరువు రాష్ట్రాలకు సంబంధించిన రాళ్లు వేయవలసి ఉన్నప్పటికీ అటువంటి కార్యక్రమం నేటి వరకు జరగకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. కాల్వ భూములపై క్రమంగా ఇళ్లు, షెడ్లు కట్టబడుతూ ఉండటంతో ప్రజలు రెవెన్యూ అధికారులను పలుమార్లు అప్రమత్తం చేసినప్పటికీ, అధికారులు మాత్రం నిశ్శబ్దంగా ఉండిపోతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో భూములు రేట్లు విపరీతంగా పెరగడంతో అడిగి గజాలు కూడా కట్టుకునే పరిస్థితి నెలకొంది .సరిహద్దు భూములు కాపాడే బాధ్యత రెవెన్యూ శాఖదేనని ప్రజలు గుర్తు చేస్తున్నారు. జీపీస్ సర్వేలు, సరిహద్దు గీతలు గీయడం, రికార్డులను స్పష్టంగా చూపించడం వంటి చర్యలు ఇప్పటికీ ప్రారంభం కానందున అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మా పంట పొలాలు, భూములు ఇలా రోజురోజుకూ కబ్జాలకు గురవుతుంటే ఎవరికి వారు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఎప్పుడు మేల్కొంటారు. అని ప్రాంత రైతులు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు ప్రజలు పంటల కోసం ఆధారపడే కాల్వలు క్రమంగా ఆక్రమణలకు గురవుతుండటం, మరోవైపు అధికారులు మౌనంగా ఉండిపోవడం స్థానికులలో అసహనం రేకెత్తిస్తోంది. మండల వ్యాప్తంగా ప్రజల్లో చర్చనీయాంశంగా మారిన ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకుంటారో లేదో వేసి చూడాల్సి ఉంది.

## ఎమ్మెల్యే పితాని చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



**పోడూరు, ప్రజాభూమి ప్రతినిధి**

ఆచంట నియోజకవర్గంలో దారిద్ర్య రేఖ దిగువనున్న పేద వర్గాలకు సంబంధించి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన 88 మంది బాధితులకు మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ రూ. 48,11,983/- నగదు విలువ గల చెక్కులను కొమ్ముచిక్కాల ఎమ్మెల్యే పితాని కార్యాలయంలో బాధితులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి మండల, గ్రామ అధ్యక్షులు ,ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బంది పనితీరును పర్యవేక్షించిన డా:డి.సుప్రజ

### అంగనవాడి కేంద్రాలు,హెల్త్ వెల్నెస్ సెంటర్లు పరిశీలన.



**పోడూరు, ప్రజాభూమి ప్రతినిధి**

పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీల, ప్రసవాలను ప్రోత్సహించాలని డాక్టర్ డి సుప్రజ పేర్కొన్నారు. గురువారం ఆరోగ్య సేవలు, ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన సర్వే కార్యక్రమాన్ని కొమ్ముచిక్కాల గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కొమ్ము చిక్కాల, పోలవరం గ్రామాలలో అంగనవాడి కేంద్రాలు, హెల్త్ వెల్నెస్ సెంటర్లను డాక్టర్ డి సుప్రజ సందర్శించి సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి సుప్రజ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ప్రసవమునకు ముందు ఇచ్చే వైద్య సేవలు పూర్తిగా వారికి అందేటట్లు చూడాలని తెలియజేశారు. అంతేకాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రములలో పిఎంఎస్ ఎంఎ వైద్యం సంచార చికిత్స కార్యక్రమంలో హెల్త్ వెల్నెస్ సెంటర్ నందు తరచుగా పరీక్షలు చేయించుకుని తద్వారా ప్రభుత్వం అందించే అన్ని ఆరోగ్య పథకాలు వివరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వారు ప్రసవాలకు వచ్చే విధంగా ప్రోత్సహించేటట్లు కృషి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. తదనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొమ్ముచిక్కాల గ్రామ సర్పంచ్ గొట్టుముక్కల రామకృష్ణంరాజు సిబ్బందికి పలు సలహాలను సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారులు సిహెచ్ఓ రమేష్ రెడ్డి, సత్యనారాయణ, ఎం.ఎల్ హెచ్ పి శాంతిప్రియ, ఏఎన్ఎం గీత తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జీవితం చరిత్ర నేటి యువతకు ఆదర్శం



**ప్రజా భూమి, జీలుగుమిల్లి**

స్వామి వివేకానంద జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శంగా ఉండాలని వేదులు జనార్ధన్రావు అన్నారు. భారతదేశ ఔనత్యం, దేశ సంస్కృతి, దేశ పరమ వైభవ స్థితిని, ఈ దేశ శాస్త్రీయ సాంకేతికను.. చికాగోలో 1893 సెప్టెంబర్ 11న జరిగిన ప్రపంచ సర్వమత మహాసభలలో యుగదృష్ట స్వామి వివేకానంద. వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ఉపాధ్యాయులు వేదుల జనార్ధన రావు మాట్లాడుతూ, స్వామి వివేకానందుని జీవితం, సందేశాలు.. నేటి తరానికి, విద్యార్థులకు.. స్ఫూర్తిదాయకాలని అన్నారు. నేడు వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు చికాగో లో జరిగిన సర్వమత మహా సభలలో... ప్రసంగించి, ఏటికి 132 సంవత్సరాలు అయిన సందర్భంగా, పాఠశాల ప్రధానాచార్యులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరుగగా, స్వామి వివేకానందన విగ్రహానికి.. పాఠశాల ఉపాధ్యాయులు ఉర్రింకల శివశంకర్ పుష్పమాలను వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యు శివ శంకర్,కే గౌరీ శ్రీ, వి కామేశ్వరి, వెల్ల మనోహర్ రెడ్డి, పి అమల, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పంచాయతీరాజ్ పర్యవేక్షక ఇంజనీర్ రమేష్ రమేష్

**ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి**

నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పంచాయత్ రాజ్ పర్యవేక్షక ఇంజనీర్ రమేష్ గురువారం నాడు జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, పంచాయతీ రాజ్ విభాగం ద్వారా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు. పనుల నాణ్యత, వేగం, ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అభివృద్ధిలో పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని చైర్‌పర్సన్ సూచించారు.



## ర్యాలి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.**

ఆత్రేయపురం - రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల మేరకు, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గురువారం ఉదయం ర్యాలి గ్రామం ఎస్సికాలనీ లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కూటమి నాయకులు చాలా ఉత్సాహం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ నాగేశ్వరావు, ఏరియా పెద్దలు కొత్తపేట డివిజన్ విజిలెన్స్ %డ% మోనిటరింగ్ మెంబెర్ పాలింగి రవిచంద్ర, జనసేన పార్టీ నాయకులు పెనుమాల సుధీర్, రేషన్ షాపు డీలర్ లు పాల్గొన్నారు





ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

శుక్రవారం , 12 సెప్టెంబర్, 2025

## క్షేత్రస్థాయి పర్యటనతో విద్యా బోధన

ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి



మామిడికుదురు మండలం పాసర్లపూడి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్రం టీచర్ శ్రీనివాసరావు బుధవారం వినూత్నంగా విద్యార్థులకు బోధన చేశారు. 8వ తరగతి విద్యార్థులను క్షేత్ర స్థాయి పర్యటనకు తీసుకెళ్లారు. పంటల ఉత్పత్తి యజమాన్యపు పద్ధతులు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గతంతో పాటు ప్రస్తుత పంటల విధానం సాగుపై వారికి విపులంగా విశదీకరించారు. మిశ్రమ పంటలు, కొబ్బరి సాగు అంశాలు వారికి వివరించారు.

## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎనిమిది మంది ఎంపిక

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం లో పిఠాపురం గురువారం కాకినాడలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్చరీ ఎంపికలలో పిఠాపురంలో శిక్షణ తీసుకున్నటువంటి విద్యార్థులు ఎనిమిది మంది ఎంపికయ్యారు వీరు త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి పాల్గొంటారని కోచ్ పి లక్ష్మణరావు తెలిపారు అండర్ 14 ఇండియన్ రౌండ్ బాలికల విభాగంలో కే అలేఖ్య. ఎస్కే లతీఫా. బాలుర విభాగంలో బి జయదీప్. సిహెచ్ లోహిత్. అండర్ 17 ఇండియన్ రౌండ్ బాలికల విభాగంలో కే సుహాసిని. ఎస్కె. హామీదా బాలుర భాగంలో జే ఆర్ అరుణ్. జే ఆర్ ఆదిత్య . వీరందరూ త్వరలో జరినున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఆర్చరీ పోటీలకు మనం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి పాల్గొంటారని కోచ్ పీ లక్ష్మణరావు తెలిపారు

## ఎంపీడీవోకి వినతి పత్రం అందచేత

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం ఎంపీడీవో ఆఫీస్ నందు సచివాలయం ఉద్యోగులు అందరూ కలిసి ఎంపీడీవో ఏవో ముమ్మిడి కృష్ణవేణి, డిప్యూటీ ఎంపీడీవో జవ్వాడ వెంకటసత్య రామకృష్ణకు షేక్ మహబూబ్ బాషా స్టేట్ వైస్ చైర్మన్ ఏపీవిడబ్ల్యూఎస్ఈఎజెఎసి చేతులమీదుగా వినతిపత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 1.25లక్షల మంది గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆదేశాలు తూచ తప్పకుండా పాటించడానికి మరియు క్రమశిక్షణగా విధులు నిర్వహించడానికి కంకణబద్ధులై ఉన్నాం అని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ప్రతీసారి ఇంటింటికి తిరిగి విధులు నిర్వహించడం వలన క్షేత్రస్థాయిలో తీవ్ర అవమానాలకు గురిఅవుతున్నాం, ఇంటింటికి తిరిగి నిర్వహించే సర్వేలు మరియు ఇతర పనుల నుండి విముక్తి కల్పించాలని అభ్యర్థిస్తున్నాం. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను మాతృశాఖలకు అప్పగించాలని అభ్యర్థిస్తున్నాం. సమయపాలనలేని వత్తిడితో కూడిన విధుల నుండి విముక్తి కల్పించాలని అభ్యర్థిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1.25 లక్షలమంది గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు పై సమస్యల పై తీవ్ర మనోవేదనకు గురవుతూ ఆందోళన చెందున్న నేపథ్యంలో ఉద్యోగుల మనోకాంక్షలకు అనుగుణంగా ఈరోజు నుండి 15రోజుల్లోగా పరిష్కారం చూపగలరని అభ్యర్థిస్తున్నామని, సమస్యలకు పరిష్కారం లభించని పక్షంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక తరపున ఉద్యోగుల నియమ నిబంధనలకు కట్టుబడి రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మహబూబ్ బాషా స్టేట్ వైస్ చైర్మన్ ఏపీవిడబ్ల్యూ ఎస్ఈఎజెఎసి , గంగాధర్, సునంద్, కాశి, ప్రభాకర్, ఉదయ, ఈశ్వర్, బి.పద్మ, వి.దుర్గాభవాని, పరమేశ్వరీ, ఎ.బుజ్జి ,కె.భవాని సామల, సాయి ప్రభు, జె.వి.వి. ప్రసాద్, రాజశేఖర్, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అలలు లో చిక్కుకున్నమాజీ ఎమ్మెల్యే వర్మ

ప్రజా భూమి ప్రతిదీ పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం లో యు కొత్తపల్లి మండలం ఉప్పాడ సుబ్బంపేట సముద్రపు అలలు కోతకు గురవుతున్న కుటుంబాలను పరామర్శించిన సమయంలో సముద్ర విద్యుత్కు రాకాసి అలల్లో చిక్కుకున్న మాజీ ఎమ్మెల్యే వర్మ. తదుపరి ఉప్పాడ ప్రధాన రహదారి అయిన బీచ్ రోడ్లు కూడా పరిశీలించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ వారు మాట్లాడుతూ పతి యాట సుమారు మూడు నాలుగు సార్లు కోతకి గురవడంతో ఇక్కడ ప్రజలు నష్టాని కి గురవుతున్నారని. వారి జీవన విధానం కూడా చాలా కష్టంగా ఉంటుందని

గత ప్రభుత్వ హయాంలో ఎన్నోసార్లు కోతకు గురైన పట్టించుకోలేదని వర్మ మండిపడ్డారు. మన కూటమి ప్రభుత్వం ఈ సమస్యకు తక్షణమే పరిష్కారం చూపుతుందని వర్మ స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. మత్స్య కుటుంబాలకి ఏ సమస్య వచ్చిన. తానున్నానని ఎవరు కూడా ఆధారపడవద్దని భరోసా ఇచ్చారు. జియో ట్యూబ్ లేకపోవడం వల్ల సముద్రపు రాకాసి అలలు ద్వారా అతిపెద్ద బండ రాళ్లు రోడ్డు మీదకు రావడంతో వాహనదారులు స్థానిక ప్రజలు. ఆందోళనకు గురవుతున్నారు. అక్షనమే జియో ట్యూబ్ కూడా ఏర్పాటు చెయ్యాలని స్థానికులు కోరడం జరిగినది.



## 15 నుండి నెల రోజులు పాటుగా పశువులకు టీకాల కార్యక్రమం

### :కలెక్టర్ మహేష్ కుమార్



ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి

ఈనెల 15 నుండి అక్టోబర్ 15 వరకు నెల రోజులపాటు గాలికుంటు వ్యాధి సోకకుం డా ప్రతీ రైతు తమ పశు వులకు నివారణ టీకా లను అందించి, పూర్తి స్థాయిలో వ్యాధిని అరికట్టి, పశు సంర క్షణ పై రైతులకు అవగాహ న కల్పించాలని జిల్లా కలెక్ట ర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారుగురువారం స్థానిక కలెక్టరేట్ నందు పశుసం వర్ధక శాఖ అధికా రులతో కలిసి గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమానికి సంబం ధించిన ప్రచార పత్రికను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సకాలంలో టీకాలు వేస్తూ పశు వ్యాధులను నియం త్రించాలన్నారు పశు సంప దను పెంచడంతో పాటు వాటి ఆరోగ్య పరిరక్షణకు పశు వైద్య సిబ్బంది నిత్యం అందు బాటులో ఉంటూ రైతులకు సలహాలు సూచ నలు ఇవ్వాలన్నారు. జాతీ య పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా ఈనెల 15వ తేదీ సోమవారం నుండి నెల రోజుల పాటు పశువులకు గాలి కుంటు వ్యాధి వ్యాధి నిరోధక టీకాల కార్యక్ర మం జరగనున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని నిర్దేశించిన గడువు లోగా పూర్తిచే సేందుకు చొరవ చూపాల న్నారు. నాలుగు నెలల వయసు దాటిన పశువు లకు తప్పని సరిగా గాలికుంటువ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు.

వ్యాధి వలన పాల ఉత్పత్తి, పని సామర్థ్యం తగ్గి, రైతుకు ఆర్థిక నష్టం, పాలు త్రాగే దూడల లో మరణాలు సంభవిస్తాయన్నారు. ప్రస్తుతం జిల్లాలో గాలి కుంటువ్యాధి నిరోధక డోస్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ హాబిటేషన్లలో ఈ టీకాలు వేసేందుకు బృందాలను ఏర్పాటుచేయడం జరిగిం దని. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ పశు సంవర్ధక శాఖ అధికారుల ను ఆదేశించారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థ వం తంగా నిర్వహించి పశువుల ఆరోగ్యాన్ని కాపాడుతూ పరిరక్షణ కొరకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి కె వెంకట్రావు, సహాయ సంచా లకులు ఎల్ విజయ రెడ్డి పశువైద్యాధికారులు డాక్టర్ డి మాధవి ఎం నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి

### జిల్లా రవాణా అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు

ప్రజా భూమి, అమలాపురం ప్రతినిధి




మలికిపురం, సఖినేటిపల్లి మండలాల వినియోగదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మలికిపురం డిగ్రీ కాలేజీలో వినియోగదారులు హక్కులు, రోడ్డు భద్రత ప్రమాణాలు గూర్చి విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సంఘ అధ్యక్షులు మాలే శ్రీనివాస నగేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు సేవలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా రవాణా అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్డు భద్రతా ప్రమాణాలు, నిబంధనలను అందరూ పాటించడం వలన మన ప్రాణాలు ఇతరుల ప్రాణాలు కాపాడవచ్చు అని ఆయన అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరని, వేగ పరిమితులు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని 18 సంవత్సరాలు దాటిన ప్రతి విద్యార్థి, సారధి డాట్. పరివాహన్ డాట్ .జివో వి డాట్. ఇన్ సైట్ లో స్లాట్ బుక్ చేసుకుని లెర్నింగ్ లైసెన్స్ టెస్ట్ కి హాజరు కావాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతూ తనిఖీల్లో ఏ విద్యార్థి పట్టుబడినా వారి తల్లిదండ్రులను తమ కార్యాలయానికి పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తామని అన్నారు. మార్పు రాకపోతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిబంధనలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కో కో ఫెడ్ చైర్మన్ అరిగెల బలరామమూర్తి, కార్యదర్శి ఆదిత్య కిరణ్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ నల్లి ఆనందమహాని, కోళ్ల వేణు ప్రసాద్, గడ్డం తులసి భాస్కర్, ఎంఈఓ లు విజయ శ్రీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయం ఎమ్మెల్యే సత్య ప్రభ...

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



నేపాల్ దేశంలో నేతల అవినీతి వ్యతిరేకంగా అక్కడి యువతరం “జెన్ జడ్” పేరిట చేపట్టిన ఉద్యమం అల్లర్లకు దారి తీయడం వల్ల 215 మంది తెలుగువారు ఆ దేశంలో చిక్కుకుపోయారు. ఈ పరిస్థితిలో నేపాల్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తక్షణ చర్యలు చేపట్టడం అభినందనీయమైన విషయం. ఎప్పుడూ ప్రజల పక్షాన్నే నిలిచే లోకేష్ గారు అనంతపురం జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన “సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్” కార్యక్రమానికి హాజరుకాకుండా, ప్రజల ప్రాణాల కాపాడటమే ప్రధాన లక్ష్యంగా, నేపాల్‌లో చిక్కుకున్న బాధితుల కోసం సమగ్ర చర్యలు ప్రారంభించారు. నాయకులు మాటల్లో కాదు, చేతల్లో చూపించాలనే ఆయన సంకల్పానికి ఇది స్పష్టమైన ఉదాహరణ. నేపాల్‌లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.. తక్షణ సహాయం అందించేందుకు హెల్ప్ లైన్ , ఆహారం, నీరు, వైద్య సదుపాయాలు వంటి సహాయక చర్యలు చేపట్టారు. ఇతర అవసరాల కోసం స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రతి బాధితుడిని సురక్షితంగా స్వగ్రామాలకు రప్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగింది . నేపాల్‌లో ప్రస్తుతం చిక్కుకుపోయిన 215 మంది తెలుగు ప్రజల భద్రత విషయంలో నారా లోకేష్ తీసుకుంటున్న చర్యలను అందరూ ప్రశంసిస్తున్నారు... రాష్ట్ర ప్రభుత్వం తరపున, ఆయన చేపట్టిన చర్యలు పరిపాలనా బాధ్యతతో పాటు, మానవత్వానికి కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయి అంటున్నారు. ప్రజల కోసం తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని ,

ఎక్కడైనా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పౌరులకు అండగా నిలుస్తానని, తాను మాటలతో కాదు, చేతలతో ప్రజలకు తోడుగా ఉంటానని మరోసారి లోకేష్ నిరూపించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం తక్షణం స్పందించిన తీరు, చేపట్టిన చర్యలు వారి ఉత్తమ నాయకత్వానికి ఉదాహరణగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా, నేపాల్‌లో చిక్కుకున్న బాధితులకు అండగా నిలిచిన నారా లోకేష్ ని, అలాగే సహాయక చర్యల్లో భాగస్వాములైన అధికారులను, స్వచ్ఛందంగా ముందుకొచ్చిన ప్రతి ఒక్కరిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

## సచివాలయ ఉద్యోగుల సమస్యలను 15 రోజుల్లోగా పరిష్కరించాలి



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఆంధ్ర ప్రదేశ్ విలేజ్ వార్డ్ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏపీ విడబ్ల్యూఎస్ ఇ జేఏసీ) రాష్ట్ర అధ్యక్షులు జానీ పాశ, జనరల్ సెక్రెటరీ విప్పర్తి నిఖిల్ క్రిష్ణ, కన్వీనర్ షేక్ అబ్దుల్ రజాక్ పిలుపు మేరకు సచివాలయ ఉద్యోగుల సమస్యలు పదిహేను రోజులు లోపు పరిష్కారం కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి తెలియజేస్తూ ఈరోజు ఏలేశ్వరం మండలం ఎంపీడీవో కి మున్సిపల్ కమిషనర్ కి రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం వైస్ ప్రెసిడెంట్ నిఖిల్, ట్రెజరర్ మూర్తి, గీత, బాబీ, బాలమణి సత్య, శ్రీను, వివిధ శాఖల సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేలంగి, పెద్ద మల్లాపురం గిరిజన గ్రామాలకు నేడే ఆర్టీసీ బస్సు సేవ ప్రారంభం...

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



దశాబ్దాల కాలంగా అభివృద్ధి వెలుగును తాకని మారుమూల ప్రాంతంగా మిగిలి పోయిన వేలంగి, పెద్ద మల్లాపురం గిరిజన గ్రామాల ప్రజలు ఒక గొప్ప విజయాన్ని సాధించారు. ప్రభుత్వాలు మారినా, నాయకులు మారినా దశాబ్దరకాలంగా వారి తలరాత మాత్రం మారలేదు. ఆయా గ్రామాలకు ఆర్టీసీ బస్సు సేవ వచ్చి, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు చేరువ కావాలని వారు కలలు కన్నారు. అనేకసార్లు అభ్యర్థనలు, వినతిపత్రాలు, ప్రజల నిరీక్షణల మధ్య కాలం గడిచిపోయింది. అయితే, వారి కలకు ఒక రూపం ఇవ్వగలిగింది ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. గిరిజన గ్రామాల ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకున్న ఎమ్మెల్యే సత్యప్రభ ఆర్టీసీ అధికారులతో మాట్లాడి , విజయం సాధించారు . దశాబ్దాలుగా వెనుకబడిన ఈ ప్రాంతాలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేశారు. ఆమె తపనతో, శ్రద్ధతో, ప్రభుత్వ స్థాయిలో చేసిన ప్రయత్నాల వల్లే ఇప్పుడు ఆ కల సాకారమైంది. ఏపీఎస్ఆర్టీసీ సెప్టెంబర్ 12 నుండి వేలంగి, పెద్ద మల్లాపురం గ్రామాలకు బస్సు సేవను ప్రారంభిస్తామని అధికారికంగా ప్రకటించింది. ఇది కేవలం రవాణా సౌకర్యమే కాదు, విద్యార్థులకు పాఠశాలలు, ఉద్యోగులకు కార్యాలయాలు, రోగులకు ఆసుపత్రులు, రైతులకు మార్కెట్లు చేరువ కావడానికి మార్గంగా మారనుంది. గ్రామాల ప్రజలు ఈ నిర్ణయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నారు. “ఎంతో కాలంగా ఎదురుచూశాం, ఇప్పుడు మా పిల్లల చదువు కోసం, వైద్యానికి, రోజువారీ అవసరాలకు ఇది ఎంతో ఉపకరిస్తోంది” అంటూ గిరిజనులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే సత్యప్రభకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆమె ప్రజల కోసం తీసుకున్న బాధ్యతను ప్రశంసిస్తున్నారు. ఈ బస్సు సేవ ద్వారా గిరిజన ప్రాంతాల్లో సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుచుకోనున్నాయి. విద్య, ఆరోగ్యం, వ్యాపారాలు, ప్రభుత్వ సేవల అందుబాటులో మార్పును తీసుకొచ్చే ఇది ఒక చారిత్రాత్మక అడుగు అని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

## ఏలేశ్వరం లోని శ్రీనివాస్ నగర్ లో గణపతి నవరాత్రుల భారీ అన్న సమారాధన

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణంలోని లింగంపర్తి రోడ్డులో గల శ్రీనివాస నగర్ లో, భారత్ గ్యాస్ వెనుక వైపు రోడ్డులో గణపతి నవరాత్రి రెండవ వార్షికోత్సవం సందర్భంగా గణపతి మండపం వద్ద గణపతి కమిటీ భక్తుల సహాయ సహకారాలతో భారీ అన్న సమారాధనను గురువారం నిర్వహించారు. కమిటీ వారు ఇచ్చిన అన్నప్రసాద స్వీకరణకు వచ్చిన భక్తులకు, ఆడవారికి వేరేగా, అలాగే మగవారికి వేరుగా, బఫే పద్ధతిలో అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిలబడి తినలేని భక్తులకు కుర్చీలను సైతం ఏర్పాటు చేసి సహకరించారు. ఈ సంవత్సరం జరిగిన గణపతి నవరాత్రుల అన్న సమారాధనలలో, ఇంచుమించుగా చివరిది అయిన ఈ అన్న సమారాధనకు భక్తులు వందలాదిగా తరలివచ్చారు. కమిటీ వారు ఏర్పాటు చేసిన రుచికరమైన వంటలను, భక్తితో తృప్తిగా ఆరగించి, ఆ వరసిద్ధి వినాయకునికి మనసారా నమస్కరించుకొని వెళ్లారు. ఈ కార్యక్రమానికి ఏలేశ్వరం పట్టణంలో ఉన్న భక్తులతో పాటు నాయకులు, జర్నలిస్టులు ప్రయాణికులు పాల్గొని విజయవంతం చేశారు.



## కొత్తపేట నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శిగా దిడ్ల సురేష్

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆత్రేయపురం - కొత్తపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం అయిన టిఎన్ఎస్ఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి, 62 వ బూత్ కన్వీనర్ గా దిడ్ల సురేష్ ను ఎన్నికచేస్తూ పార్టీ అధిష్టానం తెలిపింది. ఈ సందర్భంగా గ్రామ పార్టీ నాయకులు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## భావన అనే యువతిపై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### ఏపీ రైతు కూలి సంఘం రాష్ట్ర నేత కర్నాకుల డిమాండ్

ప్రజాభూమి, జగ్గంపేట

తూర్పుగోదావరి జిల్లా గోకవరంలో 16 సంవత్సరాలు వయస్సు కలిగిన భావన అనే అమ్మాయి పై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు జగ్గంపేట మండలం రామవరం గ్రామపంచాయతీ రంగవల్లి నగర్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం గోకవరంలో ఒక దళిత కుటుంబానికి చెందిన భావన అనే అమ్మాయిని గాంధీ, కిరణ్ అనే అబ్బాయిలు ప్రేమ పేరుతో మోసం చేసి ఆ అమ్మాయిని బంధించి, అతి కిరాతకంగా కొట్టి అత్యాచారం చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. అత్యాచారం చేసిన ఇద్దరు తో పాటు ఇంకో ముగ్గురు ఉన్నట్టు సమాచారం ఉందని వారిని కూడా పోలీసు వారు అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభం శుభం తెలియని చిన్న పిల్లల పైన, మహిళల పైన, విద్యార్థినుల పైన అనేక విధాలుగా అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని, ఈ అత్యాచారాలను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. అరెస్ట్




చేసిన దుండగులను రిమాండ్ కు పంపించకుండా పోలీసు వారు కాలయాపన చేస్తున్నారని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి కేసుని పక్కదోవ పట్టిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. తక్షణమే గాంధీ, కిరణ్ ను కాకుండా ఇంకా ఎవరైతే ముగ్గురు ఉన్నారో వారిని కూడా అరెస్టు చేసి, విచారణ చేపట్టి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోమరాజు ,శివ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శుక్రవారం , 12 సెప్టెంబర్, 2025


## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర పురోగతి పై సమీక్ష




ప్రజాభూమి,గుంతకల్లు ప్రతినిధి:

స్వర్ణాంధ్ర – స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం పై గుంతకల్లులో జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసరు డాక్టర్ యుగంధర్ సమీక్షించారు. ఈ మేరకు బుధవారం భాగ్యనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరు, రికార్డుల నిర్వహణ, రోగులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ప్రధానంగా స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించిన పురోగతి, దాని అమలును ఆయన నిశితంగా పరిశీలించారు. పట్టణ ఆరోగ్య కేంద్రం పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి వైద్యులు, సిబ్బందితో మాట్లాడిన డాక్టర్ యుగంధర్ ప్రజల్లో క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ విషయంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు. హాజరు పట్టిక తో పాటు, ఇతర ముఖ్యమైన రికార్డులను కూడా ఆయన పరిశీలించారు. పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది పనితీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ప్రజలకు నిరంతరం మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ తనిఖీలో గుంతకల్లు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి పీపీ యూనిట్ వైద్యులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత పాల్గొన్నారు. అలాగే పట్టణ ఆరోగ్య కేంద్రం తిలక్ నగర్ సత్య నారాయణపేటను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైఎస్ సంజీవ్, ఫార్మసీ ఆఫీసర్లు, స్టాఫ్ నర్స్ లు, ల్యాబ్ టెక్నీషియన్ యం ఓ అసిస్టెంట్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి

**- రాష్ట్ర బూత్ కమిటీ విభాగం సంయుక్త కార్యదర్శి వరుణ్ రెడ్డి**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని రాష్ట్ర బూత్ కమిటీ విభాగం సంయుక్త కార్యదర్శి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ హిందూపురం పురపాలక సంఘం కొల్లకుంటకు చెందిన వరుణ్ రెడ్డిని రాష్ట్ర బూత్ కమిటీ సంయుక్త కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా గురువారం పార్టీ కార్యాలయంలో వరుణ్ రెడ్డి నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వేణు రెడ్డికి, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, ఇతర కౌన్సిలర్లకు మిఠాయిలను పంచి తన ఎంపికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎంపికైన వరుణ్ రెడ్డిని వేణు రెడ్డి ఇతర నాయకులు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

## ఘనంగా కృష్ణంరాజు వర్ధంతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తెలుగు చలనచిత్ర పరిశ్రమ లో తనదైన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న దివంగత నటుడు కృష్ణంరాజు వర్ధంతిని అభిమాన సంఘం అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వెంకటేష్ రెడ్డి మాట్లాడుతూ, కృష్ణంరాజు సినిమాల ద్వారానే కాకుండా వ్యక్తిగతంగా ఎంతో మందికి సహాయ సహకారాలను అందించారన్నారు. ఆయన స్ఫూర్తితో తాము కూడా కృష్ణంరాజుగారిని స్మరించుకుంటూ సేవా కార్యక్రమాలను చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు అభిమానులు పాల్గొన్నారు.

## అనంతలో రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక పోటీలు

**-కలెక్టర్ ను ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక పోటీలను అనంతపురం లో నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట రాజేష్ తెలిపారు. ఈ మేరకు గురువారం సంబంధిత పోటీలకు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్, సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి సూర్యనారాయణ రెడ్డి లను ఆహ్వానించారు. ఉమ్మడి అనంతపురము జిల్లాలో జరుగుతున్న 7వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక పోటీలు -2025 గురించి ఉన్నతాధికారులకు వివరించగా ఇందుకు జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి సానుకూలంగా స్పందించి ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగే రెవెన్యూ క్రీడా పోటీ లకు తమ సహకారం అందిస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుమధు నాయక్, కార్యదర్శి మైనుద్దీన్, డివిజన్ కార్యదర్శి యస్వంత్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు తలారి పెద్దయ్య, కార్య నిర్వహణ కార్యదర్శి ప్రసాద్, అనంతపురం కార్యదర్శి నారాయణ స్వామి, గుంతకల్ అధ్యక్ష, కార్యదర్శులు రాజ్ కుమార్, ఆది, నాగేంద్ర, అక్రమ్, షాకీర్ పాల్గొన్నారు.



## యుటిఎఫ్ 'రణభేరి' కరపత్రాలు విడుదల

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



ఆర్థిక విద్యారంగ సమస్యలపై ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఈనెల 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన రణభేరి కార్యక్రమానికి సంబంధించి యుటిఎఫ్ గుంతకల్లు శాఖ ఆధ్వర్యంలో గురువారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమం పట్టణంలోని సరోజినీ నాయుడు మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎం. రాఘవేంద్ర మాట్లాడుతూ రణభేరి కార్యక్రమం 2025 సెప్టెంబరు 15వ తేదీ నుండి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఐదు దళాలుగా పర్యటించి ఉపాధ్యాయులను ఉద్యమానికి సిద్ధం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. సెప్టెంబరు 25న విజయవాడలో బహిరంగ సభ నిర్వహించి సమస్యల పరిష్కారానికై ప్రభుత్వానికి అల్టిమేటం ఇవ్వడం ద్వారా రణభేరి మోగించాలని నిర్ణయించిందన్నారు. 12వ పిఆర్సి కమిషనర్ను వెంటనే నియమించాలని,డిఏలు విడుదల చేయాలని, బకాయిలు చెల్లించాలని,సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, ఉపాధ్యాయులకు బోధనేతల పనుల నుండి విముక్తి కలిగించాలని, పాఠశాలల్లో ఒత్తిడి లేకుండా పనిచేసే వాతావరణం కల్పించాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ ద్వారా ప్రమోషన్లు కల్పించాలన్న డిమాండ్లతో ఈ కార్యక్రమం సాగుతుందన్నారు. రణభేరి జాతలో భాగంగా అనంతపురం జిల్లాలో రెండవ రోజు సెప్టెంబరు 16వ తేదీన గుంతకల్లు నుండి ప్రారంభమై వజ్రకరూరు, ఉరవకొండ , కనేకల్, రాయదుర్గం, కళ్యాణదుర్గం, అనంతపురంతో ముగుస్తుందన్నారు. ఈ బైక్ జాత కార్యక్రమానికి ఎక్కువ మంది హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో రాజ్ కుమార్, రామాంజనేయులు, సీనియర్ యుటిఎఫ్ నాయకులు శంకరయ్య, రవిబాబు, రామ్మోహన్ , రేవన సిద్దయ్య, శంకర్ నాయక్ , రవి ప్రసాద్ గుంతకల్లు రూరల్ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కల్పన, గిరిబాబు, గుంతకల్లు అర్బన్ శాఖ నాయకులు రమేష్, అబ్దుల్ రఫీ, ఎల్లన్న, సుధాకర్ తిమ్మారెడ్డి, జయదుర్గ, లావణ్య, కస్తూరి చిన్న రంగన్న, విశ్వేశ్వర బాబు చిరంజీవి, ఇమ్మానియల్ పెన్నయ్య , గురునాథ్, చంద్రరావు, రాజు తులసి, విజయ ప్రశాంతి , రాజశేఖర్, మురళి కృష్ణ తదితరులు హాజరయ్యారు.

## గుర్తు తెలియని మహిళా మృతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండలం అప్పలకుంట గ్రామంలో గురువారం గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని స్థానికులు గ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలన చేసి, కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా సిఐ వివరాలు వెల్లడిస్తూ మృతి చెందిన మహిళ సుమారు 40 నుంచి 50 సంవత్సరాలు ఉంటుందని, ఈ మీ వివరాలు తెలిసిన వ్యక్తులు పోలీసులకు సమాచారం అందించాలన్నారు

## ఘనంగా మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

వైసిపి నేత, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం వైసిపి పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం దీపిక వేణు రెడ్డి మాట్లాడుతూ, తమ నేత మిథున్ రెడ్డి అక్రమ కేసులతో అరెస్టు కావడం జరిగిందని, దేవుని ఆశీస్సులతో త్వరలో కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు షాజియా, మల్లికార్జున, నాయకులు నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, ఆంజనప్ప, డాక్టర్ నాగేంద్ర కుమార్, అతావుల్లా, మింటూ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సభ సక్సెస్ ను జీర్ణించుకోలేకపోతున్నారు

### అందుకే ఖాళీ కుర్చీలంటూ వైసీపీ నాయకులు ప్రచారాలు చేస్తున్నారు

### వైసీపీకి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కౌంటర్

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభ సక్సెస్ కావడంతో వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సభ విజయవంతమైన నేపథ్యంలో గురువారం ఆయన పార్టీ నాయకులతో కలసి కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, విశాఖ ఉత్తరం శాసనసభ్యులు విష్ణుకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, సూపర్ సిక్స్ సభకు తాము అనుకున్న దానికన్నా ఎక్కువగా జనం వచ్చారన్నారు. ఈ సభను ఇంత విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం జిల్లాలో గడిచిన ఎన్నికల్లో 14 స్థానాలకు 14 స్థానాలు గెలిచామని, అప్పుడు ఎన్నికల్లో సత్తా చాటి ఇప్పుడు ఇచ్చిన హామీలు నెరవేర్చి జిల్లాలో తెలుగుదేశం బలం ఎలా ఉందో చూపించామన్నారు. ఈ సభ విజయవంతం అవడం జీర్ణించుకోలేక.. బలవంతంగా జనాన్ని తరలించామని వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఖాళీ కుర్చీలు కనిపిస్తున్నాయని అంటున్న నాయకులు ఒక్కసారి సభ ప్రాంగణం వద్దకు వచ్చి ఉంటే జనం ఏ విధంగా వచ్చారన్నది కనిపించేదన్నారు. వాస్తవంగా ఈ సభలో జనం పట్టక రోడ్లపై వేల సంఖ్యలో ఉన్నారని గుర్తు చేశారు. కొన్ని చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యి జనం రాలేకపోయారన్నారు. మా సభ గురించి మాట్లాడే ముందు మీ పార్టీ ఉనికి ఎక్కడ ఉందో ఒకసారి చూసుకోవాలని వైసీపీ నాయకులకు కౌంటర్ ఇచ్చారు. ఈ సభకు జనం తరలి రాకుండా చేసిన కుట్రలు పని చేయలేదన్నారు. ఈ సభ వేదికగా మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాపై ప్రేమను చాటుకున్నారని, జిల్లా అభివృద్ధికి ఒక బ్లూప్రింట్ రెడీ చేసామని చెప్పారన్నారు. ఇందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్




రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులను నిరసిస్తూ గురువారం తహసీల్దార్. కార్యాలయం ముందు ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేసి, తహసీల్దార్ వెంకటేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో 10 ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో ప్రభుత్వం తీసుకున్న వైద్య కళాశాలల పీపీపీ విధాన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. పీపీపీ విధానం అమలు చేస్తే వందలాది మంది ప్రతిభ గల విద్యార్థులకుఎంబీబీఎస్ విద్య దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 17 వైద్య కళాశా లల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తే అప్పటి సీఎం జగన్మోహరెడ్డి 14 వైద్య కళాశాలలకు శంకుస్థాపన చేశారన్నారు. రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, విజయనగరం జిల్లాల్లో గత విద్యా సంవత్సరంలో కళాశాలలను ప్రారంభించారన్నారు. జగన్ ప్రభుత్వం 107, 108 ఉత్తర్వులు తీసుకువచ్చి నూతన మెడికల్ కళాశాలల్లో 50 శాతం ఎంబీబీఎస్ సీట్లను బీ, సీ కేటగిరీలుగా విభజించి... దీ–కేటగిరీ రూ.12 లక్షలకు, సీ– కేటగిరికి రూ.25 లక్షల కు విక్రయించడం వల్ల అనేకమంది పేద ప్రతిభా విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతున్నారని వాపోయారు. కూటమి ప్రభుత్వంలో కీలక నేతగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గతంలో తన సొంత నియోజకవర్గం మంగళగిరిలో జరిగిన యువగళం పాదయాత్రలో తాము అధికారంలోకి వచ్చాక 107, 108 ఉత్తర్వులను 100 రోజుల్లోనే రద్దు చేసి వైద్య కళాశాలలను నూరుశాతం ప్రభుత్వ కళాశాలలుగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక పీపీపీ విధానాన్ని తీసుకొచ్చి వైద్య కళాశాలలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. దీనివల్ల కేవలం నష్టపోయేది విద్యార్థులు మాత్రమే కాదని, అనేకమంది పేద వర్గాల ప్రజలు కూడా ఉచిత వైద్యానికి దూరమవుతారన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీపీపీ విధానం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని తక్షణమే వెనక్కు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలు, విద్యార్థుల్లోకి తీసుకెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ సిపి పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, హిందూపురం ట్రేడ్ యూనియన్ నాయకులు అమానుల్లా, పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షులు బాబావలి, ఎన్ యు సి ఐ నాయకుల రంగనాయకులు, దళిత సమైక్య నాయకులు నారాయణ, ఊటుకూరు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ ఏడి గా సిహెచ్ పురుషోత్తం

ప్రజాభూమి ప్రతినిధి,పుట్టపర్తి



జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులుగా సిహెచ్.పురుషోత్తం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నంద్యాల జిల్లా డీఐపీఆర్వోగా పని చేస్తూ సహాయ సంచాలకులుగా జిల్లాకు వచ్చారు. ఏడి గా బాధ్యతలను స్వీకరించిన సిహెచ్ పురుషోత్తం కు సమాచారశాఖ అధికారులు, సిబ్బంది శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళేటట్లుగా ప్రచారం చేయాలని కోరారు. సిబ్బంది అంతా పరస్పరం సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో పాత్రికేయుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు.అంతకు ముందుగా డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతిపై నెల్లూరు జిల్లాకు బదిలీ అయి వెళ్తున్న పి.వేణుగోపాల్ రెడ్డి ని సమాచార శాఖ సిబ్బంది ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఏఈఐఈ ఎం.రామాంజనేయులు, డివిజనల్ పిఆర్వో డి మస్తాన్ సాహెబ్, సమాచార శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏడిని మర్యాద పూర్వకంగా కలిసిన (జాప్) యూనియన్ నాయకులు.

ప్రజాభూమి ప్రతినిధి,పుట్టపర్తి :



శ్రీ సత్య సాయి జిల్లా నూతన ఏడిగా పదవి బాధ్యతలు చేపట్టిన సి హెచ్ పురుషోత్తం లను( జాప్) జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వారికి దుశ్యాలతో మెమేంటోల తో సత్కరించారు అలాగే బదిలీపై వెళ్తున్న వేణుగోపాల్ రెడ్డిని సత్కరించడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్ట్ సమస్యలు పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ నాయకులు (జాప్ ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి, పుట్టపర్తి సమాచారం ఎడిటర్ గోగుల చక్రపాణి , శ్రీ సత్య సాయి జిల్లా జిల్లా అధ్యక్షులు సద్దల ఆది నారాయణ,జర్నలిస్ట్ ధర్మవరం డివిజన్ అధ్యక్షులు దాసరి సురేష్, ఉపాధ్యక్షుడు చిరంజీవి, సెక్రెటరీ మాలగుండ్ల శ్రీనివాసులు, రిటైర్డ్ ఆఫీస్ సిబ్బంది జి. రామన్న అమ్మినేని రాజేంద్రప్రసాద్ ,జి వెంకటేష్, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీలకు ఎన్.ఎస్.పి.ఆర్. విద్యార్థినిలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్వహించిన జిల్లా స్థాయి ఐదు కిలోమీటర్ల పరుగు పందెం పోటీల్లో పట్టణంలోని ఎన్.ఎస్.పి. ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు రాధిక, పల్లవి లు రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. ఈ విద్యార్థినిలను కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హెచ్ఐవి ఎయిడ్స్ వల్ల కలిగే దుష్ప్రరిణామాలపై విద్యార్థి యువతలో అవగాహన కల్పించి, తద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు నిర్వహించిన ఈ పరుగు పోటీలలో గ్రామీణ ప్రాంతాల నుండి, సామాన్య కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులే ఉత్సాహంగా పాల్గొంటూ పట్టుదలతో లక్ష్యం వైపు దూసుకెళ్లడం అభినందనీయమన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో రెండింటిలోనూ నిలిచి, పది వేలు, ఏడు వేలు రూపాయల నగదు బహుమతి పొంది, విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కళాశాల తృతీయ సంవత్సర బీకామ్ విద్యార్థి పి. రాధిక, ద్వితీయ సంవత్సర బీ.కామ్ విద్యార్థి యు. పల్లవి లను ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. వెంకటేసులు, యన్.యస్.యస్ పి.ఓ. రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బి.నరసింహులు, ఫిజికల్ డైరెక్టర్ విజయలక్ష్మి, సిబ్బంది విజేతలను అభినందించారు.

## డంపింగ్ యార్డులోయంత్రాలను పరిశీలించిన చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణ పరిధిలోని మోతుకపల్లిలో ఉన్న పురపాలక సంఘ డంపింగ్ యార్డులో చెత్తను రీసైక్లింగ్ ద్వారా ఎరువులు తయారు చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జునలు రీసైక్లింగ్ చేస్తున్న యంత్రాలతో పాటు పనులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ తో ఇప్పటి వరకు పనులు బాగా చేస్తున్నారని, ఇకపై కూడా పనులు పారదర్శకంగా చేసి వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ, గత కొంతకాలంగా పట్టణంలో సేకరించిన చెత్త మొత్తం మోతుకపల్లి వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ చెత్త మొత్తం పేరుకుపోయి దుర్గంధంగా మారి, ఆ ప్రాంతం ప్రజలకు దుర్వాసన వెదజల్లుతోందని, ఈ డంపింగ్ యార్డ్ లో పేరుకుపోయిన తడి, పొడి చెత్త తో పాటు ఇనుము, విద్యుత్ సంబంధించిన వస్తువులను వేరుచేసి చెత్త యంత్రాల ద్వారా వేరు చేయడం జరుగుతుందని తెలిపారు.వేరు చేసిన చెత్తను రీసైక్లింగ్ ద్వారా ఎరువుగా తయారు చేయడం జరుగుతుందని చెప్పారు. డంపింగ్ యార్డ్ లో మొత్తం చెత్తను రీసైక్లింగ్ ద్వారా శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు సైతం పారిశుద్ధ్య కార్మికులకు అందించే చెత్తను తడి, పొడి వేరు ఇచ్చి పురపాలక సంఘానికి సహకరించాలని కోరారు. ఈ పరిశీలనలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దస్తగిరి, ఏఈ జనార్ధన్, కౌన్సిలర్ రాఘవేంద్ర, టిడిపి నాయకులు చంద్రమోహన్ యాదవ్, హరీష్ కుమార్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన రాష్ట్ర నూర్ భాషా దూదేకుల సంఘం చైర్మన్

ప్రజాభూమి, పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర నూర్ భాషా దూదేకుల సంఘం చైర్మన్ ఓతూరు రసూల్ తాడేపల్లిలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో కలసి పలు సమస్యలపై ఆయనకువినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలో పార్టీలో తీసుకోవ లసిన కార్యాచరణలపై ఆయన మాజీ ముఖ్యమం త్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. పార్టీలోని లోటుపాట్లను ఆయనకు వివరించారు. దీంతో ఆయన ఆప్యాయంగా పలకరించి వినతిపత్రాన్ని తీసుకోవడం జరిగిందన్నారు.

## వాహనదారులు లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలి ట్రాఫిక్ సిఐ హాజీవలి



ప్రజాభూమి, పులివెందుల

వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్సు తప్పని సరిగా కలిగి ఉండాలని ట్రాఫిక్ సిఐ హాజీవలి అన్నారు. గురువారం పట్టణంలోని పూలంగళ్ల సెంటర్లో వాహనాలను పనికి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా లైసెన్సులు లేని వాహన దారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన దారులు ఇంటి నుండి బయటికి వచ్చేటప్పుడు లైసెన్సులు, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. చిన్నపిల్లల కు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదు అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ సర్వీస్ పరిక్షలపై అవగాహన

### - కెరిర్ లక్ష్యాలపై దృష్టి పెట్టండి- డైరెక్టర్ కుమారస్వామిగుప్తా




ప్రజాభూమి, వేంపల్లె

ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో గేట్, క్యాట్, జీమ్యాట్ ఇంజనీరింగ్ సర్వీస్ పరిక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం ట్రిపుల్ ఐటి పోటీ పరిక్షల విభాగం అధికారి డా.కోనప్ప ఆధ్వర్యంలో కెరియర్ డెవలప్మెంట్ సహకారం, ప్రముఖ అంతర్జాల విద్యా వేదిక ఫిజిక్స్ వారిచే సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ భవిష్యత్ కెరీర్ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఫిజిక్స్ వాలా విద్యా సంస్థల అధ్యాపకులు ఆధార్ఫ్ రషీద్, రతన్ లు విధ్యార్థులకు అవసరమైన సలహాలు సూచనలు చేశారు. ట్రిపుల్ ఐటీ ఏఓ రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, ప్లేస్మెంట్ అధికారి సుందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఇఓగా నాగభూషణం రెడ్డి

### - పలువురు శాలువతో సత్కారం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక గ్రామ పంచాయతీ ఇఓగా నాగభూషణం రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారిణి రాజ్యలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖులు శాలువ కప్పి ఇఓ నాగభూషణం రెడ్డి కీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇఓ మాట్లాడుతూ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, వార్డు సభ్యులు, అన్ని పార్టీల నాయకులు, ప్రజల సహకారంతో వేంపల్లె ని స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. పంచాయతీలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2003- డీఎస్ సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ను పునరుద్ధరించాలి

ప్రజాభూమి, పులివెందుల

డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరం, ఆంధ్రప్రదేశ్ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 అనుస రించి 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు(7361 మంది), పోలీసులు(1821), గ్రూప్ 1 -గ్రూప్ 2 ఉద్యోగులకు(1800) పాత పెన్షన్ సాధనకై మహా నిరసన కార్యక్రమంలో భాగంగా పులివెందుల తాలూకా కేంద్రం నందు 2003- డీఎస్సీ ఉపాధ్యా యులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు జిల్లా కన్వీనర్ బండి నాగేశ్వరెడ్డి, ఏపీ ఎన్జీవో పులివెందుల అధ్యక్షుడు జగన్నాథ్ రెడ్డి, ఉపాధ్యా యులు శివ శంకర్ రెడ్డి, నంద్యాల శ్రీనివాసరెడ్డి, విజయ వర్ధన్ రెడ్డి, పెద్ద రెడ్డి ,విశ్వనాథరెడ్డి, రాఘవేంద్రమ్మ నల్ల బ్యాడ్జిలు ధరించి తహశీల్దార్ కార్యాలయం వద్ద మహా నిరసన కార్యక్రమం గురువారం చేపట్టారు. అనంతరం తాసిల్దార్ నజీర్ అహ్మద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బండి నాగేశ్వరెడ్డి, మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ లోతేది 01-09-2004 కు ముందు సిపిఎస్ విధానంలో కొనసాగుతున్న సుమారు 11000 మంది ఉద్యోగ, ఉపాధ్యాయు లకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.



## పులివెందుల మెడికల్ కాలేజీని ప్రైవేట్ పరం చేయడం శోచనీయం

### సంపద సృష్టి అంటే ఇదేనా?

### జీ.వో. నంబర్ 590 ని రద్దు చేయాలి:మోకాళ్లపై నిరసన

### డాక్టర్ నరెడ్డి.తులసి రెడ్డి, మూలం రెడ్డి ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేట్ పరము చేస్తూ 9-9-2025 న జీ. వో .ఆర్ .టీ. నంబర్ 590 నీ జారీ చెయ్యడం శోచనీయం, దుర దృష్టకరం అని రాజ్యసభ మాజీ ఎంపీ నర్రెడ్డి తులసిరెడ్డి,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్రెడ్డి లు ద్వజమెత్తారు.గురువారం పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద ఇందుకు నిరసగా కాంగ్రెస్ శ్రేణులు నల్ల జెండాలతో,నల్ల రిబ్బన్లతో, మోకాళ్లపై కూర్చుని నిరసన కార్యక్రమము చేపట్టి ,కళాశాల సూపర్డెంట్ టుకు వినతి పత్రం సమర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయడానికి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడైన స్వర్గీయ ఎన్టీఆర్ పూర్తి వ్యతిరేక ము ,ఆయన ఆశయాలకు విరుద్ధముగా తెలుగు దేశం నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం వ్యవ హరించడం విడ్డూరం అని అన్నారు. ప్రైవేట్ యాజమాన్యం ఎంబిబిఎస్ సీట్లను కోట్ల రూపాయ లకు అమ్ముకుంటుందనీ, తద్వారా ప్రతిభావవంతు లైనపేదవిద్యార్థులు వైద్య విద్య కు దూర%శీ% అవుతా రు అని వారు ఆవేదన వెలిబుచ్చారు.అదే విదంగ వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రిలో కూడా రోగులకు ఉచిత వైద్యం అం దదు అని వారు వాపోయారు.కాబట్టి పులివెందుల వైద్య కళాశాలను ప్రైవేట్ పర%శీ% చేస్తూ జారీ చేసిన జీ వో నంబర్ 590 ని రద్దు చేయాలనీ,ప్రభుత్వపరంగానే నిర్వాహించాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్య క్రమములో పులివెందుల కాంగ్రెస్ నాయకులు బోనాల ఖాదర్,కల్యాణ్ రెడ్డి, నాగరాజు, చంద్రబా బు,వేంపల్లి మండల అద్యక్షులు బీగాల.రామకృష్ణ, చక్రాయపేట మండల అద్యక్షులు రామాంజనేయు లురెడ్డి ,వేమయ్య,వేమ నాగరాజ,నరేంద్ర, బద్రీ నాథ్, రాఘవయ్య, రవీంద్రనాథ్ రెడ్డి, ఉత్తన్న, అమర్, వినయ్, ఆదిల్,నాని,శివ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆవుగుట్ట శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

### భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలం పరిధిలోని నల్లగొండ వారి పల్లె సమీపంలో నూతనముగా నెలకొల్పిన ఆవుగుట్ట శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామికి గురువారం పండితులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి కార్యకర్తలు సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు మాట్లా డుతూ గత ఐదు రోజుల క్రిందట కుక్కల దాడిలో వానరం (కోతి) మృతి చెందడం జరిగిందన్నారు. గ్రామానికి అరిష్టం జరగకుండా ఆవుగుట్ట సమీపం లో కోతిని పూర్చడం జరిగిందన్నారు. గ్రామ పెద్దల నిర్ణయం మేరకు ఊరికి మంచి జరిగేందుకు అక్కడ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టిస్తే ఊరికి మేలు జరుగుతుందని చెప్పడంతో అక్కడ శ్రీశ్రీశ్రీ ఆవుగుట్ట అభయ ఆంజనేయ స్వామిని ప్రతిష్టించడం జరిగిం దన్నారు. స్వామివారికి 41 రోజులు పూజా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో పందుల బెడదకు చెక్: పంచాయతీ కార్యదర్శి సుధాకర్ చర్యలు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట గ్రామంలో పందుల పెంపకం వల్ల ఏర్పడుతున్న అనారోగ్య సమస్యలపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి సుధాకర్, పందుల యజమానులకు పలుమార్లు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది గ్రామంలో పందుల వలన దోమలు పెరిగి, జ్వరం వంటి వ్యాధులు అధికమవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని, ప్రజా ఆరోగ్యం ప్రధానంగా వ్యాధులు ప్రబలకుండా, పందుల పెంపకాన్ని గ్రామానికి దూరంగా కొనసాగించాల్సిందిగా గురువారం పెంపకదారులకు పంచాయతీ సెక్రెటరీ సుధాకర్ నోటీసులు అందించారు ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ %-% "పంచాయతీ అధికారి సూచనలతో పాటు ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకున్నాను. పందుల పెంపకాన్ని గ్రామానికి దూరంగా తరలించాలని పలు మార్లు చెప్పాం. త్వరలోనే పూర్తి స్థాయిలో తరలింపు జరగాల్సి ఉంటుంది" అని తెలిపారు అయితే, తనపై వివాదాలు సృష్టించడం సరైంది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. "నేను ఎల్లప్పుడూ గ్రామాభివృద్ధి, ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నాను. గ్రామస్థులు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి" అని పంచాయతీ కార్యదర్శి సుధాకర్ అన్నారు గ్రామ ప్రజలు కూడా ఈ చర్యలను స్వాగతిస్తున్నారు. "బాలలు, వృద్ధులు జ్వరం బారిన పడుతున్న పరిస్థితుల్లో ఈ చర్య అవసరమే" అంటూ స్థానికులు స్పందిస్తున్నారు.

## రాష్ట్ర ప్రజలలో అశాంతిని సృష్టించేందుకు జగన్ కుట్ర

### వైయస్ జగన్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

### ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కి క్షమాపణలు చెప్పాలి

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

రాష్ట్ర ప్రజలలో అశాంతిని సృష్టించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కుట్రపన్నా రని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ఆరోపించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలకు ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పం నియోజకవర్గంలో రైతుల దుస్థితి గురించి ఫోటో చూపించి జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం అసభ్యకరంగా ఉందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చమనాయుడులు ఇద్దరు బావిలో దూకి చావండి అని చెప్పడం ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్మోహన్ రెడ్డి నోటి నుంచి రావాల్సిన మాటలా అని ఆయన ప్రశ్నించారు. జగన్ మాటలకు సహించేదానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరన్నారు. చంద్రబాబు నాయుడు అచ్చం నాయుడులపై మాట్లాడిన మాటలకు బేషరతుగా క్షమాపణలు చెప్పి మాటలు వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సమస్యలపై ప్రశ్నించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలి అని ఆయన అన్నారు, దేశంలో సమస్యలను లేని రాష్ట్రం ప్రభుత్వం ఎక్కడా లేదన్నారు. జగన్ దిగజారుడు మాటలకు సొంత పార్టీ నాయకులే అసహ్యించుకుం టున్నారన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నారని దుష్ప్రచారం చేయడం తగదన్నారు. ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డికి పిపిబి సర్వే అంటే తెలియదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజలలో అశాంతిని రెచ్చగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలు వాటిని నమ్మే స్థితిలో లేరన్నారు. పులివెందుల లో నిర్మించిన మెడికల్ కళాశాలలో భవనాలు, హాస్టల్, నిర్మాణా లు పూర్తి అయ్యాయా,అలాగే పెనుగొండ, మార్కా పురం,ఆదోని లలో మెడికల్ కళాశాలలు వైకాపా పాలనలో పూర్తి అని ఆయన ప్రశ్నించారు. పులివెం దులపై ఎలాంటి దురుద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, పులివెందుల ప్రజలపై ప్రేమ ఉంది కాబట్టే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటికైనా వైయస్ జగన్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే రాజకీయాలలో ఉంటాడని ఇష్టానుసా రం నోరు పారేసుకుని మాట్లాడితే ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు,అచ్చం నాయుడు లకు బేసరత్తుగా క్షమాపణలు చెప్పి మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## చీని కాయల మార్కెట్లో ఈ-నామ్ విధానం అమలు

### రైతులు, దళారులతో చర్చించిన ఆర్డిఓ,మార్కెట్ యార్డ్ చైర్మన్

ప్రజాభూమి, పులివెందుల



మార్కెట్ యార్డ్ ఆవరణలోని చీనికాయల క్రయ, విక్ర యాలలో ఈ-నామ్ విధానము అమలు ప్రారంభమైందని ఆర్డీవో చిన్నయ్య,వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్ లు అన్నారు. గురువారం ఆర్డీవో చిన్నయ్య,వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్, హార్టికల్చర్ అధికారి రాఘవేంద్రారెడ్డి లు జిల్లా కలెక్టర్, మార్కెటింగ్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు మార్కెట్ యార్డ్ లో జరుగుతున్న చీనా కాయల వేలంపాటను పరిశీ లించి, రైతులు, మండి వ్యాపారులు, దళారులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ-నామ్ విధానంతో మార్కెట్ లో రైతులకు, వ్యాపారులకు,కొనుగోలుదారులకు ఆన్లైన్ ట్రేడింగ్ను సులభతరం చేస్తుందన్నారు. ఈనామ్ తో ఆన్లైన్ ట్రేడింగ్ వలన ఇండియాలో ఎక్కడి నుంచి అయినా కొనుగోలు చేయవచ్చన్నారు. చీనికాయల క్రయ, విక్రయాలలో పారదర్శకత ఉంటుందని రైతులు పండించిన చీనీకాయలకు మంచి ధర లభిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సిబ్బంది, రైతులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమయం దాటినా తెరుచుకోని సచివాలయ తలుపులు

### గంటల తరబడి ప్రజల ఎదురుచూపులు

ప్రజాభూమి,పులివెందుల



సమయం దాటినా సచివాలయ కార్యాలయ తలుపులు తెరుచుకోకపోవడంతో ప్రజలు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గురువారం పులివెందుల పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీ వార్డు సచివాలయం వద్దకు ప్రజలు వివిధ పనుల కోసం వెళ్లగా సచివాలయ తలుపులు తెరు చుకోకపోవడంతో బయట కూర్చున్నారు. వీరితో పాటు సచివాలయం తెరిచేందుకు తాళాలు లేక ప్రజలతో పాటు సచివాలయ సిబ్బంది కూడా బయటకూర్చున్నారు. సచివాలయ అడ్మిన్ సెలవు పై వెళ్లడంతో సచివాలయ తలుపులు తెరిచేందుకు తాళాలు లేకపోవడంతో సచివాలయం తెరిచేందు కు ఆలస్యం అయిందని ఉద్యోగులు తెలిపినట్లు సమాచారం ఏది ఏమైనాప్పటికీ బాధ్యతగా వ్యవ హరించాల్సిన సచివాలయ సిబ్బంది బాధ్యతను మరిచిపోయారు అని చెప్పవచ్చు. చెన్నారెడ్డి కాలనీ సచివాలయం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్నప్పటికీ సచివాలయ ఉద్యోగులకు తాసిల్దార్ అంటే కాసింత భయం కూడా లేకపోయిం దే అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎట్టకేలకు అధికారుల జోక్యంతో ఆలస్యంగా సచివాలయ తలుపులు తెరుచుకోవడంతో యధావిధిగా ప్రజల పనులు సాగిపోయాయి.ఉద్యోగులు బాధ్యతగా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## దూదేకుల సంక్షేమానికి కృషి చేస్తా: కార్పొరేషన్ డైరెక్టర్ డా. వీరభద్రుడు



ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానని కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు హామీ ఇచ్చారు గత గురువారం సిద్ధవటం మండలంలోని మాధవరం%-%1 గ్రామంలో తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కార్పొరేషన్ డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డా. వీరభద్రుడు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో దూదేకుల వర్గ సంక్షేమం కోసం పరిపూర్ణంగా కృషి చేస్తానన్నారు ఇక స్థానిక అభివృద్ధి అంశాలపై కూడా ఆయన ప్రస్తావించారు. సిద్ధవటం ప్రధాన రహదారి విస్తరణ పనుల నిమిత్తం గ్రామ శివారులో ఉన్న ఫారెస్ట్ చెక్ పోస్ట్ను తొలగించే ప్రక్రియకు తన మద్దతు ఉంటుందన్నారు. మాచుపల్లి వద్ద పెన్నా నదిపై వంతెన నిర్మాణం, కడ పాయపల్లె గ్రామంలో పెన్నా నది తీర ప్రాంతంలో రైతుల భూముల క్షీణత విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తానని తెలిపారు అలాగే, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతోందని పేర్కొన్నారు. తాము మద్దతు నిచ్చిన కూటమి పార్టీ కోసం నిష్టగా కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా చూస్తామని, పార్టీ పరంగా అన్ని విధాలుగా వారు నిలుస్తారని హామీ ఇచ్చారు ఇది ఒక సమగ్ర సంక్షేమ కార్యాచరణకు ఆరంభం అని డా. వీరభద్రుడు అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలు పరిష్కరించండి

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె

ఐదు మాడలాలకు కూడాలిగా ఉన్న వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఆరోగ్య, వైద్యవిద్యా శాఖ మంత్రి సత్య కుమార్ ని కోరినట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం గండి క్షేత్రానికి విచ్చేసిన మంత్రి ని కలసి పలు సమస్యలపై విన్నవించారు. ప్రభుత్వ ఆసుపత్రికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వందల సంఖ్యలో వైద్యం కోసం వస్తుంటారని, అయితే గత ప్రభుత్వంలో చేపట్టిన విస్తరణ పనులు అర్ధాంతరంగా ఆగిపోయినట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వైద్యం చేసేందుకు సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని వెల్లడించారు. వీటిపై త్వరలోనే పరిష్కారం కోసం కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, మునగల చంద్ర రవి యాదవ్, ఎస్సీ మోర్చా రాష్ట్రకార్యవర్గసభ్యులు ముద్ది శివకృష్ణ, గండి దేవస్థాన మాజీ చైర్మన్ వెంకటస్వామి పాల్గొన్నారు.



# అట్టహాసంగా వెంకటగిరి పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవము

● అమ్మవారికి ప్రభుత్వ లాంఛనాలతో పట్టు వస్త్రాలను సమర్పించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

● అనంతరం పట్టణంలో సుమారు 1.65 కోట్ల రూ వ్యయంతో భవన,ధ్యాన మందిర నిర్మాణానికి శంకుస్థాపన

● భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అందరికీ పోలేరమ్మ తల్లి దర్శన భాగ్యం కలిగించాలి







**ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి/వెంకటగిరి**

శక్తి స్వరూపిణి పోలేరమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి ప్రభుత్వ లాంఛనాలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. గురువారం ఉదయం స్థానిక వెంకటగిరిలో వెలసిన శక్తి స్వరూపిణి పోలేరమ్మ జాతర సందర్భంగా జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్, స్థానిక శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, దేవాదాయ శాఖ కమీషనర్ కె. రామచంద్ర మోహన్, కమిటీ చైర్మన్ గొల్లకుంట మురళి కృష్ణ లో కలసి అమ్మవారికి పట్టు వస్త్రాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెంకటగిరి నందు కొలువైనా శక్తి స్వరూపిణి పోలేరమ్మ జాతర ప్రభుత్వ లాంఛనాలతో రాష్ట్ర పండుగగా నిర్వహించడం చాలా సొంతోషంగా ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తరువాత రెండవ సారి ఇక్కడ భక్తులు అమ్మవారి జాతర జరుపుకుంటున్నామన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రం ఉండాలని అమ్మవారిని కోరుకున్నానన్నారు. అమ్మవారిని ప్రతిష్టించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోందని, ముఖ్యమంత్రి ఆలోచన మేరకు ఈ జాతరను రాష్ట్ర పండుగగా గత సంవత్సరం నుండి నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం, దాతలు, జిల్లా అధికారులు, శాసనసభ్యులు అందరూ కలిసి ఈ కార్యక్రమానికి మద్దతునిస్తున్నారన్నారు. గతంలో 5 ఆలయాల్లో మాత్రమే రాష్ట్ర పండుగ వాతావరణం ఉండేదని, కూటమి ప్రభుతం ఏర్పాటు అయ్యాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 11 ఆలయాలకు పెంచి, ప్రతి ఆలయానికి 50 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వారా అందిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం అమ్మవారి జాతరకు 40 లక్షల రూపాయలు దేవాదాయ శాఖ నుండి విడుదల చేసిందని, ప్రభుత్వం డబ్బు ఎంత ఖర్చు పెట్టినా సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం ముఖ్యమని భావిస్తోందన్నారు. కరోనా సమయంలో శీతలయాగం చేయడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారన్నారు. అమ్మవారికి బంగారు ఆభరణాలు, కిరీటం, స్వర్ణ హస్తాలు, స్వర్ణ పాదాలు చేయాలని సంకల్పించి, కోటి 70 లక్షల రూపాయల విలువైన ఆభరణాలు తయారు చేశారు. శాశ్వత రాబడి కోసం 72 అంకణాల స్థలాన్ని అమ్మవారి ఆలయ ట్రస్ట్ పేరుతో మార్పు చేసి, కోటి 65 లక్షల రూపాయలతో భవన సముదాయం, ధ్యాన మందిరం నిర్మించడానికి శంకుస్థాపన చేస్తామన్నారు. అమ్మవారికి నైవేద్యం పెట్టే స్థలం కోసం త్వరలో నిర్ణయం తీసుకుంటామని, ఇది అమ్మవారి సంకల్పం అని, దానిని నెరవేర్చడమే లక్ష్యమని తెలిపారు. భక్తులందరూ గతంతో పోలిస్తే ఈ సంవత్సరం జాతరను ప్రభుత్వ లాంచనాలతో చేయడం సంతోషదాయకమని తెలిపారన్నారు. మీడియా సహకారం కోరుతూ,ఇలాంటి కార్యక్రమాలను భక్తులకు తెలిసే విధంగా ప్రసారమాద్యమాల ద్వారా తెలియపరచాలని కోరారు.

ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలతో అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించామని, ఈ సంవత్సరం ప్రభుత్వం 50 లక్షల రూపాయల నిధులు కేటాయించిందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ ఏడు జాతర గతంలో కన్నా చాలా బాగుందని భక్తులు హర్షం వ్యక్తపరిచారు. ప్రభుత్వ యంత్రాంగం కలిసికట్టుగా పోలేరమ్మ జాతరను విజయవంతం చేయడానికి కృషి చేశారని వారందరికీ కృతజ్ఞతలు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో వెంకటగిరిలో పోలేరమ్మ జాతర మనం నిర్వహించుకుంటున్నామని, మనము ఈ జాతరని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుపుకుంటున్నామన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా అమ్మవారి పండుగని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సుమారుగా 50 లక్షల రూపాయలు ఖర్చుచేసి భక్తులందరికీ కూడా మంచి దర్శన భాగ్యం కల్పించే విధంగా చర్యలను తీసుకోవడం జరిగిందన్నారు. సుమారుగా వెయ్యి మంది పోలీస్ సిబ్బందిని నియమించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఒక మంచి దర్శన భాగ్యం కలిగించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కె రామకృష్ణ అదేవిధంగా మనకి ఎల్లప్పుడూ అన్ని కార్యక్రమాలకు ముందుండే మన రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జిల్లా యంత్రాంగం అందరం కలిసి ఈ పండుగని మంచి వాతావరణంలో భక్తులందరికీ ఒక ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంలో అమ్మవారి దర్శన భాగ్యం కల్పించడం జరిగిందన్నారు. జిల్లా యంత్రాంగం అందరూ దగ్గరుండి ప్రత్యేక ఏర్పాట్లు చేశారన్నారు. ఈ కార్యక్రమాన్ని జిలా ఎస్.పి హర్షవర్ధన్ రాజు దగ్గరుండి నిత్యం పర్యవేక్షిస్తూ ఎలాంటి ప్రతికూల వాతావరణం కలగకుండా పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఆహ్లాదకర వాతావరణం ఈ అమ్మవారి జాతర జరిగే విధంగా కృషిచేసారన్నారు. అనంతరం వెంకటగిరి పట్టణంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా శాశ్వత రాబడి కోసం 72 అంకణాల స్థలాన్ని అమ్మవారి ఆలయ ట్రస్ట్ పేరుతో మార్పు చేసి, కోటి 65 లక్షల రూపాయలతో భవన సముదాయం, ధ్యాన మందిరం నిర్మించడానికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి హర్షవర్ధన్ రాజు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నైకు బస్సు సర్వీసును పునరుద్ధరించండి -సిపిఎం డిమాండ్




**ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:**

సత్యవేడు నుండి చెన్నైకు బస్సు సర్వీసును యధావిధిగా పునరుద్ధరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, నియోజకవర్గ సమన్వయకర్త దాసరి జనార్ధన్ డిమాండ్ చేయడం జరిగినది. గురువారం ఒక ప్రకటనలో దాసరి జనార్ధన్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన ప్రాంతానికి రవాణా సౌకర్యం కల్పించడం ఆర్టీసీ అధికారులకు, ప్రభుత్వానికి బాధ్యత కానీ అధికారుల ఇష్టా అయిష్టాలకు బస్సులు నడుపుతున్నారని, సత్యవేడు నుండి నిత్యం చెన్నై వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. తమిళనాడు సరిహద్దు ప్రాంతమైన సత్యవేడు నుండి నిత్యం చెన్నైకు విద్యార్థులు, వ్యాపారులు కూలీలు ఉద్యోగస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ప్రయాణాలు సాగిస్తుంటారన్నారు. ఆ క్రమంలోనే సత్యవేడు కేంద్రంగా డిపో కూడా నిర్మించిన సంగతిని అధికారులు విస్మరించకూడదన్నారు. ప్రజల ప్రయోజనాల కొరకు బస్సులు నడపాలి గాని అధికారుల ఇష్ట ప్రకారం బస్సులు నడుపుతారా? తక్షణమే అధికారులు సత్యవేడు ప్రజల యొక్క అవసరాలను గుర్తించి యధావిధిగా పునరుద్ధరించాలన్నారు. సత్యవేడు ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో కార్మికులకు ఉద్యోగులకు సత్యవేడు నుండి తమిళనాడుకు ప్రయాణించేందుకు రవాణా సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత అధికారులకి, తెలుగుదేశం ప్రభుత్వానికి ఉందన్నారు. అధికారులు యధాస్థితిగా ముందు నడుస్తున్న విధంగా బస్సులను పునరుద్ధరించకపోతే ప్రజలతో కలిసి ఆందోళనను తీవ్రతం చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

## వైసీపీ ఎంపీ మిధున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజా భూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ**



తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు కొనతనేని మణి నాయుడు ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆవరణంలో వైఎస్సార్సీపీ ఎంపీ మిధున్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్, సురేంద్ర వర్మ పాల్గొన్నారు. మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నూక తోటి రాజేష్ మాట్లాడుతూ.. మిధున్ రెడ్డి చిన్న వయసులోని మంచి పేరు తెచ్చు కున్నారని ఓర్వలేక కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు అని అన్నారు. త్వరలోనే కడిగిన ముత్యంలో బయటకు వస్తారని రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజు తొందర్లోనే ఉందని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి రూరల్**



తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట రోడ్ తుడా ఆఫీస్ సమీపంలో 10వ తరికన రాత్రి సుమారు 8:43 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చిత్తూరు టౌన్ సామంతి పురం నివాసి కొమరవెల్లి కార్తీక్ మృతి. తిరుపతి రూరల్ పోలీస్ వారి ప్రాథమిక దర్యాప్తు ప్రకారం మృతుడు కార్తీక్ స్ప్లెండర్ మోటార్ సైకిల్ ఎపి 40 డీహెచ్ 8665 ను అతివేగంగా నడుపుతూ ఉప్పరపల్లి క్రాస్ నుండి తుమ్మలగుంట వైపు వెళుతూ బైక్ కంట్రోల్ తప్పి డివైడర్‌ను ఢీకొని పడిపోయినట్లు తెలుస్తోంది. స్థానికులు మరియు కుటుంబ సభ్యుల సమాచారంతో అంబులెన్స్ ద్వారా అతడిని తిరుపతి రుయా హాస్పిటల్‌కి తరలించగా వైద్యులు మృతిగా ప్రకటించారు. ఈ సంఘటన పై మృతుడి తల్లి కె.సుధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇన్స్పెక్టర్ టి.చిన్ని గోవిందు పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగుతున్నది...

## కేంద్ర ఆర్థిక మంత్రికి నిర్మలా సీత రామన్ కు ఘనంగా స్వాగతం

**ప్రజాభూమిప్రతినిధి - రేణిగుంట**



మూడు రోజుల తిరుమల. తిరుపతి పర్యటన నిమిత్తం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తిరుపతి జిల్లా పర్యటన సందర్భంగా రేణిగుంట విమానాశ్రయం నందు రాష్ట్ర ఆర్థిక మంత్రి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, టి. టి.డి బోర్డు మెంబెర్ భానుప్రకాష్ రెడ్డి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట రెవిన్యూ డివిజనల్ అధికారులు భానుప్రకాశ్ రెడ్డి, కిరణ్మయి, డిఎస్పి తదితరులు ఉన్నారు.

## రైతులకు కొత్తరకం వరి విత్తనాలు అందుబాటు

**ప్రజా భూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ**



తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో రబీ సీజన్ కు సిద్ధమవుతున్న రైతులకు శుభవార్త మండలంలోని నెలవాయి గ్రామంలో ఉన్న సూళ్లూరుపేట ఫెడ్ ఫార్మా ప్రొడ్యూసర్స్ గోదాములో 1262, 1271 ఎం.టియు. రెండు కొత్త రకాల వరి విత్తనాలు అందుబాటులోకి తెచ్చారు. రైతులకు ఈ విత్తనాలు అధిక దిగుబడులు, వ్యాధి నిరోధక శక్తి కలిగినవని వివరించారు. రాబోయే రబీ పంటలో మంచి ఉత్పత్తి సాధించేందుకు రైతులు ఈ విత్తనాలను వినియోగించాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం తగిన పరిమాణంలో విత్తనాలు నిల్వ చేసి సబ్సిడీ ధరలకు అందజేస్తామని సూళ్లూరుపేట ఫెడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్స్ కంపెనీ వారు తుమ్మల కన్నయ్య నాయుడు తెలిపారు...

## డిసెంబర్ మాసంలోపు అన్ని వసతులు పూర్తి చేస్తాం

### గ్రామీణ ప్రాంతాలలో సుమారు 100 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులకు ఆమోదం-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు**



కోకావాండ్ల ఊరిలో డిసెంబర్ మాసంలోపు మౌలిక వసతులు పూర్తి చేయడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చిత్తూరు నగరపాలక పరిధిలో 49 వ వార్డు, 50 వార్డు కోకావాండ్ల ఊరిలో, మట్టి రోడ్డు, డ్రైనేజ్, విద్యుత్ సౌకర్యాలు, కుక్కల బెడద, అంబులెన్స్ సమస్య, వివిధ అంశాలపై గ్రామస్తులు కలెక్టర్ కి విన్నవించారు. అపోలో హాస్పిటల్ వెనుక వైపు నుండి కోకావాండ్ల ఊరిలో, జిల్లా కలెక్టర్ స్వయంగా రెండు కిలోమీటర్లు నడిశాడు. గ్రామస్తుల సమస్యలను ఓపిగ్గా విన్నారు, అనంతరం గ్రామస్తులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాన్ని డిసెంబర్ లోపు అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారు, అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ గ్రామీణ ప్రాంతాలలో సుమారు 100 కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మాణం పనులు చేపట్టడానికి ఆమోదించడం జరిగిందని తెలిపారు. సుమారు 70 కోట్ల నుంచి 80 కోట్ల రూపాయల వరకు వివిధ ఎస్సీ ,ఎస్టీ, బీసీ, ఇతర కాలనీలలో రోడ్లు నిర్మాణం పనులు జడ్పీ నిధుల ద్వారా ఖర్చు పెట్టడం జరిగిందని తెలిపారు, నిన్నటి రోజు పలమనేరు నియోజకవర్గం లో గ్రామీణ ప్రాంతంలో సుమారు జడ్పీ నిధులు ద్వారా1.50 కోట్ల రూపాయల రోడ్డు నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు, పట్టణ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చిత్తూరు పట్టణంలో 7,8, వార్డులలో మూడు కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు, కోకావాండ్ల ఊరిలో అభివృద్ధి చేయడానికి ఏ ఏ చర్యలు చేపట్టాలో, సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని, మున్సిపల్ కమిషనర్, మరియు ఎంఆర్ఓ ను జాబితాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పక్క ప్రణాళికలతో డిసెంబర్ లోపు అన్ని మౌలిక వసతులు పూర్తి చేయడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, ఈ ఈ వెంకటరామిరెడ్డి, ప్రజా ఆరోగ్య అధికారి లోకేష్, పంచాయతీరాజ్ శాఖ సూపర్డెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, చిత్తూరు ఎమ్మార్వో కులశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి పరిపాలనా భవనంలోని పలు శాఖలను పరిశీలించిన టిటిడి ఈవో

### - అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేసిన అనిల్ కుమార్ సింఘాల్

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల




తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని పలు శాఖలను నూతనంగా రెండవ సారి బాధ్యతలు తీసుకున్న ఈవో అనిల్ కుమార్ సింఘాల్ గురువారం ఉదయం సందర్శించారు. మొదటగా అకౌంట్స్, అన్నదానం, బోర్డు సెల్, ఐ.టి, సోషల్ మీడియా, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్, ప్రజా సంబంధాల కార్యాలయం, ఎస్టేట్ కార్యాలయాలను సందర్శించి సదరు అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా టిటిడి ఈవోకు అధికారులు, సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఉద్యోగులు నూతన సాంకేతికతను మరింతగా అందిపుచ్చుకుని వేగవంతంగా సేవలు అందించాలని సూచించారు. అంతకుముందు ఈవో ఛాంబర్‌లో పద్మావతి అమ్మవారి ఆలయం, గోవిందరాజ స్వామి వారి ఆలయం, కోదండరామ స్వామి ఆలయం, కపిలేశ్వర స్వామి ఆలయం నుండి వచ్చిన వేద పండితులు అనిల్ కుమార్ సింఘాల్ కు వేదాశీర్వచనం చేశారు. ముందుగా టిటిడి పరిపాలనా భవనానికి టిటిడి ఈవో చేరుకోగానే, పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది స్వాగతం పలికారు. టిటిడి ఈవో వెంట ఎఫ్ఏ అండ్ సిఏవో ఓ. బాలాజీ, అదనపు ఎఫ్ఏసిఏవో రవిప్రసాద్, చీఫ్ ఇంజనీర్ టి.వి. సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



## 15 నుంచి గిరిజనులకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలు

### చిట్టమూరు మండల ఎంపీడీవో మనోహర్ గౌడ్ వెల్లడి

**ప్రజాభూమిప్రతినిధి - చిట్టమూరు**




తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు గిరిజనులకు ఆధార్ నమోదు కేంద్రాలను సోమవారం నుండి అనగా 15వ తేదీ నుండి చిట్టమూరు మండలంలో సచివాలయాల వారీగా ఏర్పాటు చేయునట్లు చిట్టమూరు ఎంపీడీవో ఎస్. మనోహర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆధార్ లేని గిరిజనులు తమ సచివాలయంలో సంప్రదించి పేరు నమోదు చేసుకొన్న తరువాత ఆధార్ నమోదు కేంద్రాలకు హాజరై ఆధార్ నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ మంచి అవకాశాన్ని ఆధార్ లేని గిరిజనులందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## సూపర్ సిక్స్ పధకాలతో ప్రజల కళ్ల లో ఆనందం

### మండల తెలుగు యువత అధ్యక్షులు ఆలుగంటి.నిరంజన్


**ప్రజాభూమి ప్రతినిధి - యర్రావారిపాలెం**



కూటమిప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని ఒక్కొక్కటి నెర వేరస్తూ వస్తోందని నిరంజన్ అన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా ఇస్తూ వంటఇంటి మహిళలకు సహాయంగా చదువుకుంటున్న విద్యార్థులకు ఇంట్లో ఎంత మంది ఉంటే అందరికి తల్లికి వందనం ఇస్తూ పిల్లల తల్లితండ్రులకు సహాయంగా అన్నధాతా సుఖీభవ ఇస్తూ రైతులకు సహాయంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తూ మహిళలకు సహాయంగా మెగా డి ఎస్సి నిర్వహించి నిరుద్యోగులకు సహాయంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని నిరంజన్ అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అభివృద్ధి సంక్షేమం రెండింటికి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వం పై అభిమానంతో ఉన్నారని అన్నారు. ప్రజలు మెచ్చే పరిపాలన చంద్రబాబు నాయుడుకే సాధ్యం అని తెలుగు యువత అధ్యక్షులు నిరంజన్ అన్నారు...

## 16న బెంగళూరు వేంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

**ప్రజాభూమి - తిరుమల/బెంగుళూరు**



బెంగుళూరులోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో సెప్టెంబర్ 17 నుండి 19వ తేదీ వరకు జరుగనున్న పవిత్రోత్సవాలకు 16వ తేదీ మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరుగనుంది. యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక జరిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహిస్తుంటారు. పవిత్రోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీ బుధవారం ఉదయం 8.30 గం.ల యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 10.30 గం.ల నుండి 11.30 గం.ల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 06.30 గం.లకు పవిత్ర ప్రతిష్ట చేపడుతారు. సెప్టెంబర్ 18వ తేదీన ఉదయం స్నపన తిరుమంజనం, తదుపరి పవిత్ర సమర్పణ, కుంభ ప్రదక్షిణ, ఆచార్య బహుమానం, ఆశీర్వచనం తదితర వైదిక కార్యక్రమాలతో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి.

## వ్యక్తిపై పై దాడి - పోలీసులకు ఫిర్యాదు

**ప్రజా భూమి ప్రతినిధి - తిరుచానూరు**



టాటాసుమో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న ఎస్.బాబు పై దాడి జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.బాబు డ్యూటీ ముగించుకుని తన మోటార్ సైకిల్ వాహనాన్ని ఇంటి వద్ద పార్క్ చేస్తుండగా పిఎల్ఆర్ గార్డెన్ పక్కన పల్లి.హరిజనవాడకు చెందిన దిలీపు అనే వ్యక్తి మద్యం మత్తులో అక్కడికి చేరుకుని ఇక్కడ పార్క్ చేయొద్దు అంటూ వాగ్వాదానికి దిగాడని . మాటలకతీతంగా ఆగ్రహించిన దిలీపు తనతో వచ్చిన ఆరుగురు అనుచరులతో కలిసి బాబు పై దాడి చేశాడని. ఈ దాడిలో బాబుకు కంటి వద్ద వీపు వద్ద తీవ్రమైన గాయాలు అవ్వగా వెంటనే ఆయనను స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించిన అనంతరం తిరుచానూరు పోలీస్ వారు ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి న్యాయం చేస్తాం అని హామీ ఇచినట్టు బాధితుడు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. దాడి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు...

# ప్రెస్ క్లబ్ కు టీటీడీ ఎప్పుడు అండగా ఉంటుంది : టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

- ప్రభుత్వం తిరుపతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నది
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్
- నిర్భయంగా తప్పులను వెలుగులోకి తీసుకువచ్చే వృత్తి జర్నలిజం
- తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు
- ప్రెస్ క్లబ్ సొంత భవనానికి అన్ని విధాల కృషి చేస్తాం
- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని
- ప్రస్తుత కాలంలో మీడియా ఎంతో పురోగతి సాధించింది
- పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్







ప్రజాభూమిబ్యూరో – తిరుపతి

తిరుపతి ప్రెస్ క్లబ్ కు టిటిడి ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రెస్ క్లబ్ ఇంత గొప్పగా ఆధునికరణ చెంది ఎందుకు తమ సహాయ సహకారాలు ఉండడం ఆనందంగా ఉందని టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధునికరణ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ బి.ఆర్ నాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, కమిషనర్ మౌర్య, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, శాప్ చైర్మన్ రవి నాయుడు తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ హస్తకళ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ ప్రపంచంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ కు రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక స్థానం ఉందని, ఈ ఆధునీకరణతో ఆ ఖ్యాతి మరింత పెరిగిందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతిస్తున్నది, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత ఉన్న తిరుపతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో ప్రాధాన్యతరిస్తున్నారన్నారు. రాయలసీమ జిల్లాలకు తిరుపతి ఒక మూల స్తంభంగా ఉందని, విద్య వైద్యంమే కాక అన్ని రంగాల్లో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. తిరుపతిలో ప్రెస్ క్లబ్ ఇంత గొప్పగా ఆధునీకరణ జరగడం ఆనందంగా ఉందన్నారు. ప్రెస్ క్లబ్ కమిటీ అభ్యర్థన మేరకు సొంత భవనం నిర్మాణంకు స్థలం కూడా చూడడం జరిగిందని, త్వరలోనే ఆ స్థలాన్ని ప్రెస్ క్లబ్ వారికి కేటాయించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జర్నలిస్టుల స్థలాలపై కూడా పలు సూచనలు చేశారని త్వరలోనే రెవెన్యూ వారితో చర్చించి ముందుకు వెళ్తామన్నారు. గడిచిన ఒకటిన్నర సంవత్సరంలో జిల్లా యంత్రానికి మీడియా ఎంతగానో సపోర్ట్ చేసిందని, నిజాలను నిర్భయంగా రాస్తూ జిల్లా అభివృద్ధికి విలేకరులు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల వైఫల్యాలను, రాజకీయ నాయకుల వైఫల్యాలను, ప్రభుత్వం వైఫల్యాలను వెలికి తీసి రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న గొప్ప వృత్తి జర్నలిజమని తెలిపారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి రాష్ట్రంలోనే మూడవ స్థానంలో పోటీ పడడం నిజంగా గొప్ప విషయమని, తిరుపతి జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఎంతగానో సహకరిస్తున్నారన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ తిరుపతి ప్రెస్ క్లబ్ సొంత భవనానికి అన్ని విధాల సహకరిస్తానని, ఇప్పటికే జర్నలిస్టుల ఇంటి స్థలాలు, ప్రెస్ క్లబ్ సొంత భవనం పై ముఖ్యమంత్రితో చర్చించడం జరిగిందని, అతి త్వరలోనే కలెక్టర్ భవనానికి అతి సమీపంలో 25 సెంట్లు స్థలాన్ని కేటా ఇస్తామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. అంతేకాక భవనానికి మొదటి అంతస్తును తన సొంత నిధులతో నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే మురళి మోహన్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఎంతో వేగంగా ముందుకు వెళుతున్న డిజిటల్ విధానాలకు అనుగుణంగా మీడియా కూడా ఎంతో పురోగతి సాధించిందన్నారు. నేను జర్నలిస్టుగా ఉన్న ప్రెస్ క్లబ్ కి నేటి ఆధునీకరణ ప్రెస్ క్లబ్ కి ఎంతో తేడా ఉంది, ఇంత అభివృద్ధి జరగడం ఆనందంగా ఉందన్నారు. డిజిటల్ రంగాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రెస్ క్లబ్ లో డిజిటల్ లైబ్రరీ, నూతన విధానాలను తీసుకురావాలని సూచించారు. తుడా చైర్మన్ మాట్లాడుతూ వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, పక్కనబెట్టి సమాజ శ్రేయస్సు తమ కర్తవ్యం గా భావించి పనిచేసే నిజమైన కార్మికులు జర్నలిస్టులని తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ స్థాయిలో తిరుపతి ప్రెస్ క్లబ్ ను ఆధునికరించడం సంతోషంగా ఉందన్నారు.శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ అనుక్షణం జర్నలిజంలో బిజీగా ఉంటున్న జర్నలిస్టులకు క్రీడలు ఎంతో ముఖ్యమని, తిరుపతి ప్రెస్ క్లబ్ మీడియా స్పోర్ట్స్ కు అన్ని విధాలా సహకరిస్తామన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్ మౌర్య, టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ హస్త కళా నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మురళి, బాలచంద్ర, జనసేన పార్టీ నాయకులు కిరణ్ రాయల్, కీర్తన, ఆకేపాటి సుభాషిణి, ప్రెస్ క్లబ్ కార్యవర్గం లావణ్య కుమార్, జగదీష్, విజయ్ యాదవ్, మాధవ్, నాగార్జున, కోటీశ్వరుడు, బాలయ్య ,చంద్ర గౌడ్, పరంధామ రెడ్డి, శ్రీనివాసరావు, వరప్రసాదరావు, కో ఆప్షన్ సభ్యులు పి. శ్రీనివాసులు, సీనియర్ జర్నలిస్టులు, వివిధ జర్నలిస్టు సంఘాల నేతలు పాల్గొన్నారు.

## వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం

ప్రజా భూమి ప్రతినిధి – చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం మల్లాం గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణ మహోత్సవం కనులు పండువగా సాగింది. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కామి రెడ్డి మునిశేఖర్ రెడ్డి సారధ్యంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 2వ తేదీన ఆరంభమైన బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. స్వామి వారి ఆలయ ప్రాంగణంలోని సత్రంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి వేద మంత్రాలాపన, మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోత్తంగా, మయూర ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ ప్రధానార్చకులు మూలం భాను ప్రకాష్ శర్మ కల్యాణ మహోత్సవాన్ని జరిపించారు. దేవుని పెళ్లితో సహా కొన్ని వందల పెళ్ళిళ్లు అదే ముహర్తమునకు జరిగాయి. అదేవిధంగా వచ్చిన ప్రజలకు అన్నదాన కార్యక్రమం, ప్రసాదలు పంపిణి చేసారు...

## వివిధ టిటిడి ఆసుపత్రుల డైరెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల



గురువారం సాయంత్రం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో టిటిడి ఆధ్వర్యంలో నడిచే వివిధ ఆసుపత్రుల డైరెక్టర్లతో, ఆయా ఆసుపత్రులలో ప్రఖ్యాత వైద్యుల స్వచ్ఛంద సేవలను ప్రారంభించడంపై టిటిడి అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి సమీక్షా సమావేశం నిర్వహించారు. గత బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు సూచనలను అనుసరించి, శ్రీవారి సేవలో వృత్తిపరమైన సేవను ప్రవేశపెట్టే చొరవలో భాగంగా, వైద్య రంగం నుండి కొత్త సేవను ప్రారంభించాలని టిటిడి ఆలోచిస్తోంది. ఈ సమావేశానికి స్విమ్స్ డైరెక్టర్లు డాక్టర్ ఆర్వి కుమార్, బర్డ్ డాక్టర్ జగదీష్, ఎస్పిసిహెచ్సి డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, టిటిడి సిఎంవో డాక్టర్ నర్మద, ఎస్వీ ఆయుర్వేద ఆసుపత్రి చీఫ్ డాక్టర్ రేణు దీక్షిత్ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. వివిధ టిటిడి ఆసుపత్రులలో ఉచిత సేవలను అందించడానికి ఆశావహులైన వైద్యులు బుకింగ్ చేసుకోవడానికి వీలుగా ఒక ప్రత్యేకమైన యాప్‌ను రూపొందించాలని అదనపు ఈఓ జనరల్ మేనేజర్ ఐటీ ఇన్‌చార్జ్ ఫణికుమార్ నాయుడును ఆదేశించారు. టిటిడి ప్రొఫెషనల్ మార్గంలో ప్రొఫెషనల్ సేవల కోసం వెళ్లడం ఇదే మొదటిసారి. కాబట్టి ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ప్రతిదీ వ్యవస్థ ప్రకారం జరగాలని ఆయన అన్నారు.ఈ సమావేశంలో వారితోపాటు చీఫ్ పిఆర్ఓ డాక్టర్ టి రవి, అశ్విని హాస్పిటల్ డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ కుసుమ కుమారి, బిఐఆర్ఆర్డి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకారెడ్డి, స్విమ్స్ నుండి డాక్టర్ అలోక్ సచన్ కూడా పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :** వైఎస్ఆర్సిపి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల సేవలో నిరంతరం కృషి చేస్తున్న మిథున్‌రెడ్డి మరింత ఆయురారోగ్యాలతో, విజయాలతో ముందుకు సాగాలి అంటూ ఆకాంక్షించారు.

## సైడ్ కాలువ నిర్మించేందుకు అడ్డుగా విద్యుత్ స్తంభాలు

**ప్రజాభూమి ప్రతినిధి – కోట**



తిరుపతి జిల్లా కోట మండలం కోట ఎస్సీఆర్ లో మారం శ్రీహరి వీధి నందు సైడ్ కాలువ నిర్మించేందుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వేరే కొత్త స్తంభాలు వేయాలని ఆ కాలనీ వాసులు నల్లపరెడ్డి వినోద్ రెడ్డిని కోరారు. ఆయన వెంటనే స్పందించి కోట విద్యుత్ ఏఈ అనంత రావు తో మరియు కోట టౌన్ లైన్మెన్ కరిముల్లా తో ఆర్ డబ్ల్యు ఏఈ అరవింద్ తో చర్చించారు. ఈ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే సహకారంతో పంచాయతీ నిధులను కేటాయించి రేపటి నుండి పనులు జరిగే విధంగా హామీ చూస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిట్టు2 ఎంపీటీసీ మోబిన్ భాష, ఉప సర్పంచ్ గాది విజయభాస్కర్, వార్డు మెంబర్ కిరణ్ కుమార్, ఏవి సుబ్రమణ్యం స్థానికులు రిటైర్డ్ టీచర్ జైకుమార్, మారం శ్రీహరి, కరీముల్లా, సాయి, నవీన్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు...

## ఉపాధ్యాయులకిదే సూపర్ సిక్స్

### - ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన వారం ప్రారంభం

**ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :**




ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన వారం ప్రారంభమైంది. 11 నుంచి 17 వరకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి ఉపాధ్యాయుడు చురుకుగా పాల్గొనాలని జిల్లా కౌన్సిలర్ బి. సురేష్ బాబు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు కోరుతున్న నాలుగు డీఏలు విడుదల, సిపిఎస్ రద్దు, తాత్కాలిక పెంపు ప్రకటన, బకాయిల చెల్లింపు, ఆరోగ్య కార్డు పరిమితి పెంపు, అంచనా పుస్తకాల విధానం రద్దు. ఈ ఆరు డిమాండ్లను సూపర్ సిక్స్ గా పిలుస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఏపీటీఎఫ్ డిమాండ్ చేసింది. శ్రీకాళహస్తి పట్టణంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఆడిట్ కమిటీ సభ్యుడు జి. సుధాకర్, పట్టణ శాఖ నాయకులు సేతు వాహన, హరి బాబు, కరుణ ప్రసాద్, హేమలత, రేఖ, ప్రసూన పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి –సత్యవేడు ఆర్సి ఇంచార్జి:**



సత్యవేడులో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్ఆర్సిపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం పట్టణంలోని డాక్టర్ వైయస్సార్ విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగింది. ఈ నేపథ్యంలో వైయస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిరంజన్ రెడ్డి, సోమశేఖర్, బెల్ట్ రమేష్, మస్తానమ్మ తదితరుల సమక్షంలో సంబరాలు జరుపుకున్నారు. తదనంతరం ఎంపీ మిథున్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పుర ప్రజలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి బలోపేతం చేయడంలో ఎంపీ మిథున్ రెడ్డి కీలక భూమిక పోషించినట్టు గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా, అన్నమయ్య జలాల్లో 75 సెగ్మెంట్లకు ఇంచార్జిగా వ్యవహరిస్తూ పార్టీ పటిష్టతకు ఎనలేని సేవ చేసినట్టు తెలిపారు. జిల్లాలో వైఎస్ఆర్ సీపీకి పట్టుకొమ్మగా నిలిచిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తనయుడు మిథున్ రెడ్డి రానున్న కాలంలో మళ్లీ వైఎస్ఆర్సిపి పార్టీని అధికారం తీసుకురావడానికి పార్టీ శ్రేణులు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలోశ్రీరాములు రెడ్డి, రాబర్ట్,శ్రీధర్ రెడ్డి, పలని, గురుప్రసాద్, ఎంపీ రవి, మాణిక్యం, జోసఫ్, పూలపలని, జయ, సర్పంచ్ శేఖర్, బాలకృష్ణ, సురేష్, సుధాకర్, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి

### - ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు

**ప్రజాభూమిప్రతినిధి – చంద్రగిరి**








తిరుపతి ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధునికరణ, ప్రారంభోత్సవానికి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు . 2024 ఎన్నికల సమయంలో మీడియా తరపున నాకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఆధునికరణ మ సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా నా ధన్యవాదములు తెలుపుతున్నాను అని తెలియజేశారు. గతంలో చెప్పిన విధంగా ప్రెస్ క్లబ్ కు 25 సెంట్లు స్థలం కేటాయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటా అని ప్రెస్ క్లబ్ కు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని మీడియా మిత్రులకు ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మీడియా మిత్రులు నాకు కుటుంబ సభ్యులు లాంటి వారు అని గతంలో మీడియా మిత్రులకు ఇచ్చిన ఇంటి స్థలాలను రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు కిరణ్ రాయల్, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిమ్మచీకట్లో నాయుడుపేట వీధులు...

### వెలగని వీధి దీపాలతో ప్రజల ఇబ్బందులు

### విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం

**ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేట టౌన్ :**



నాయుడుపేట పట్టణంలోని రాజగోపాలపురం వీధులు మూడు రోజులుగా చీకట్లో మగ్గిపోతున్నాయి. వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు చీకట్లో దొంగతనాలు, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుప్పెట్లో ప్రాణాలు పెట్టుకుని రాత్రివేళ బయట తిరగాల్సి వస్తోంది అని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక విద్యుత్ శాఖ అధికారులు ఈ సమస్యను పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల అసంతృప్తి పెరుగుతోంది. నాయుడుపేట వంటి పట్టణంలో ప్రజల భద్రతను కాపాడాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ప్రజలు ఎంతసేపు ఇబ్బందులు పడితేనే అధికారులు మేల్కొంటారు అంటూ నివాసులు ప్రశ్నిస్తున్నారు. పట్టణంలోని అనేక వీధుల్లో ఇదే సమస్య కొనసాగుతున్నదని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలు అధికారులు వెంటనే చర్యలు తీసుకుని వీధి దీపాలను మరమ్మతు చేసి వెలిగించాలని కోరుతున్నారు.

### మామిడి రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

## గిట్టుబాటు ధర కింద కేజీ తోటాపురి మామిడికి రూ.4 ప్రకటించిన ప్రభుత్వం

**ప్రజాభూమిప్రతినిధి – చిత్తూరు**

మామిడి రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలిచిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు కేజీ తోతాపురి రూ.4 చొప్పున రూ.160 కోట్లకు పైగా ఈ నెల 20 నుండి 25 వ తేదీలోపు దాదాపు 37 వేల మంది రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో మామిడి రైతులకు జమ చేయనున్న సబ్సిడీ పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ మామిడి సీజన్ లో సుమారు 37 వేల మంది రైతుల నుండి గుజ్జు పరిశ్రమలు మరియు ర్యాంపు ల ద్వారా దాదాపు 4.10 మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. చివరి కేజీ వరకు కూడా కొనుగోలు చేయడం జరిగిందని, పరిశ్రమలు, ర్యాంపు ల వద్ద కేజీ రూ.8/- అందించడం జరిగిందని, ప్రభుత్వం సబ్సిడీ కింద రూ.4/- అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సెప్టెంబర్ 20 నుండి 25 వ తేదీ లోపు రైతుల ఖాతాలకు డిబిటి పద్ధతిలో సుమారు రూ.160 కోట్లు సబ్సిడీ జమ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి గత రెండు నెలల నుండి క్షేత్ర స్థాయిలో వివరాలను సేకరించామన్నారు. గుజ్జు పరిశ్రమల నుండి 2.35 మెట్రిక్ టన్నులు, ర్యాంపు ల నుండి 1.65 మెట్రిక్ టన్నులు మొత్తం 4.10 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. దక్షిణ భారత దేశం ఇంత మొత్తంలో మామిడి రైతులకు సబ్సిడీ అందించడం జరగలేదని, రైతులు గుర్తించాలన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన మామిడిని బట్టి ఒక్కొక్క రైతుకు సుమారు 10 టన్నుల మామిడికి గానూ రూ.40 వేలు చెల్లించడం జరుగుతుందన్నారు. పరిశ్రమల నుండి చెల్లించే నగదు మామిడి గుజ్జు అమ్మకంను బట్టి రైతులకు పరిశ్రమల యాజమాన్యం అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పంటల అభివృద్ధి కి సుమారు రూ.20 కోట్లు ఖర్చు చేయగా, మామిడి కాయల కవర్లు, కొత్త మొక్కలు, మౌలిక సదుపాయాలు, ట్రైనింగ్ కి సంబంధించి రూ.10 కోట్లు ఖర్చు చేశామన్నారు. 10,500 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ కొరకు రూ.100 కోట్లకు పైగా ఉపకరణాలు అందించడం జరిగిందన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శుక్రవారం 12, సెప్టెంబర్ 2025


## బేటీ బచావో - బేటీ పఢావో అవగాహన కార్యక్రమం




ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలంలోని బూడిదలవాగు గిరిజన కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ బచావో - బేటీ పఢావో కార్యక్రమంతో పాటు సంకల్ప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, గృహ హింస, కిశోరి బాలికల విద్య, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కోట సీడీపీఓ మునికుమారి, సూపర్‌వైజర్ బుజ్జమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త విజయ, తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం బాలికల సంక్షేమం, విద్య, ఆరోగ్యం పై దృష్టి సారించింది. స్థానిక మహిళలు, తల్లులు పెద్ద ఎత్తున హాజరై అవగాహన పొందారు. ఈ కార్యక్రమం సమాజంలో మహిళల సాధికారతకు, బాలికల హక్కుల రక్షణకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు...

## యూరియాతో ఇప్పుడు పనిలేదు వ్యవసాయం పై సంజీవయ్యకు అవగాహన లేదు- నెలవల

### -వైసిపి నాయకులు సంజీవయ్య అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారంటూ విరుచుకువడిన నెలవల సుబ్రహ్మణ్యం



ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేట రూరల్

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలో ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఉన్న రైతులకు యూరియాతో అవసరం లేకున్నా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వ్యవసాయం పై అవగాహన లేకుండా మాట్లాడటం విచిత్రంగా ఉందని మాజి ఎంపి,ఎమ్మెల్యే నెలవల సుభ్రమణ్యం వైసిపి నాయకులపై విరుచుకుపడ్డారు. వైసీపీ అద్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయం వద్ద చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నెలవల సుభ్రమణ్యం మాట్లాడుతూ రైతు సమస్యలు,ప్రజా సమస్యల పైన పోరాడాలంటే ముందు వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లాలని ఆయన సూచించారు.ఆయన వెంట సమావేశం లో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్ , టిడిపి అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి,రైతు సేవ సహకార సంఘం చైర్మన్ ఎజి కిషోర్, టిడిపి బీసీ సెల్ నేత చిట్టేటి పెరుమాళ్, పచ్చవ మాధవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు కష్ట నష్టాలు పై ఆందోళన

### యంఎల్ఏ, సబ్ కలెక్టర్, ఆర్ఎంవో, సూపరింటెండెంట్‌లు మా పై కనికరిం చూపండి



ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు ఆర్సి ఇంచార్జి

తిరుపతి జిల్లా గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని పారిశుధ్య కార్మికులు కష్ట నష్టాలు పై గురువారం ఆందోళనకు దిగారు. తమకు జీతాలు లేవు ఇయస్ఐ, ఈపీయఫ్ అందడం లేదని తమ పై కనికరించండి అంటూ గూడూరు యంఎల్ఏ పాశం సునీల్



కుమార్, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సూపరింటెండెంట్ డా.సరీనాలను వేడుకొంటున్నామని తమ బాదలను ఇబ్బందలను వినతి పత్రం రూపంలో అందించారు. గూడూరు ఆర్ఎంఓ, సూపరింటెండెంట్ కి పారిశుధ్య కార్మికులు విన్నవించుకున్నారు. మేము ఫస్ట్ ఆబ్బె జక్త ప్రవేట్ లిమిటెడ్ ఏజెన్సీ ద్వారా ఏరియా హాస్పిటల్ గూడూరు నందు శానిటేషన్ వర్కర్స్ గా పని చేస్తున్నాము మాకు జీతాలు అదేవిధంగా మాకు ఈపీఎఫ్, ఈఎస్ఐ జమ చేయలేదు. మాకు జీతాలు ఈపీఎఫ్, ఈఎస్ఐఐ అందించవలసిందిగా కోరుతున్నాము. అప్పటి వరకు శానిటేషన్ వర్కర్స్ అయినా మేము మా శానిటేషన్ వర్క్ ని నిలిపివేస్తున్నాము. మాకు ఆందోళనగా ఉంది జీతాలు రావని తెలిసింది. కొత్త ఏజెన్సీ వస్తే మా జీతాలు ఈపీఎఫ్, ఈఎస్ఐఐ అందవు. మా కుటుంబానికి కుటుంబాల్ని గమనించి మా సమస్యను పరీక్షించగలరని అభ్యర్థిస్తున్నాము అని గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు వేడుకున్నారు...

## మా దళితవాడకు ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయండి

ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట దళితవాడ మరియు పల్లగుంటలో విద్యుత్ లోడు ఎక్కువగా ఉండడం వల్ల మా దళితవాడ వరకు ప్రత్యేకంగా ట్రాన్స్ఫార్మర్ కావాలని మరియు మెయిన్ సైడ్ కాలువ మరమ్మత్తులు, పల్లగుంట నందు ప్రధాన సమస్యగా ఉన్నటువంటి సైడ్ కాలువ నిర్మాణం కొరకు స్థానికులు వెళ్లి నల్లపరెడ్డి వినోద్ రెడ్డికి విన్నవించుకున్నారు. వెంటనే విద్యుత్ ఏఈ అనంతరావు, కోట టౌన్ లైన్మెన్ కరిముల్లా, ఆర్ డబ్ల్యు ఏఈ అరవిందతో ఆ ప్రాంతాలకు వెళ్లి పరిశీలించి సైడ్ కాలువ పనులను ఎమ్మెల్యే సహకారంతో పంచాయతీ నిధులతో రేపటి నుండే పనులు జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుర్ర పద్మమ్మ, వార్డ్ మెంబర్ కిరణ్ కుమార్, రాయపు.పోలయ్య, రమేష్, శ్రీకాంత్, చరణ్, బాబి, సిద్విలాస్, పాల్గొన్నారు...



## వైఎస్ఆర్సిపి నాయకులను పరామర్శించిన చెవిరెడ్డి హర్షిత రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - చంద్రగిరి

చంద్రగిరి మండలంలోని వైఎస్ఆర్‌సీపీ నేతల ఇళ్లకు వెళ్లిన వైఎస్ఆర్‌సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆప్యాయంగా వలుకరిస్తూ.. విషాదం నెలకొన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా గంగుడుపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ సానుభూతి పరుడు దేవేంద్రరెడ్డి పందిగుంట కొండమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం రాయల పురం పంచాయతీ సర్పంచ్ వెంకటయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి ఇంటికి రావడంతో ఆయనను పరామర్శించారు. రాయలపురంలో నివాసముంటున్న పలువురు వైఎస్ఆర్‌సీపీ సానుభూతి పరుల ఇళ్లకు వెళ్లి వారిని కూడా పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నేతలు బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, పాకాల చరణ్ రెడ్డి, బి.క్రిష్ణారెడ్డి, ఆర్ఎస్ మస్తాన్, సిద్ధిక్ భాషా విజయకుమార్ రెడ్డి, సూరి, ఈశ్వర్ రెడ్డి, దేవరాజులు రెడ్డి, చిరంజీవిరెడ్డి, భరత్, కత్తిహరి, వాసు, బాలాజీ, అనందయ్యలతో పాటు మరికొంత మంది స్థానికే నాయకులు వున్నారు...

## ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు ఉన్న సి.పి రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి అవ్వడం సంతోష కరం

### - సూళ్లూరుపేట ఏఎంసి డైరెక్టర్ దొరవారిసత్రం భారతీయ జనతా సీనియర్ నాయకుడు వేలూరు చంద్రశేఖర్



ప్రజాభూమి ప్రతినిధి - దొరవారిసత్రం

ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు కూడకట్టుకున్న సి.పి రాధాకృష్ణన్ 15వ ఉపరాష్ట్రపతి గా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉందని సూళ్లూరుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొరవారి సత్రం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు వేలూరు చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రెండు సార్లు కోయంబతూర్ ఎంపీగా అలాగే తమిళనాడు బీజేపీ పార్టీ అధ్యక్షునిగా పని చేసిన సీపీ రాధాకృష్ణ కొన్ని రాష్ట్రాలకు మహారాష్ట్ర, జారండ్, తెలంగాణ వంటి రాష్ట్రాలకు గవెర్నర్ గా కూడా పని చేసారని అలాంటి సీనియర్ నాయకులు ఉపరాష్ట్రపతిగా ఎన్నికవడం పట్ల సంతోషంగ ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంతో మనదేశం ప్రపంచ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలుగా ఉన్న దేశాలతో పోటీ పడుతూ ఆత్మనిర్భర్ భారత్గా సత్తా చాటుతోందన్నారు. 2047 కల్లా వికసిత్ భారత్ గాను అఖండ భారత్గా మరలా పూర్వవైభవం సాధించే దిశగా నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అలాగే సూళ్లూరుపేట నియోజవర్గ పరిధిలోని నాయుడుపేట పట్టణానికి చెందిన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మరింత ముందుకి వెళుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# మామిడి రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

- జిల్లాలో ఈ మామిడి సీజన్ లో 4.10 మెట్రిక్ టన్నుల పైగా తోతాపురి మామిడి గుజ్జు పరిశ్రమలు కొనుగోలు
- గిట్టుబాటు ధర కింద కేజీ తోటాపురి మామిడికి రూ.4 ప్రకటించిన ప్రభుత్వం
- 37 వేల రైతులకు సంబంధించి ఈ నెల 20 తరువాత రూ.160 కోట్లు పైబడి సబ్సిడీ జమ చేయనున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఉద్యాన పంటల అభివృద్ధికి రూ.20 కోట్లు ఖర్చు . .
- రూ.10 కోట్లకు పైగా మామిడి పంట అభివృద్ధి కి కేటాయింపు : జిల్లా కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు

మామిడి రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలిచిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు కేజీ తోతాపురి రూ.4 చొప్పున రూ.160 కోట్లకు పైగా ఈ నెల 20 నుండి 25 వ తేదీలోపు దాదాపు 37 వేల మంది రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం లో మామిడి రైతులకు జమ చేయనున్న సబ్సిడీ పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ మామిడి సీజన్ లో సుమారు 37 వేల మంది రైతుల నుండి గుజ్జు పరిశ్రమలు మరియు ర్యాంపు ల ద్వారా దాదాపు 4.10 మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. చివరి కేజీ వరకు కూడా కొనుగోలు చేయడం జరిగిందని, పరిశ్రమలు, ర్యాంపు ల వద్ద కేజీ రూ.8/- అందించడం జరిగిందని, ప్రభుత్వం సబ్సిడీ కింద రూ.4/- అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సెప్టెంబర్ 20 నుండి 25 వ తేదీ లోపు రైతుల ఖాతాలకు డిబిటి పద్ధతిలో సుమారు రూ.160 కోట్లు సబ్సిడీ జమ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి గత రెండు నెలల నుండి క్షేత్ర స్థాయిలో వివరాలను సేకరించామన్నారు. గుజ్జు పరిశ్రమల నుండి 2.35 మెట్రిక్ టన్నులు, ర్యాంపు ల నుండి 1.65 మెట్రిక్ టన్నులు మొత్తం 4.10 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. దక్షిణ భారత దేశం ఇంత మొత్తంలో మామిడి రైతులకు సబ్సిడీ అందించడం జరగలేదని, రైతులు గుర్తించాలన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన మామిడిని బట్టి ఒక్కొక్క రైతుకు సుమారు 10 టన్నుల మామిడికి గానూ రూ.40 వేలు చెల్లించడం జరుగుతుందన్నారు. పరిశ్రమల నుండి చెల్లించే నగదు మామిడి గుజ్జు అమ్మకంను బట్టి రైతులకు పరిశ్రమల యాజమాన్యం అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పంటల అభివృద్ధి కి సుమారు రూ.20 కోట్లు ఖర్చు చేయగా, మామిడి కాయల కవర్లు, కొత్త మొక్కలు, మౌలిక సదుపాయాలు, ట్రైనింగ్ కి సంబంధించి రూ.10 కోట్లు ఖర్చు చేశామన్నారు. 10,500 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ కొరకు రూ.100 కోట్లకు పైగా ఉపకరణాలు అందించడం జరిగిందన్నారు. సబ్సిడీ కి స్పందించి ప్రభుత్వం ఇచ్చిన సూచనలను మాత్రమే రైతులు గుర్తుంచుకోవాలని, బయట వ్యక్తుల మాటలు నమ్మవద్దని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక రంగ అభివృద్ధి కి సహకారం అందిస్తుందని, ముఖ్యమంత్రి మామిడి రైతులు మరియు గుజ్జు పరిశ్రమల శ్రేయస్సును ఆలోచిస్తున్నారు. సబ్సిడీ జమ కాని రైతులు ఆందోళన చెందవద్దని, ఆర్ ఎస్ కే ల వద్దకు వెళ్లి సమస్యలను తెలియపరిస్తే జమ చేస్తామన్నారు.

## ప్రజాభూమి కథనానికి స్పందించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు

### ఎక్స్ ట్రా బేక్స్‌లో ఫంగస్ పట్టిన ఆహార పదార్థాలు విక్రయాలు అనే కథనానికి స్పందించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు- బేకరీ యాజమాన్యానికి నోటీసులు



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం విద్యానగర్ లోని ఎక్స్ ట్రా బేక్స్ బేకరీ పై "ఎక్స్ ట్రా బేక్స్ లో ఫంగస్ పట్టిన ఆహార పదార్థాలు విక్రయాలు" అనే కథనానికి స్పందించిన ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఎన్. మద్దులేటి విద్యానగర్ లోని ఎక్స్ ట్రా బేక్స్ బేకరీ పై ఆకస్మికంగా వారి సిబ్బందితో తనిఖీ చేసారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..దాడుల్లో భాగంగా కుళ్ళిన



పండ్లు, ఎక్కువ కాలం నిలువ చేసిన బ్రెడ్లు, కాల పరిమితి దాటిన అనేక రకాల పిండి వంటకాలను గుర్తించమని అన్నారు. ఈ బేకరీకి సంబంధించి మెయింటినెన్స్ పూర్తిగా లేదని ఇలా ఉంటే కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు మాట్లాడుతూ..జిల్లా అధికారి వచ్చి పర్యవేక్షణ చేస్తున్నప్పుడు షాపులో పని చేస్తున్నటువంటి వాడు రౌడీయిజం చేస్తున్నాడని ఈ బేకరీలో రౌడీయిజాన్ని పెంచు పోషిస్తున్నారా అని అడిగారు. ఇలాంటి రౌడీయిజానికి భయపడేది లేదంటూ ఎక్కడ న్యాయం జరిగిన భారతీయ జనతా పార్టీ తరఫున మేముంటామని ఆయన అన్నారు. వారి వెంట కోట మండల బిజెపి అధ్యక్షులు పులి సురేష్, బిజెపి సీనియర్ నాయకులు శరత్ చంద్ర రెడ్డి, యువ నాయకుడు సుధీర్ రెడ్డి, వెంకటేశ్వర్లు ఉన్నారు...

## ఫర్నిచర్ సెక్టార్ లో ఉద్యోగ అవకాశాలు

### -తిరుపతి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్ లోకనాథం

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

ఫర్నిచర్ సెక్టార్ లో ఉచిత శిక్షణ, ఉచిత వసతి, ఉద్యోగ అవకాశాలు కొరకు దరఖాస్తులుకు ఆహ్వానించడం జరుగుతుంది అని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్ లోకనాథం తెలిపారు. గురువారం ఒక ప్రకటనలో ఆర్ లోకనాథం వివరాలు తెలుపుతూ తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్ వెంకటేశ్వర్ సూచనలు మేరకు పదో తరగతి పాస్ లేదా ఆపైన చదువుకున్న యువతీ యువకులకు హైదరాబాదు నందు ఫర్నిచర్ సెక్టర్ లో ఉచిత శిక్షణ, ఉచిత వసతి, బహుళ జాతీయ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించబడు తాయన్నారు. హైదరాబాదు నందు ఫర్నిచర్ సెక్టార్, స్కిల్ ఇండియా లో భాగంగా, ఆసక్తి కలిగినటువంటి 16 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపల ఉన్న యువతి యువకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఎఫ్ ఎఫ్ ఎస్ సి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఎంఎస్‌టిఐ లోపల, అంబర్పేట్, తెలంగాణ లో సెలెక్ట్ అయినా వారికీ 3 నెలలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫర్నిచర్ సెక్టార్లో ఇన్స్టాలేషన్, మిషన్ ఆపరేషన్స్ లో మూడు నెలల పాటు శిక్షణ తీసుకున్న తర్వాత యువతీ యువకులకు 6 నెలలపాటు బహుళ జాతీయ కంపెనీలలో అప్రెంటిషిప్ స్కీం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయన్నారు. కావున తిరుపతి జిల్లాలో ఉన్న యువతీ యువకులు ఈ ఫర్నిచర్ సెక్టార్ లో ఉచిత శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరములకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్ను 7673976699 సంప్రదించాలన్నారు.

## కేంద్ర ఆర్థిక మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఆర్థిక మంత్రి



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం తిరుపతిలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి విచ్చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. వారు ఇటీవల ప్రకటించిన జీఎస్టీ రేటు మార్పులు, ఇతర ఆర్థిక అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, శ్రీకాళహస్తి సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ అధికారులు భానుప్రకాశ్ రెడ్డి, కిరణ్మయి, రాష్ట్ర జిఎస్టి అదనపు సంచాలకులు నాగేంద్ర, టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కులో వాకర్స్ కి అన్ని వసతులు కల్పించండి

### -కమిషనర్ ఎన్.మౌర్య



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి నగరం

పద్మావతి పార్కులో వాకర్స్ కొరకు వాకింగ్ ట్రాక్ బాగు చేసి, జిమ్ పరికరాలకు మరమ్మత్తులు చేయించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం పద్మావతి పార్కు పక్కనే ఉన్న మస్టర్ గదిని కార్పొరేటర్ షాలిని, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. పార్కు పక్కన పుట్ పాత్ పైన ఉన్న షాపులు తొలగించాలని మస్టర్ గది పక్కన ఉన్న మరుగుదొడ్లలో కుళాయిలు బాగు చేయించాలని వాకింగ్ ట్రాక్ బాగు చేయించాలని టీడీపీ నాయకులు శ్రీధర్ వర్మ, వాకర్స్ కమిషనర్ ను కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..పద్మావతి పార్కుకు వచ్చే వారి కొరకు వాకింగ్ ట్రాక్ బాగు చేసి జిమ్ పరికరాల మరమ్మత్తులు చేయించాలని అన్నారు. పార్కులో ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో మొక్కలు నాటి సుందరంగా తీర్చి దిద్దాలని అధికారులకు సూచించారు. అలాగే మరుగుదొడ్ల లో నీటి కుళాయిలు ఏర్పాటు చేసి నీరు వృథా కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పుట్ పాత్ లపై ఉన్న దుకాణాలు తొలగించి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మధు, డి.ఈలు మహేష్, శిల్ప, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు...

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

శుక్రవారం 12, సెప్టెంబర్ 2025

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ విజయవంతం

## - కృత్రిమ ఎరువుల కొరత వైసిపి సృష్టి
## - మాజీ ఎమ్మెల్యే ఎస్వీవి నాయుడు

ప్రజాభూమి - శ్రీకాళహస్తి టౌన్ :



ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఏడాది న్నర కాలంలోనే సఫలీకృతం చేస్తూ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విశేష ఫలితాలు సాధించిందని మాజీ ఎమ్మెల్యే ఎస్వీవి నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా మారాయని పేర్కొన్నారు. అనంతపురంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సంయుక్తంగా నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ ఘనవిజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తూ మరోసారి ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తేవడానికి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు అయితే కొంతమంది వైసిపి నేతలు ప్రజల్లో, రైతుల్లో అనవసర ఆందోళన రేపేలా అసత్య ప్రచారాలు చేస్తూ ఉన్నారని ఎస్వీవి నాయుడు మండిపడ్డారు. రైతులకు ప్రభుత్వం ఎరువులు సరఫరా చేయడం లేదంటూ పోరుబాట పేరుతో వైసిపి నేతలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవానికి రైతాంగానికి అవసరమైన యూరియా, ఇతర ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయి. అని ఆయన స్పష్టం చేశారు.. సీఎం చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనతో ప్రజల మనసులు గెలుచుకుంటున్నారని, వైసిపి నేతల బురిడీ మాటలను రైతులు, ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఎస్వీవి నాయుడు స్పష్టం చేశారు. ఇకనైనా వైసిపి నేతలు అసత్య ప్రచారాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# బాల వివాహ రహిత ప్రపంచాన్ని సృష్టించడం మన బాధ్యత...

## - ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి.

ప్రాజభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :




సమాజంలో బాల్య వివాహాలను నివారించడానికి ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 12వ తారీకు నుండి 14 వ తారీకు వరకు గ్లోబల్ ఇంటర్ ఫెయిత్ ప్లెడ్జ్ వీకెండ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలోని భాగంగా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేవాలయాలు, చర్చిలు, మసీదులలో మత గురువులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్ లోని భాగంగా శ్రీకాళహస్తిలో నీ షిరిడి సాయిబాబా మందిరంలో పురోహితులు , ఆలయ సిబ్బంది మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ తో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి మాట్లాడుతూ వివాహాలు జరగడానికి వేదికైనటువంటి దేవాలయాలు, మసీదులు మరియు చర్చిలలో బాల్య వివాహాల పైన అవగాహన కల్పించడం చాలా మంచి కార్యక్రమమని వివరించారు. మత పెద్దలతో బాల్వివాహాల గురించి చర్చించి వారి ద్వారా సమాజానికి సందేశం ఇప్పించగలిగితే ప్రజల్లో అవగాహన మరికొంచెం పెరుగుతుందన్నారు. దేవాలయాల్లో పురోహితులు మరియు ఆలయ సిబ్బంది ఈ కార్యక్రమానికి ఎంతగానో సహకరించి బాల్య వివాహాలకు సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసిన కఠినంగా ఖండిస్తామని ఈ కార్యక్రమం ద్వారా వారు తెలియజేయడం చాలా సంతోష్కర విషయమని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శశిధర్ స్వామి, ఆలయ సెక్రటరీ నాగరాజు నాయుడు, జగదీష్ రెడ్డి, టీఎస్ రామగుప్త, శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ భాగ్యలక్ష్మి, టి మరియమ్మ, ఎం సుకన్య, ఎస్ మంజుల, పి హరిత, ప్రగతి సంస్థ కోఆర్డినేటర్ రాజారెడ్డి, కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ చందమామల కోటయ్య,లత, మోహన్ బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతరామన్



ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. శ్రీ గాయత్రి విశ్రాంతి గృహానికి చేరుకున్న ఆమెకు టిటిడి అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి ఘన స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి కుటుంబంతో కలిసి శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు. కేంద్ర మంత్రి ఆహ్వానించిన వారిలో సివిఎస్ఓ మురలీకృష్ణ, రిసెప్షన్ డిప్యూటీ ఈఓ భాస్కర్, ఓఎస్డీ తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో కమ్మపల్లి, కుప్పంబాదూరు పీహెచ్సీల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

## వైద్యాధికారులు డాక్టర్ ఛత్రప్రకాష్ రెడ్డి, డాక్టర్ పూర్ణ

ప్రజాభూమి ప్రతినిధి - తిరువతి నగరం



టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఆధ్వర్యంలో గురువారం రామచంద్రాపురం మండలం లోని కమ్మపల్లి, కుప్పంబాదూరు పి హెచ్సీల్లో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారులు డాక్టర్ ఛత్రప్రకాష్ రెడ్డి, డాక్టర్ పూర్ణ తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతో పాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

**పింక్ బస్ క్యాంపుల వివరాలు :** సెప్టెంబర్ 15న పాకాల, దామలచెరువు. సెప్టెంబర్ 18న దామినేడు, రేణిగుంట. సెప్టెంబర్ 22న మంగళం, తారకరామానగర్. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ చైతన్య భాను, ఎంపిహెచ్ఈవో ప్రసాదరావు, సిహెచ్ఓ రమేష్ బాబు, పిహెచ్సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఆడబిడ్డను బతకనిద్దాం - సిపిఎం

- ఆడబిడ్డలను తల్లి గర్భంలో హత్య చేస్తున్న దుర్మార్గులను శిక్షించాలి
- స్కానింగ్ సెంటర్ల మోసాలను అరికట్టాలి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



తల్లి గర్భంలోని ఆడపిల్లలను అంతమొందిస్తున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట తిరుపతి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. గురువారం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సమక్షములో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు మండలాల్లో వెయ్యి మంది మగ పిల్లలకు 629 మంది ఆడపిల్లలు ఉన్నారని గుర్తించారన్నారు. జిల్లాలో సరాసరి 916 ఉండగా 287 మంది ఆడపిల్లలు ఈ ప్రాంతంలో తగ్గడానికి ప్రధాన కారణం స్కానింగ్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసి సంబంధిత వ్యక్తులకు చెప్పడం ఆసుపత్రిలో గర్భంలోని ఆడ శిశువులను అంతమొందించడం జరుగుతున్నదన్నారు. ఈ దుర్మార్గానికి కారకులైన స్కానింగ్ సెంటర్ల వారిని గూడూరు నాయుడుపేట ప్రాంతంలో నెలకొన్న ఆసుపత్రుల యజమానులను కనుగొని కఠినంగా శిక్షించాలని సిపిఎం కోరుతున్నదన్నారు. ప్రభుత్వ మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ అధికారులు ఈ విషయం సీరియస్ గా పట్టించుకోలేదనేది తేలుతున్నదన్నారు. ఆడపిల్లలు తగ్గిపోవడం వల్ల సమాజంలో విపత్కర పరిస్థితులు ఏర్పడతాయని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారన్నారు. ఇప్పటికే మగ పిల్లలకు పెళ్లిళ్లు గాని పరిస్థితి ఏర్పడిందన్నారు. సమాజం ముందుకు సాగకుండా అడ్డంకులు ఏర్పడడానికి ఈ పరిణామం తోడ్పడుతుందన్నారు. రాజకీయ పార్టీలు అధికార యంత్రాంగం మహిళా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు తగు చర్యలు తీసుకొని ఈ పరిస్థితిని చక్కదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నద న్నారు. ఆడబిడ్డను బతకనిద్దాం, ఆడబిడ్డను చదవనిద్దాం, ఆడబిడ్డను ఎదగనిద్దాం, అనే నినాదంతో ముందుకు సాగాలని విజ్ఞప్తి చేస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం దోషులపైన కఠిన చర్యలకు పూను కోని పరిస్థితుల్లో ఆందోళనకు సిద్ధపడాలని ప్రజలను కోరుతున్నామన్నారు.

# నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అనంతపురం కు బదిలీ

## - నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్ గా హిమాన్షు శుక్లా

ప్రజాభూమిప్రతినిధి - నెల్లూరు




రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాల కలెక్టర్లను బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీలలో నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అనంతపురం కు బదిలీ అయ్యారు.నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్ గా హిమాన్షు శుక్లా నియమించబడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గా ప్రభాకర్రెడ్డి, విజయనగరం కలెక్టర్గా రామసుందర్రెడ్డి నియమితులయ్యారు. తూర్పుగోదావరి- కీర్తి చేకూరు, గుంటూరు- తమీమ్ అన్సారియా, పల్నాడు - కృతిక శుక్లా, బాపట్ల - వినోద్కుమార్, ప్రకాశం - రాజాబాబు, నెల్లూరు -హిమాన్షు శుక్లా, అన్నమయ్య- నిషాంత్కుమార్, కర్నూలు-సిరి, సత్యసాయి - శ్యామ్ ప్రసాద్, అనంతపురం జిల్లా కలెక్టర్గా ఆనంద్ నియమితులయ్యారు.




# సాధ్యమైనంత త్వరగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తా

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి నగరం



ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తునట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. చంద్రగిరి నియోజక వర్గంలోని అన్ని మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి తిరుపతి రూరల్ మండలం లోని రఘునాథ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆరు మండలాల నుంచి వచ్చిన ప్రజలు నుండి అర్జీలు స్వీకరించి ఎదుర్కొంటున్న సమస్యను విన్న ఎమ్మెల్యే. ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ ఆయా మండలాలకు సంబంధించిన అధికారులకు అందజేస్తా అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ..ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్, తహసిల్దార్ కార్యాలయలలో ప్రజా వేదిక నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన వారి సమస్యను విన్న ఎమ్మెల్యే. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తా అని తెలిపిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కూటమి పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు...

# మీకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించండి- కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి నగరం



జాతీయ మహిళా సాధికారిత సదస్సులో ఎవ్వరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వహించి సదస్సును విజయవంతం చేయాలని కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ నెల 14, 15 తేదీలలో తిరుపతిలో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ కు విధులు కేటాయించిన అధికారులతో గురువారం సాయంత్రం కమిషనర్ సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లు, తదితర అంశాల పై అధికారులకు విధులు కేటాయించామని తెలిపారు. విధుల్లో ఎవ్వరూ అలసత్వం వహించకుండా ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. వచ్చిన అతిథులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూసుకోవాలని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జి.ఎం.చంద్రమౌళి, తుడా ఈ.ఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్ లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతు మాధవ్, రవి, ఏసిపి మూర్తి, మధు, డి.ఈలు రమణ, మహేష్, మధు, శిల్ప , వెంకట ప్రసాద్, లలిత, రాజు, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు...

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి - ఏఐఆర్ఆర్ఎఫ్

## - రేణిగుంటలో పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం


ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :



రేణిగుంట రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కార్యాలయంలో సమావేశం జరిగింది. ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎస్.శ్రీధర్, సౌత్ సెంట్రల్ రైల్వే జోనల్ సెక్రటరీ పి.యుగంధర్ ముఖ్య అతిథులుగా పాల్గొనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మార్చి 25న పెన్షనర్ల నియమాలను మార్చుతూ తెచ్చిన ఆర్థిక బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని, దానికోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఎనిమిదవ పే కమిషన్ ఇప్పటికీ ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని ఏఐఆర్ఎఫ్ వ్యాఖ్యానించారు తరపున పెన్షనర్ల ఆరోగ్యం, ఇతర సమస్యలపై ఉన్నతాధికారులతో చర్చలు జరిపి పలు ఆదేశాలు ఇప్పించామని వివరించారు.. డిజిటల్ లిటరసీ ప్రోగ్రామ్లో శ్రీ శ్యామ్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రేణిగుంట పెన్షనర్ అసోసియేషన్ బ్రాంచ్ చైర్మన్ ఎస్.అసన్ సాహెబ్, బ్రాంచ్ సెక్రటరీ జి.జయంత్ కుమార్, ఆఫీస్ బేరర్లు ఏ.రవింద్రబాబు, షణ్ముగం, షరీఫ్, తిమ్మారెడ్డి, శ్రీనివాసులు,పి.ఆర్.రెడ్డి, రేణిగుంట గ్రామ సర్పంచ్ ఆర్.నాగేశం, ఎస్.అబ్దుల్ సలీం, పి.కృష్ణయ్య, ఎస్.కె.అల్లబక్ష్, కే.రంగయ్య,వి.రామమూర్తి, జి.రాజేంద్ర ప్రసాద్, పి.వెంకటేశ్వర్లు, అప్పారెడ్డి, బి.రాజేంద్రన్, అబ్దుల్ సలీం, సుబ్రమణ్యం, సి.జి.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యం గౌడ్ మృతికి సంతాపం తెలిపిన పాకాల ఈడిగ గౌడ సంఘం సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి - చంద్రగిరి



చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పెద్దరామాపురం పంచాయతీ చిగరపల్లికి చెందిన ఈడిగ గౌడ్ సంఘం సభ్యుడు కె.సుబ్రహ్మణ్యంగౌడ్ అనారోగ్యం కారణంగా బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకొన్న ఈడిగ గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, సంఘం సభ్యులు కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి గౌడ సంఘం తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పాకాల మండలం ఈడిగ గౌడ సంఘం తరపున దహన క్రియలు కోసం పది వేల రూపాయలు మృతుని భార్య కె.గీతకి అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు గౌడ్, గోపి, కుమార్, రెడ్డెప్ప, మునిరత్నం, వెంకటేష్, చెంగలరాయులు, హేమంత్ తదితరులు పాల్గొన్నారు...

# జాతీయ మహిళా సాధికారిత సదస్సు కు సంబంధించి లైజన్ అధికారులు బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలి

- ఆంధ్రప్రదేశ్ లేజీస్లేటివ్ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్
- ఈ నెల 14, 15 వ తేదీళో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత సదస్సు ను విజయవంతం చేయాలి
- జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్

ప్రజాభూమిబ్యూరో - తిరుపతి

ఈ నెల 14, 15వ తేదీ లలో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత సదస్సుకు విధులు కేటాయించిన లైజన్ అధికారులు బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలి అని ఆంధ్రప్రదేశ్ లెజీస్లేటివ్ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు జాతీయ మహిళా సాధికారత సదస్సు కు సంబంధించిన లైజన్ అధికారుల శిక్షణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ డిఆర్ఓ నరసింహులుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ మాట్లాడుతూ జిల్లాలో 14,15వ తేదీల్లో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత సదస్సుకు కేటాయించిన లైజన్ అధికారులు బాధ్యతగా వారి విధులను నిర్వహించాలని తెలిపారు. ముందస్తుగా కార్యక్రమాల వివరాలను తెలుసుకుని ఉండాలన్నారు.ప్రతి ప్రతినిధికి ఒక లైజన్ అధికారి, ప్రతి రాష్ట్రానికి ఒక నోడల్ అధికారిని కేటాయించడ%శీ% జరుగుతుందని తెలిపారు.అనంతరం జాయింట్




కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 14,15వ తేదీల్లో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత సదస్సును విజయవంతం చేయాలని విధులు కేటాయించిన లైజన్ అధికారులకు సూచించారు. వివిధ రాష్ట్రాల నుండి మహిళా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారని, వారికి గ్రౌండ్ రిడ్జ్ , తాజ్, మానస సరోవరం, కెన్సెస్ హొటల్ నందు అకామిడేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వారికి ఎలాంటి లోటుబాట్లు లేకుండా లైజన్ అధికారులు విధులు నిర్వహించాలని తెలిపారు. రైల్వే స్టేషన్, ఏయిర్పోర్ట్ నందు రిసెప్షన్ సెంటర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో సదస్సుకు సంబంధించి కంట్రోల్ రూమ్ కూడా ఉంటుందని అన్నారు. ఈ సదస్సు ముగింపు వరకు విధులు కేటాయించిన లైజన్ అధికారులు సమయానికి అనుగుణంగా వారికి అందుబాటులో ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ వి ఆర్ చంద్రమౌళి, తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ శివరాం నాయక్, జిల్లా అధికారులు, లైజనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

శుక్రవారం , 12 సెప్టెంబర్, 2025

# అధికారులు గడ్డి మందు దుర్వినియోగం కాకుండా చర్యలు చేపట్టాలి

## నిబంధనలు అతిక్రమిస్తే షాపులు లైసెన్స్ రద్దు చేస్తాం
## దసరాకు ఆటో కార్మికులకు రూ.15 వేలు
## అధికారులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాలు



ప్రజాభూమి ,రామచంద్రపురం.

ఎరువులు,పురుగుల మందులు అమ్మే వ్యాపారస్తులు నిబంధనలు పాటించాలని, వాటిని అతిక్రమిస్తే షాపులు లైసెన్స్ లు రద్దు చేయడానికి వెనుకాడబోమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. గురువారం రామచంద్రపురంలో మంత్రి క్యాంపు కార్యాలయం నందు ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇటీవల కాలంలో గడ్డి మందు తీసుకుని చనిపోయేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో మంత్రి సుభాష్ ఆందోళన వ్యక్తం చేశారు. పురుగుమందుల చట్టం 1968 ప్రకారం పురుగుల మందు, గడ్డి మందులు కొనుగోలు చేసే రైతులకు బిల్లులు ఇవ్వాలని, అలాగే రైతుల పాసు పుస్తకాలు చూసి మాత్రమే అమ్మకాలు జరపాలని ఆదేశించారు. ఇప్పటికే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, కాకినాడ జిల్లా కలెక్టర్ లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. పాసు బుక్కులు, బిల్లులు లేకుండా అమ్మకాలు చేసిన షాపులపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ చేస్తున్న ఎరువులు కొరత అంశంపై మంత్రి సుభాష్ స్పందిస్తూ వైసిపి కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ, అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేని తనంతో విష ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గత వైసిపి ప్రభుత్వం కంటే మెరుగ్గా రైతుల కోసం 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచామన్నారు. వైసీపీలో ఉన్న పేటీఎం బ్యాచ్ సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు గమనించాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సంపూర్ణంగా అమలు చేయడంతో జగన్కు నిద్ర పట్టట్లేదు అని అందుకే అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని దుయ్యబడ్డారు. అధికారం లేదని బెంగతో దీలా పద్దారని జగన్ కు సానుభూతి వ్యక్తం చేశారు.

**సూపర్ సిక్స్ -బంపర్ హిట్**

రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని మంత్రి సుభాష్ ఆనందం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకం అమలు పట్ల మహిళా లోకం సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అనంతపురం జిల్లాలో జరిగిన సభకు విచ్చేసి కూటమి ప్రభుత్వానికి జేజేలు పలికారు అన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా సంక్షేమం,అభివృద్ధి విషయంలో ప్రభుత్వం రాజీ లేకుండా ముందుకు దూసుకుపోతున్నా మన్నారు .

**ఆటో కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం**

స్త్రీ శక్తి పథకం వల్ల ఇబ్బందులు పడుతున్నామని బాధపడుతున్న ఆటో కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. అనంతపురం జిల్లాలో జరిగిన సభలో విజనరీ నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దసరా పండగ నాడు ఆటో కార్మికులకు రూ. 15 వేలు చొప్పున ఇవ్వనున్నట్టు ప్రకటించారన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని గుర్తు చేశారు. ఈ నిర్ణయంతో ఆటో కార్మికులు కూడా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు బొండా వెంకన్న, కోతులింకా సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సిటీ వైసిపి కార్యాలయాన్నివిచ్చేసిన ఎంపీ మిథున్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం

వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి గురువారం రాజమహేంద్రవరం విచ్చేసారు. ఈసందర్బంగా స్థానిక వివిఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ లోని వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయాన్ని సందర్శించారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ తలశిల రఘురాం ఆయన వెంట వచ్చారు. మాజీ ఎంపీ, వైస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ , బిసి సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకుడు మార్గాని నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, వైసిపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు పూలు జల్లి, శాలువాలు కప్పి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వేదమంత్రాలతో పూర్ణకుంభ స్వాగతించి, ఆశీర్వచనం అందజేసారు.

# 2025-26 ఖరీఫ్ వరి ధాన్య సేకరణకు అధికార యంత్రాంగం సంసిద్ధులవ్వాలి

**ధాన్యం తరలింపుకు జిపిఎస్ ఉన్న వాహనాలనే వినియోగించాలి.**
**జిల్లా సేకరణ కమిటీ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**



ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం

అక్టోబర్ రెండవ వారం నుంచి ఖరీఫ్ వరి ధాన్యాన్ని సేకరించుటకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో 2025- 26 ఖరీఫ్ వరి ధాన్య సేకరణ సన్నద్ధతపై జిల్లా సేకరణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... గ్రేడ్ ఏ రకానికి క్వింటాకు 2,389 రూపాయలను, సాధారణ రకానికి క్వింటాకు 2,369 రూపాయలను కనీస మద్దతు ధరగా నిర్ణయించినట్లు చెప్పారు. గత సీజన్ తో పోలిస్తే కనీసం మద్దతు ధర 69 రూపాయలు పెరిగిందని తెలియజేశారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఖరీఫ్ లో ఐదు లక్షల 31 వేల 616 మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి కానుందని చెప్పారు. వరి ధాన్య సేకరణ కు సిబ్బంది కొరత లేకుండా చూడాలని, అవసరమైతే నియామకం చేపట్టాలని సూచించారు. ఈ నెలాఖరుకల్లా ఈ పంట, ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు. మిల్లులు సిద్ధంగా ఉన్నాయని సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. మిల్లుల టాగింగ్, తనిఖీ పై దృష్టి సారించాలన్నారు. ధాన్యం తరలించే వాహనాలన్నిటికీ జిపిఎస్ తప్పనిసరిగా ఉండాలన్నారు. గోతాముల కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. గత సీజన్లో మిల్లులకు 3,54,903 మెట్రిక్ టన్నుల ధాన్యం చేరగా, 2,28,806 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే వారి నుంచి వచ్చిందని, ఇంకా 10,781 మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉందని దీనిని త్వరితగతిన రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో లు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్..మాధవరావు, జిల్లా సహకార శాఖ అధికారి ఎం. వెంకటరమణ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి. పార్వతి, జిల్లా మేనేజర్ (సి ఎస్) బి.గణేష్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి కె సురేష్ , లీగల్ మెట్రాలజీ శ్యామూల్ రాజ్, , కార్మిక శాఖ , ఎఫ్ సి ఐ అధికారులు, రైస్ మిల్లర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన మృతుని కుటుంబాన్ని పరామర్శించిన డి టి ఓ దేవిశెట్టి శ్రీనివాసరావు

**యువత హెల్మెట్ ను బరువు గా కాకుండా భాద్యత గా భావించాలి**

ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి



కె. గంగవరం మండలం – పామర్రు.యండగండి గ్రామం. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఊక లారీ ఢీకొని మృతి చెందిన కోట శ్రీనివాస్ కుటుంబాన్ని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు పరామర్శించి అతని తల్లితండ్రులను ఓదార్చారు. కూలిపనులు చేసుకుంటా జీవనం కొనసాగిస్తున్న ఆ తల్లితండ్రులకు చేతికి అందివచ్చిన పెద్దకొడుకు మృతిచెందడం అత్యంత బాధాకరమని అన్నారు. వీరి పరిస్థితిని కార్మికశాఖా మాత్యులు దృష్టికి తీసుకుని వెడతానని చెప్పారు. హెల్మెట్ ధరించని కారణంగా తలకు తీవ్రగాయమై మృతి చెందడం దురదృష్టకరమని, మోటార్ బైక్ లు నడిపే యువత హెల్మెట్ ని బరువుగా కాకుండా బాధ్యతగా భావించినపుడే గమ్యస్థానాన్ని సురక్షితంగా చేరుకుంటారని డీ.టి.ఓ పేర్కొన్నారు.

# ఈతకోట గ్రామంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో 13-14 రేషన్ షాపుల వద్ద స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డియే కూటమి ప్రభుత్వం నూతనంగా స్మార్ట్ కార్డులను మంజూరు చేసింది. బుధవారం ఎన్డియే కూటమి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందంరావు చేతులు మీదుగా కార్డుల పంపిణి ప్రారంభించడంతో తహసీల్దార్ బి ఎమ్ ముక్తేశ్వరరావు ఆదేశాలతో గ్రామాల్లో కార్డుల పంపిణీ నిర్వహించారు. గురువారం ఈతకోటలోని13వ రేషన్ షాపు డీలర్ నిచ్చినకోళ్ల వెంకటేశ్వరరావు 14వ రేషన్ డీలర్ సజ్జా వెంకటలక్ష్మి రేషన్ దుకాణాల వద్ద ఎన్డియే కూటమి నాయకులు పెద్దలు అధికారులు చేతులు మీదుగా పంపిణీ నిర్వహించి, లబ్ధిదారులకు స్మార్ట్ రైస్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మణ శర్మ, గ్రామ రెవిన్యూ అధికారి వల్లి, టీడీపీ గ్రామ అధ్యక్షులు మిరియాల రాము, బీజేపీ నాయకులు గంద్రోతువీరగోవిందరావు, టీడీపీ నాయకులు యర్రంశెట్టి నాగేశ్వరరావు (బుజ్జి), మాసాబత్తుల ఆనందరావు, మట్టా వెంకట రమణ, మార్గాన భాగ్యలక్ష్మి, జనిపిరెడ్డి వెంకట సురేష్, మాజీ ఎంపిటిసి గంద్రోతు రాజు, మానే రాజు, సజ్జా వీరరాఘవులు, మానే సురేష్, బి. వెంకట నాగబాబు మహిళలు పాల్గొన్నారు.

# సఖి వన్ స్టాప్ సెంటర్ -మిషన్ శక్తి సంకల్పపై అవగాహన



ప్రజాభూమి,రామచంద్రపురం.

డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ కోనసీమ జిల్లాజిల్లామహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇంచార్జ్ అధికారిణి వై విజయశ్రీ ఆదేశాల మేరకు రామచంద్రపురం ప్రాజెక్ట్ రామచంద్రపురం నందు సిడిపిఓ వి.వరాహలక్ష్మి ఆధ్వర్యంలో సూపర్వైజర్ నాగమణి సహకారంతో సఖి వన్ స్టాప్ సెంటర్, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఏఅంబికా దేవి, సిబ్బంది పారాలికల్ పారామెడికల్ ,కౌన్సిలర్,కేస్ వర్కర్, కలిసి పది రోజులు సంకల్ప అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం సమాజంలో అనేక చోట్ల పలు రకాలుగా బాల్య వివాహాలు అనేవి జరుగుతున్నాయని అన్నారు.బాల్య వివాహాల ప్రభావంచిన్న వయస్సులోనే వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారని పేర్కొన్నారు.చిన్న వయస్సులోనే సంబంధిత సంపర్కంతో బాటు గర్భవతులు కావడం, దీనితోబాటు రక్త హీనత సోకడానికీ, అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు.ఈ బాలికలకు హోదా , శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, వ్యక్తుల వేధింపులకు , సామాజికంగా విడిగా ఉండటం వంటి పరిస్థితులకు గురౌతారని తెలిపారు.దీంతో చదువు ఆగిపోవడం, లేదా అర్థవంతమైన పనిలేకపోవడం వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుందన్నారు.. లేత వయస్సులో వివాహాలు జరగడం వల్ల కాన్పు కష్టం కావటం వల్ల ప్రసూతి మరణాలు , శిశు మరణాలు అధిక శాతంలో ఉన్నాయబయని,అబ్బాయి కి 21, అమ్మాయికి 18 వయసు లేకుండా వివాహం చేసినట్లు అయితే చట్ట విరుద్ధం, అని ఈసందర్భంగా ఫాక్సోచట్టం గురించి వివరించటం వివరాంచారు.సఖి వన్ స్టాప్ సెంటర్ నుంచి అందించే సేవలు గురించి, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181 గురించి వివరించారు.

# అక్రమాలను చెక్ పెట్టేందుకే స్మార్ట్ రేషన్ కార్డులు

**- కార్మిక శాఖ మంత్రి సుభాష్.**

ప్రజాభూమి,రామచంద్రపురం



రేషన్ అక్రమాలకు చెక్ పెట్టే విధంగా రూపొందిం చిన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ ను రాష్ట్రంలో ఎక్కడ నుండి అయిన పొందేందుకు కార్డుదారులకు ఆస్కారం ఉందని ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసు కోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ తెలిపారు. గురువారం స్థానిక మండల పరిధిలో ముచ్చుమిల్లి గ్రామంలో 17వ వార్డు చౌకదారుల దుకాణం నెంబర్ 4 నందు స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని స్మార్ట్ కార్డులను ఆర్డిఓ దేవరకొండ అఖిల ,జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ .ఉదయ భాస్కర్, తహసిల్దార్ మృత్యుంజ యరావు కార్డుదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సరికొత్తగా క్యూఆర్ కోడ్ ఆధారిత రేషన్ కార్డులను రూపొందించిందన్నారు రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా నివారించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో రేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వ హించేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల వినూత్న విధానాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. రేషన్ బియ్యం దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగించి అక్రమాలకు చెక్ పెడుతూ స్మార్ట్ కార్డులు రూపొందించినట్లు తెలిపారు. ఆర్డీవో అఖిల మాట్లాడుతూ ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్ ఉంటుందని, కార్డు ద్వారా రేషన్ తీసు కున్న వెంటనే రాష్ట్ర జిల్లా స్థాయిలో అధి కారులకు సమాచారం అందేలా వ్యవస్థను ప్రభుత్వం తయారు చేసి నట్లు తెలిపారు. డీఎస్ఓ ఉదయభాస్కర్ మాట్లాడుతూ మండలంలో ఉన్న 58 రేషన్ షాపులలో 34,252 కార్డుదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం 65 ఏళ్లు దాటిన వయో వృద్ధులకు వికలాంగులకు ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగు తుందన్నారు. ఇలా ఆధు నికసాంకేతికతను ఉపయోగించి రేషన్ పంపిణీలో పారదర్శకత, సమ ర్థత పెంచడమే లక్ష్యంగా ఈ కార్డులను రూపకల్పన చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఓ ప్రియదర్శిని, రెవెన్యూ సివిల్ సప్లైస్ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

# కుష్టు వ్యాధి గ్రామస్తులకు కౌన్సిలింగ్



ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ లో కుష్టు వ్యాధిగ్రస్తులకు నిర్వహించే కౌన్సిలింగ్ లో భాగంగా డాక్టర్ కళ్యాణ్ అనుమానిత కేసులను పరీక్షించి వ్యాధిగ్రస్తులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు మందులు ఏవిధంగా తీసుకోవాలి ,వ్యాధి సోకిన తర్వాత ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను తెలియజేశారు.,ప్రారంభ దశలో వ్యాధిని గుర్తిస్తే అంగవైకల్యము రాకుండా నివారించ వచ్చని ఈసందర్భంగా తెలియజేశారు ,ఎవరికైనా తమ తమ గ్రామాల్లో ఒంటిమీద రాగి రంగు మచ్చలు ఉన్నచో వెంటనే దగ్గరలో ఉన్న వైద్యులను సంప్రదించి ప్రారంభంలో చికిత్స తీసుకుంటే అంగవైకల్యము రాకుండా నివారించని తెలియజేశారు . అదేవిధంగా రియాక్షన్ తో ఉన్న పేషెంట్ ను మెరుగైన చికిత్స కొరకు కత్తిపూడి రిఫరల్ హాస్పటల్ పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పారామెడికల్ అధికారి మాధవరపు వెంకటేశ్వర్లు ,రిటైల్ పారామెడికల్ ఆఫీసర్ , ఏరియా హాస్పటల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ గొల్లపల్లి కృష్ణ ,రిటైర్డ్ డిపిఎంఓ దాసి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలోల ఘనంగా గ్రీన్ కలర్స్ డే వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో ఘనంగా గ్రీన్ కలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రీ ప్రైమరీ చిన్నారులు గ్రీన్ కలర్ డే సరదాగా మరియు ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో రంగులు మన జీవితంలో ఆనందం, చిరునవ్వు, వినోదం, ఆనందం, మరియు అర్థాన్ని పంచుతాయని,రంగుల దినోత్సవానికి సహకారించిన చిన్నారుల తల్లిదండ్రులకి అభినందనలని శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు తెలియజేసారు.ఈ సందర్భంగా పచ్చరంగుతో చేసిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి చిన్నారులకు పెట్టారు.ఈ కార్యక్రమంలో ఏవో నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు దాకే సత్యనారాయణ,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సుజాత,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఆషారాణి, బి వరలక్ష్మి,ఎన్ వరలక్ష్మి పాల్గొన్నారు

# తెలుగువారి గురించి తాపత్రయపడే నాయకుడు నారా లోకేష్

## మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయం
## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – నేపాల్ రాజకీయ సంక్షోభం నేపథ్యంలో ఆ దేశంలో చిక్కుకున్న తెలుగువారిని స్వస్థలాలకు రప్పించడానికి ఎంతగానో కృషిచేసిన రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ పనితీరు అభినందనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రశంసించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగు వారికి అపద వచ్చిన ప్రతి సందర్భంలో వారిని రక్షించడానికి మంత్రి నారా లోకేష్ ముందుంటారని మరోమారు ఈ సంఘటనతో రుజువైందన్నారు. నేపాల్ లో జరుగుతున్న మారణహోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే క్షణం కూడా ఆలస్యం చేయకుండా మంత్రి లోకేష్ స్పందించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మంత్రి తన అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని మరీ సచివాలయంలోనే ఉండి రియల్టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారని తెలిపారు. బాధితులతో ఆయన నేరుగా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారని, ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారని, ఢిల్లీలోని ఏపీ భవన్ లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పొరుగుదేశంలో చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా లోకేష్ చర్యలు తీసుకున్నారన్నారు. తన మానవీయ స్పందనతో రాష్ట్ర ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ చాటి చెప్పారని కొనియాడారు. కేంద్రం అండతో, సమన్వయంతో నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 మంది తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ ప్రధాన పాత్ర పోషించడం అభినందనీయమని ఆయన అభి ప్రాయ వ డ్డా రు. ప్ర వ ం చ వ్యా ప్తం గా తెలుగువారికి ఎప్పుడు, ఎక్కడ ఆపద వచ్చినా ఆ ద ు కో వ డ ం లో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం నేపాల్ సంఘటనలో నారా లోకేష్ వ్యవహరించిన తీరు ద్వారా మరోసారి స్పష్టమైందన్నారు. గతంలో కంబోడియా సైబర్ స్కామ్ లో భాగంగా కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆదిబాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ కృషి చేశారన్నారు. నేపాల్లో తెలుగువారు చిక్కుకుంటే వైసిపి నాయకుడు జగన్మోహన్ రెడ్డి నుంచి కనీస స్పందన లేదని విమర్శించారు. కనీస మానవతా దృక్పథంతో కూడా జగన్ స్పందించలేదన్నారు. గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడంలో చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించారని, ఇప్పుడు నేపాల్ నుంచి తెలుగువారిని సురక్షితంగా తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. తెలుగు వారికి అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వమేనని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI NO:APTEL/25/A1219 Phone No. Cell : 9502116677